# భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్‌కు నిదర్శనం

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

తెలుగు దినపత్రిక

ASN NEWS

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 213 మంగళవారం , సెప్టెంబర్ 01, 2026 , పేజీలు - 12 వెల : 1 /-


## అప్పును నెత్తిన పెట్టిన
# కెసిఆర్

- పదేళ్లలో అప్పులే తప్ప అభివృద్ధి ఏదీ..?
- 8.11 లక్షల కోట్లకు 90వేల కోట్లు వడ్డీల చెల్లింపు
- మూసారాం బాగ్ బ్రిడ్జిని కూడా నిర్మించలేదు
- తాము అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు
- అంబర్‌పేటలో పదెకరాల్లో ఇందిరమ్మ ఇళ్లు
- అంబర్‌పేట సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి









**హైదరాబాద్,ఆగస్టు 31 :** తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. గతంలో 16 మంది ముఖ్యమంత్రులు కలిసి 60 ఏళ్లకు పైగా పాలించినా రాష్ట్ర అప్పులు రూ.70 వేల కోట్లుగా ఉండేవని, కేసీఆర్ మాత్రం తొమ్మిదేళ్ల పాలనలో అప్పులను భారీగా పెంచారని ఆరోపించారు. రూ.70 వేల కోట్ల అప్పును రూ.8.11 లక్షల కోట్లకు తీసుకెళ్లారని విమర్శించారు. ప్రస్తుతం ఆ అప్పులకు సంబంధించిన అసలు, వడ్డీ చెల్లింపుల కోసం ప్రతి నెలా భారీ మొత్తాన్ని కేటాయించాల్సి వస్తోందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల కారణంగా ఏడాదికి సుమారు రూ.90 వేల కోట్లు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రం ఇలాంటి ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న సమయంలోనే డిసెంబర్ 7న ప్రభుత్వం తమ చేతుల్లోకి వచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం తమపై భారీగా ఆర్థిక భారాన్ని మోపి వెళ్లిందని విమర్శించారు. రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రణాళికబద్ధంగా రాష్ట్రంలో

మిగతా2లో...



## కిర్గిస్థాన్‌లో ఇరాన్ అధ్యక్షుడితో మోడీ భేటీ

**న్యూఢిల్లీ,ఆగస్టు 31 :** ప్రధాని మోదీ సోమవారం ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో భేటీ అయ్యారు. కిర్గిస్తాన్‌లో జరుగుతున్న షాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశంలో ఆ ఇద్దరు కలుసుకున్నారు. కిర్గిస్తాన్ రాజధాని బిష్కెక్‌లో ఆ మీటింగ్ జరిగింది. ఫిబ్రవరిలో ప్రారంభమైన ఇరాన్ వార్ తర్వాత తొలిసారి ఈ ఇద్దరు నేతలు కలుసుకున్నారు. ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా, ఇజ్రాయెల్ దళాలు అటాక్ చేసిన విషయం తెలిసిందే. ఇదే సమావేశాల్లో ఆర్మేనియా ప్రధాని నికోల్

మిగతా2లో...

## కృష్ణా జలాలు తోచుకుపోతుంటే చోద్యం

- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు




## కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలి

వేయి రోజుల్లో కెసిఆర్‌కు

కోటి 24 లక్షల 40 వేల జీతభత్యాలు

ఆందోళనలకు పిలుపునిచ్చిన రేవంత్ రెడ్డి




## ప్రతిష్టాత్మకంగా ఇన్వెస్ట్
# తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

- గ్లోబల్ సమ్మిట్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు
- ప్రజాభవన్‌లో ప్రత్యేక వార్‌రూమ్ ప్రారంభించండి
- సీనియర్ అధికారులతో వివిధ కమిటీల ఏర్పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు



**హైదరాబాద్,ఆగస్టు 31 :** ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026ను ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. సమ్మిట్ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం ప్రజాభవన్‌లో వచ్చే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ప్రజా ప్రభుత్వం నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ -2026 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి సబ్‌కమిటీ సభ్యులు, ఐటీ?పరిశ్రమల శాఖ

మిగతా2లో...



## బాణాసంచా కర్మాగారంలో
# భారీ పేలుడు

- పేలుడు ధాటికి 11 మంది దుర్మరణం
- యూపి సిఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి

**లక్నో,ఆగస్టు 31 :** ఉత్తర్‌ప్రదేశ్‌లోని కౌశాం బి జిల్లాలో సోమవారం మధ్యాహ్నం ఘోర

మిగతా2లో...

## ధరణి కన్నా దరిద్రంగా భూభారతి

● 22ఎతో ప్రజలను కాల్చుకు తింటున్నారు ● ఇబ్బంది పడుతున్న దాదాపు 50 లక్షల మంది ● సిద్దిపేట ఆర్డీవో కార్యాలయం వద్ద బిజెపి ధర్నా



**సిద్ధిపేట,ఆగస్టు 31 :** భూమి వివరాల కోసం బీఆర్ఎస్ హయాంలో తీసుకొచ్చిన ధరణి కంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి ఇంకా దరిద్రంగా ఉందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మండిపడ్డారు. 22 ఏ తో దాదాపు 50 లక్షల మంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 22 ఏ జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం

మిగతా2లో...




## తండ్రీ, బిడ్డను విడదీసిన ప్రశాంత్‌రెడ్డి

- శకుని పాత్ర పోషించిన వేముల ప్రశాంతరెడ్డి
- జీవితంలోల ఎవరిని క్షమించినా ప్రశాంత్‌ను క్షమించను
- నిప్పులా తిరిగి వచ్చానని భావోద్వేగానికి గురి
- నిజామాబాద్ పాంచజన్య సభలో కవిత విమర్శలు

## భూభారతితో దశాబ్దాల
# భూసమస్యలకు చెక్

● సర్వే చేసి రైతులకు భూ ఆధార్‌తో పాస్‌బుక్కులు

● విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు: మంత్రి పొంగులేటి



# అప్పును నెత్తిన పెట్టిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మూసీ నదిపై మూసారాంబాగ్‌లో నిర్మించిన కొత్త వంతెనను ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో సిఎం మాట్లాడారు. అంబర్‌పేటలో ఏ కార్యాలయాలూ లేవు. పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. కొంచెం వర్షం వస్తే మూసారాంబాగ్ బ్రిడ్జి మునిగేది. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎందుకు బ్రిడ్జి కట్టలేకపోయిందన్నారు. కానీ తాము రెండేళ్లలోనే వంతెనను పూర్తి చేశాం. ఊరి బయట పది కిలోమీటర్ల అవతల డబుల్ బెడ్ రూంలు కడితే ఇక్కడ ఉన్న వాళ్లకు అవి ఎలా ఉపయోగపడతాయి? అంబర్‌పేటలో 10 ఎకరాల్లో ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు కట్టాలని కంకణం కట్టుకున్నాం. బతుకమ్మ కుంటను కబ్జా చేయడానికి ప్రయత్నం చేసింది ఎవరో తెలియదా? ఈరోజు బతుకమ్మ కుంట పేదలకు అంకితం అయింది. విమానం నుంచి పూలు చల్లిన ఎడ్ల సుధాకర్.. మళ్లీ బతుకమ్మ కుంటను ఆక్రమించాలని చూస్తున్నారు. ఆయన వెనుక ఉన్నదెవరో ఆలోచించాలన్నారు. హైడ్రాపై, నాపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. కబ్జాలు ఎవరు చేస్తున్నారో ప్రజలు ఆలోచించాలి. 2023 డిసెంబర్ 7న మీ ఆశీర్వాదం వల్ల ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాయి. ప్రజా ప్రభుత్వం వచ్చి 1000 రోజులు పూర్తయింది. రేవంత్ రెడ్డిపై బురద చల్లడానికి కొన్ని అల్లరి మూకలు బయల్దేరాయి. చెరువుల్లో ఆక్రమణలు తొలగిస్తున్నామే తప్ప వాటిలో విల్లాలు, ఫామ్‌హౌస్‌లు మేం కట్టలేదని ఎద్దేవా చేశారు. మేం అధికారంలోకి వచ్చే నాటికి ఆర్థిక పరిస్థితి దివాలా తీసింది. ఏడో తేదీ వచ్చినా జీతాలు ఇవ్వలేని పరిస్థితి. రూ.70 వేల కోట్ల అప్పును.. 9 ఏళ్లలో రూ.8.11 లక్షల కోట్లకు చేర్చారు.

16 మంది సీఎంలు చేసిన అప్పు రూ.70 వేల కోట్లు. కేసీఆర్ ఒక్కరే రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు మధ్య మధ్యలో నన్ను బెదిరిస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక్కసారైనా ఒకటో తేదీనా జీతాలు ఇవ్వకుండా ఉన్నామా? ఆనాడు పరిపాలన ఎలా ఉందో.. నేడు ఏవిధంగా ఉందో ప్రభుత్వ ఉద్యోగులు ఆలోచించాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై కూడా రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రిటైర్మెంట్ బకాయిల రూపంలో రూ.6 వేల కోట్లను వంద రోజుల్లో చెల్లించామని తెలిపారు.కేసీఆర్ హయాంలో నిలిచిపోయిన పీఆర్సీని తమ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ వైద్యం అందించే ఆరోగ్య భద్రత కార్డులను పునరుద్ధ రించామని చెప్పారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం విషయంలోనూ తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని రేవంత్ తెలిపారు. 32 నెలల్లో ఆర్టీసీకి రూ.11 వేల కోట్లు చెల్లించామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నప్పటికీ ఆర్టీసీకి ఆర్థిక నష్టం రాకుండా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తోందని వివరించారు. గతంలో ఆర్టీసీ కార్మికులు చనిపోయినా పట్టించుకోలేదని కేసీఆర్‌పై విమర్శలు చేశారు. 2024 జనవరి 1 నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నామని సీఎం అన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గతంలో ఆరు నెలల పాటు జీతాలు ఆలస్యమయ్యేవని, ఇప్పుడు ఐదో తేదీకే జీతాలు అందుతున్నాయని పేర్కొన్నారు. రిటైర్మెంట్ వయసు పెంపు, రూ.8 వేల కోట్ల బకాయిల భారాన్ని కూడా గత ప్రభుత్వం తమపై వదిలి వెళ్లిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఉద్యోగులు గత పరిస్థితులు, ప్రస్తుత పరిస్థితులను పోల్చి చూడాలని సూచించారు.

# ధరణి కన్నా దరిద్రంగా భూభారతి

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీజేపీ మహాధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్థం లేని విధానాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తప్పు జరిగిందని ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి ఒప్పుకున్నారని గుర్తు చేశారు. తప్పును మాత్రం సరిదిద్దుకోవడం లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు బీఆర్ ఎస్ అయినా.. నేడు కాంగ్రెస్ అయినా టైటిల్ మారింది తప్ప, దోపిడి విధానాలు మారలేదని వ్యంగ్యంగా అన్నారు. 03 సర్వే నెంబర్‌లో కేవలం రెండు ప్లాట్లు సమస్యల్లో ఉంటే వేలాది ఎ÷-లాట్లను నిషేధిత జాబితాలో చేర్చారని వివరించారు. అదే సర్వే నెంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు మాత్రం 22 ఏ నుంచి బయటకు ఎలా వచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమిషన్‌తో నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. పేదల భూములు గుంజుకుని ప్రభుత్వం అమ్ముకుంటున్నదని విమర్శించారు. మ భూములు కాపాడండంటూ పేద రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని చెప్పారు. 22 ఏ నిషేధిత జాబితాపై శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 22 ఏపై స్వతంత్ర సంస్థతో విచారణ జరపాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. రైతుల కోసం బీజేపీ పోరాడుతుందని స్పష్టం చేశారు. వారి కోసం జైలుకైనా వెళ్తామని పేర్కొన్నారు.

అసెంబ్లీ ప్రారంభమయ్యే లోపు ప్రభుత్వం 22ఏ రద్దుపై నిర్ణయం తీసుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీజేపీ చీఫ్ రామచందర్ రావు సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతులకు, పేదలకు న్యాయం అన్నారని ఆ పార్టీ నేతలపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. కానీ ఇప్పుడు పేదలు, రైతుల పరిస్థితి పెనంపై నుంచి పొయ్యిలో పడినట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పయింది సరి చేస్తామన్నారని చెప్పారని.. కానీ పేదలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ÷ఔములు విక్రయిస్తేనే రాష్ట్రాభివృద్ధి అంటున్నారని రేవంత్ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. భూమి విక్రయాలను గొప్పగా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. 22 ఏ రైతుల భూమి మీద పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు కష్టం వస్తే తహశీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. భూభారతి తెస్తే రైతు కష్టం తీరుతుందని చెప్పారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఇల్లు, రెవెన్యూ మంత్రి భూములు కూడా 22 ఏలో పడ్డాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దరఖాస్తులు ఇప్పుడు ప్రజలకు చూపాలని డిమాండ్ చేశారు. గుంపు మేస్త్రి దరఖాస్తు బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు. మీ భూములు ఏ దరఖాస్తులు లేకుండా 22 ఏలో నుంచి ఎలా తీసేస్తారని ఈ సందర్భంగా వారిని సూటిగా ప్రశ్నించారు. మరి రైతుల భూములు ఎందుకు తియడం లేదని వారిని సందేహం వ్యక్తం చేశారు. సిద్ధిపేట జిల్లాలో భూములు ఎవరికి తెలియకుండా మాయం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల పేరిట భూములు లాక్కున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు మూడు నెలలుగా జీతాలు కూడా ఇవ్వడం లేదంటూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

ఇక్కడి భూములు విక్రయించి.. ఆ సూట్ కేసులు ఢిల్లీకి మోస్తున్నాడని సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ఒకో ఏడాది అయితే కాంగ్రెస్‌లో కార్యకర్తలు ఎవ్వరు ఉండరని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల భూములు నిషేధిత జాబితాలో పెట్టిన కాంగ్రెస్‌ను నిషేధించాలని డిమాండ్ చేశారు.

సెప్టెంబర్ 7వ తేదీ లోగా 22 ఏ జీవో తొలగించకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని ఎంపీ రఘునందన్ రావు హెచ్చరించారు.

# కిర్గిస్థాన్‌లో ఇరాన్ అధ్యక్షుడితో మోడీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

పషిన్యాన్‌తోనూ ప్రధాని మోదీ భేటీ అయ్యారు. పెజెష్కియాన్, మోదీ మధ్య ఎటువంటి సంభాషణ జరిగిందో ఇంకా స్పష్టంగా తెలియదు. కానీ హోర్ముజ్ జలసంధి అంశంలో చర్చ జరిగి ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. పెజెష్కియాన్, మోదీ మధ్య జరిగిన భేటీ గురించి భారత్‌లో ఇరాన్ ఎంబసీ తన సోషల్ మీడియాలో పోస్టు చేసింది. అయితే అమెరికాకు వ్యతిరేకంగా శక్తులను ఏకీకరించేందుకు పెజెష్కియాన్ ఎస్‌సీవో మీటింగ్‌లో పాల్గొంటున్నారు.

# బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

అగ్ని ప్రమాదం జరిగింది. ఓ బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు సంభవించి 11 మంది మృతిచెందగా.. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దారుణ ఘటన పిప్రి పోలీస్ స్టేషన్ పరిధి మనోరి గ్రామంలో చోటుచేసుకుంది. మృతులను ప్రియాంజలి (5), ప్రవీణ్ సింగ్ (13), జహ్నవి (12), ఆదిత్య (12), ఆదిత్య (8), రవి (8), అంజు (32), జ్ఞాన్ సింగ్ (40), విక్రమ్ సరోజ్ (35), అన్ష్ (6), నానా (4)గా పోలీసులు గుర్తించారు. మృతులంతా ఫ్యాక్టరీ చుట్టుపక్కల నివసిస్తున్న వారేనని అధికారులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం వేళ బాణసంచా కర్మాగారంలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు స్థానికంగా బీభత్సం సృష్టించి ంది. భారీ శబ్దంతో పేలుడు జరగడంతో ఫ్యాక్టరీ చుట్టుపక్కల ఇళ్లని పూర్తిగా ధ్వంసమయ్యాయి. తీవ్రంగా గాయపడిన 16 మందిని ప్రయాగ్‌రాజ్‌లోని ఎస్ఆర్ఎన్ ఆస్పత్రికి తరలించగా.. 11 మంది చికిత్సపొందుతూ మరణించారని జిల్లా మేజిస్ట్రేట్ అమిత్ పాల్ తెలిపారు. మరో ఐదుగురికి చికిత్స అందుతోందని ఆయన వెల్లడించారు. ఈ ఘటనలో మొత్తం 18 మందికి పైగా గాయపడి నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. శిథిలాలను తొలగిస్తూ వాటి కింద చిక్కుకున్న వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'కౌశాంబి జిల్లాలో ప్రమాదం తీవ్రంగా బాధించింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారికి సరైన వైద్య చికిత్స అందేలా చూడాలని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలా సహాయం అందించాలని స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.2లక్షలు, గాయపడిన వారికి ఒక్కొక్కరికీ రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ఆదేశాలు జారీ చేశాం' అని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

# కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలి

**హైదరాబాద్,ఆగస్టు 31 :** కేసీఆర్ 1000 రోజుల్లో కోటి 24 లక్షల 40 వేల రూపాయలు జీతం తీసుకున్నా రు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి 365 రోజులు ఉద్యోగానికి హాజరు కాకపోతే డిస్మిస్ చేస్తారు. మరి కేసీఆర్‌ను ఏం చేయాలి. ప్రతిపక్ష నాయకుడి హోదా ఉన్నందుకు ఆయనకు ఇన్నిరోజులు సెక్యూరిటీ, ఇల్లు, బులెట్ ప్రూఫ్ వాహనాలు తదితర వసతుల కోసం ప్రభుత్వం రూ.21 కోట్లు ఖర్చు చేసింది. కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. ఆయన రాజీనామా కోరుతూ ప్రజలు ఊరూరా ఆందోళనలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అంబర్‌పేట సభలో సిఎం మాట్లాడుతూ కేసీఆర్‌కు.. నాకు పోలిక ఏంటి..? కేసీఆర్ సీఎం అయితే ఆయన కుటుంబ సభ్యులు, బంధువులకు పదవులు కట్టబెట్టారు. నేను సీఎం అయ్యాక ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పదవులు ఇచ్చాం. దేశంలోనే ప్రధాన ప్రతిపక్ష నేత వైఫల్యం చెందిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. పదేళ్లలో మీరు ఏం చేశారో.. రెండున్నరేళ్లలో.. మేం ఏం చేశామో అసెంబ్లీలో చర్చకు సిద్ధం. ఈ వెయ్యి రోజుల్లో జనం కోసం కేసీఆర్ ఒక్కసారైనా బయటకు వచ్చారా? ఈ వెయ్యి రోజుల్లో ప్రధాన ప్రతిపక్ష నేత రూ.22.24 కోట్ల ప్రభుత్వ వేతనం తీసుకున్నారు. రేపటి నుంచి 6 రోజులపాటు ప్రధాన ప్రతిపక్ష నేత రాజీనామా చేయాలంటూ ఆందోళనలు చేయాలి.' అని ప్రతిపక్ష నేతపై సీఎం రేవంత్ ఘాటైన విమర్శలు చేశారు.

ఉస్మానియా ఆసుపత్రిని 2 వేల పడకలతో కడుతున్నాం. వచ్చే ఏడాదిలో ప్రారంభిస్తాం. సనత్‌నగర్ టిమ్స్‌కు మర్రిచెన్నారెడ్డి పేరు, అల్వాల్‌లో ఉన్న టిమ్స్‌కు టి.అంజయ్య పేరు, ఎల్బీనగర్ టిమ్స్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు, వరంగల్‌లో ఉన్న టిమ్స్‌కు ప్రొ.జయశంకర్ పేరు పెడతాం. బ్రిటిష్ హయాంలో 1931లో కులగణన చేస్తే.. 100 ఏళ్లలో మళ్లీ కులగణన చేసేందుకు ఈ దేశంలో ఏ నాయకుడు ధైర్యం చేయలేదు. జనగణన, కులగణన చేస్తారా లేదా గద్దె దిగుతారా అని తెలంగాణ సమాజం ప్రధాని మోదీకి సవాల్ విసిరిందన్నారు.

# భూభారతితో దశాబ్దాల భూసమస్యలకు చెక్

**మహబూబాబాద్,ఆగస్టు 31** : రాష్ట్రంలో రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న దశాబ్దాల భూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూ భారతి రీ-సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపు తున్నామని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణ పురంలో దాదాపు 60 ఏళ్లుగా పరిష్కారం కాని అసైన్డ్ భూముల సమస్యను భూ భారతి రీ-సర్వే ద్వారా పరిష్కరించి, 780 మంది రైతులకు 1,378 ఎకరాలకు సంబంధించిన భూ ఆ ధార్‌తో కూడిన పట్టా దార్ పాస్ బుక్కులను మంత్రి గారు పంపిణీ చేశారు. సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.. తెలంగాణలో 125 ఏళ్ల క్రితం భూ సర్వే జరిగిందని, ఆ తర్వాత ఇంతవరకు సమగ్ర సర్వే జరగలేదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నూ, ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లు పాలించిన గత ప్రభుత్వం కూడా భూముల సమగ్ర సర్వేపై కనీసం ఆలోచన చేయలేదని విమర్శించారు. ÷ఎఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి స్థానంలో భూ యజమానులకు అండగా నిలిచేలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్టాన్ని( భూ వివాదాలు లేని తెలంగాణగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. ÷-రతి అంగుళం భూమిని సర్వే చేసి, క్యూఆర్ కోడ్, మ్యాప్‌తో కూడిన పట్టాదార్ పాస్ బుక్కులను రైతులు, భూ యజమానులకు అందిస్తున్నామని చెప్పారు. నాలుగు రోజుల క్రితం తుంగతుర్తిలో 13 గ్రామాలకు చెందిన రైతులకు 3,400 ఎకరాలకు పట్టాలు అందించామని, ఇప్పుడు నారాయణపురంలో 780 మంది రైతులకు పట్టాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇవన్నీ భూభారతి ద్వారానే సాధ్యమవుతున్నాయని అన్నారు. నారాయణపురంలో ఇంకా తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న సుమారు 150 ఎకరాల అసైన్డ్ భూమికి సంబంధించిన సమస్యను కూడా త్వరలో పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ÷ూష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు సైతం సంక్షేమ పథకాలను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రతి అర్హుడికి న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాలు, వార్డుల్లోనే ఓట్లు అడుగుతామని అన్నారు. ఇందిరమ్మ పరిపాలనలో రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశామని గుర్తుచేస్తూ.. బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు అందుబాటులో లేని గత రెవెన్యూ మంత్రులు ఇప్పుడు భూ సమస్యలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి దశాబ్దాలుగా ప్రజలు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని బీఆర్ఎస్‌కు ఇప్పుడు ప్రజాప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని మంత్రి స్పష్టం చేశారు. మంచి పనితీరు కనబరిచే అధికారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకాడబోమన్నారు. 22ఏ నిషేధిత జాబితా, భూ సమస్యలు తదితర అంశాల్లో నిబంధనలకు విరుద్ధంగా సొంత నిర్ణయాలు తీసుకోవద్దని అధికారులను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉత్తర్వులు జారీ చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దన్నారు. అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రతి నెల కనీసం ఒకటి, రెండు సార్లు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని తక్షణ పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజాప్రతినిధుల సమీక్షా సమావేశాలకు డిప్యూటేషన్ పేరుతో సంతకాలు చేసి కొందరు తహసీల్దార్లు/ఎంఆర్వోలు హాజరు

# ప్రతిష్టాత్మకంగా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తదితరులు హాజరయ్యారు. సమ్మిట్‌కు సంబంధించిన ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించి, అవసరమైన నిర్ణయాలు వేగంగా తీసుకునేలా ప్రజాభవన్‌లో ప్రత్యేకంగా వార్‌రూమ్ ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. రోజువారీగా ఏర్పాట్ల పురోగతిని పర్యవేక్షిస్తూ, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని ఈ వార్‌రూమ్ ద్వారా మరింత బలోపేతం చేయాలని అన్నారు. సమ్మిట్ నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్ల కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి కమిటీకి సీనియర్ అధికారులను బాధ్యులుగా నియమించాలని ఆదేశించారు. అడ్వైజరీ కమిటీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఇన్విటేషన్ కమిటీ, హాస్పిటాలిటీ కమిటీ, ప్రోగ్రామ్ డిజైనింగ్ కమిటీ, మీడియా?కాంటాక్ట్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ, ఎంఓయూ కమిటీ తదితర కమిటీలను ఏర్పాటు చేసి, సీనియర్ ఐఏఎస్ అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026కు ప్రత్యేకమైన లోగోను రూపొందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. అడ్వైజరీ, ఎగ్జిక్యూటివ్ కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేసి , వారితో సమావేశాలు నిర్వహించి సమ్మిట్ కార్యాచరణపై చర్చించాలని తెలిపారు. సమ్మిట్‌లో పాల్గొనే ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు తెలంగాణలో పెట్టుబ డులకు ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వివరించేలా కార్యక్రమ రూపక ల్పన ఉండాలని సూచించారు. సమ్మిట్‌కు విస్తృత అంతర్జాతీయ, జాతీయ ప్రచారం కల్పించడంలో భాగంగా అక్టోబర్ మొదటి లేదా రెండో వారంలో దేశ రాజధాని ఢిల్లీలో రైజర్ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. విదేశీ దౌత్యవేత్తలు, కేంద్ర మంత్రులు, దేశంలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న తెలంగాణ అధికారులు, ఇతర ప్రము ఖులను ఆహ్వానించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్?2026పై ప్రింట్, ఎలక్ట్రానిక్, సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లోని ప్రధాన కూడళ్లు, కీలక ప్రాంతాల్లో హోర్డింగులు ఏర్పాటు చేసి సమ్మిట్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. సమ్మిట్ ఏర్పాట్లకు సంబం ధించి అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ రోజువారీ పురోగతి నివేదికను రూపొం దించి తనకు అందజేయాలని ఎలానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్‌ను డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రతి కమి టీకి అప్పగించిన బాధ్యతలు, వాటి అమలు తీరు, పెండింగ్ అంశాలు, తీసు కోవాల్సిన తదుపరి చర్యలను నివేదికలో పొందుపరచాలని సూచించారు. తెలంగాణను పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానంగా ప్రపంచానికి పరి చయం చేసేలా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026ను నిర్వహించాలని, ఇందుకోసం ప్రభుత్వంలోని అన్ని శాఖలు ఒకే లక్ష్యంతో సమన్వయంతో పనిచేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా పాల్గొన్నారు.

# కృష్ణా జలాలు తోచుకుపోతుంటే చోద్యం

**హైదరాబాద్,ఆగస్టు 31 :** కృష్ణా జలాలలను ఎపి తరలించుకు పోతున్నా ఇంకెప్పుడు మేల్కొంటారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు మండి పడ్డారు. నీటి కేటాయింపులు లేకున్నా.. వరద జలాలు రాకున్నా.. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఏపీ ప్రభుత్వం బేసిన్ దాటి కృష్ణా జలాలను యథేచ్ఛగా తరలిస్తుంటే సీఎం రేవంత్‌రెడ్డి చోద్యం చూస్తుండటం తెలంగాణకు తీరని ద్రోహమని హరీశ్ రావు మండిప డ్డారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో సాగునీటి కష్టాలు తీవ్రమవుతుంటే.. మరోవైపు ఏపీ ప్రభుత్వం తెలంగాణ నీటి హక్కులపై దండెత్తి కృష్ణా జలాలను అడ్డగోలుగా తరలిస్తోంది. కృష్ణా బేసిన్‌లో భాగమైన భీమా, కల్వకుర్తి, నె÷-టటెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీళ్లు లేక ఆయకట్టలు ఎండిపోతుంటే.. మరోవైపు బేసిన్‌తో సంబంధం లేని ప్రాంతాలకు ఏపీ నిబంధనలు ఉల్లంఘిస్తూ, యథేచ్ఛగా నీటిని తరలిస్తోంది. మాల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు, నాగార్జున సాగర్ కుడి కాల్వ.. ఇప్పుడు వెలిగొండ! తెలంగాణ వాటా నీటిని ఏపీ తరలిస్తున్నా రేవంత్ ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదు? రంగారెడ్డి, పాలమూరు, నల్లగొండ సహా తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తీరని ద్రోహం ఇది. తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా నీళ్లను మన పొలాలకు మళ్లించాల్సిన సీఎం రేవంత్.. ఏపీకి పరోక్షంగా ఎందుకు సహకరిస్తున్నారు? ప్రాజెక్టుల నిర్వహణ, నీటి వినియోగాన్ని పర్యవేక్షించాల్సిన కేఆర్ఎంబీ సైతం పట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గం. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన సంస్థే ప్రేక్షకపాత్ర పోషిస్తే.. రాష్ట్ర నీటి హక్కులను ఎవరు కాపాడాలి? కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెంటనే స్పందించాలి. కేఆర్ఎంబీపై ఒత్తిడి తెచ్చి, తెలంగాణలోని కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను నింపి, ఆయకట్టుకు నీటి సరఫరా జరిగేలా చూడాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం‘ అని హరీశ్ రావు అన్నారు.

# తండ్రి, బిడ్డను విడదీసిన ప్రశాంత్‌రెడ్డి

**నిజామాబాద్, ఆగస్టు 31:**‘బంగారు తెలంగాణ కాదు.. బహుజన తెలంగాణే తమ లక్ష్యం’ అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావాలన్న సంకల్పంతో పార్టీని ఏర్పాటుచేశానని తెలిపారు. వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లాలో ఐదుకు ఐదు సీట్లు గెలుస్తామని ప్రకటించారు. పార్టీ ఏర్పాటు అనంతరం తొలిసారి నిజామాబాద్ వచ్చిన కవితకు ఇందల్వాయి టోల్‌గేట్ వద్ద నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన ‘పాంచజన్య సంకల్ప సభ’లో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలుచేయడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్‌ను ప్రశ్నించాల్సిన బీఆర్ఎస్ కూడా మౌనం వహిస్తోందని విమర్శించారు**వేముల ప్రశాంత్‌రెడ్డిని క్షమించను...** బీఆర్ఎస్ మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిపై కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనను, తన తండ్రి కేసీఆర్‌ను రాజకీయం గా దెబ్బతీయడంలో ఆయనదే ప్రధాన పాత్ర అని ఆరోపించారు.

# ప్రజావాణికి ఆరు దరఖాస్తులు



- 21 మంది అధికారులు హాజరు.. రెవెన్యూ సమస్యలపై ఐదు వినతులు

**భవిష్యత్ ప్రజా పాలన ప్రతినిధి శంకర్‌పల్లి, ఆగస్టు 31, చేవెళ్ల నియోజకవర్గం :** శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం ఆరు దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించిన ఐదు దరఖాస్తులు, నీటిపారుదల శాఖకు సంబంధించిన ఒక దరఖాస్తు ఉన్నట్లు ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రజలు అందించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన మొత్తం 21 మంది అధికారులు పాల్గొన్నారు.

# మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జిని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





- 52 కోట్ల వ్యయంతో 400 మీటర్ల పొడవైన బ్రిడ్జి నిర్మాణం..
- మూసీలో లక్షా యాభై వేల క్యూసెక్కుల వరద వచ్చినా ఇబ్బంది తలెత్తకుండా బ్రిడ్జి నిర్మాణం.
- మెరుగు కానున్న అంబర్ పేట, మూసారాంబాగ్ కనెక్టివిటీ..

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 31:** కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు వి హనుమంతరావు,ఎంపీ లు అసదుద్దీన్ ఒవైసీ,అనిల్ కుమార్ యాదవ్,అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, జూబ్లీహిల్స్ ఎంఎల్ ఏ నవీన్ యాదవ్, ఎంఎల్ ఏ మల్ రెడ్డి రంగా రెడ్డి,మాజీ ఎంపీ మధు యాష్కీ,ప్రభుత్వ ఉన్నతాధికారులు.

# అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం



- వేముల లక్ష్మణ్ జాతీయ అధ్యక్షులు ఆధ్వర్యంలో సోమవారం విముక్తా జాతి దినోత్సవం డి.ఎన్.టి ఈ సందర్భంగా చిత్తారమ్మ పెద్దమ్మ టెంపుల్ దగ్గర అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ముఖ్య కార్యాలయం దగ్గర, వడ్డెర కుల జెండా ఎగరేసి డిఎన్టిలో కలిపినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 31:** బోరబండలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ తెలుపుతూ సంబరాలు జరుపుకున్నాము భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం దీనిని అధికారికంగా జరుపుతుంది, దీన్ని భారతదేశం అంతటా జరుపుకుంటారు. బ్రిటిష్ వలస పాలకుల అమలు చేసిన, మొత్తం సమాజాలను అన్యాయంగా పుట్టుకతో నేరస్తులుగా ముద్ర వేసిన 1871 నాటి అణచివేత క్రిమినల్ చట్టాన్ని రద్దు చేసిన వార్షికోత్సవం ఇది సూచిస్తుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేముల లక్ష్మణ్ జాతీయ అధ్యక్షులు అఖిలభారత వడ్డెర సంఘం పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వేముల తిరుమల దేవి వేముల శ్రీనివాస్ వేముల వీరేశం ఆలకుంట్ల శైలేందర్ బండర్ యాదయ్య వేముల సత్యం వరికుప్పల శ్రీనివాస్ వేముల శ్రీనివాస్ మొక్కల శ్రీనివాస్ మక్కల గోపినాథ్ దండుగుల సమ్మయ్య పిట్ల వీరస్వామి వల్లపు సారంగపాణి వల్లపు వెంకటేష్ మహేష్ బి వెంకటేశ్వర్లు ఉమా పద్మ బల్లపు వెంకటేష్ ఎత్తిరి కృష్ణ కుంచాల వేణు ఆలకుంట్ల గోపి ఉప్పల శ్రీనివాస్ వేణు నాని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం సభ్యులు అందరూ స్థానిక ప్రజలు పాల్గొని జయప్రదం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డికి రాఖీ కట్టిన లక్నారం గ్రామ సర్పంచ్ దుళ్ళ. సువర్ణ బాలు



**నాగర్ కర్నూల్: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** రాఖీ పౌర్ణమి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డిని లక్నారం గ్రామ సర్పంచ్ దుల్లా సువర్ణ బాలు మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం రాఖీ కట్టారు. ఈ సందర్భంగా మర్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాఖీ పండుగ సోదర–సోదరీమణుల మధ్య ఉన్న ఆత్మీయత, అనుబంధం, ఆప్యాయతలకు ప్రతీక అని వారు పేర్కొన్నారు. ప్రజా జీవితంలో అన్నగా అండగా నిలుస్తున్న మర్రి జనార్ధన్ రెడ్డికి రాఖీ కట్టి, ఆయనకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. మర్రి జనార్ధన్ రెడ్డి సువర్ణ బాలు దుల్లాకి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల మధ్య సోదరభావం, ఐక్యత, ఆత్మీయత మరింత బలపడాలని ఆకాంక్షించారు.

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతంను పరామర్శించిన మబ్బు మహేష్



- మాతృమూర్తి మృతి పట్ల సంతాపం.. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి

**మసాన్‌పల్లి, గుండాల, యాదాద్రి ఆగస్టు 31 (భవిషత్త్ ప్రజాపాలన ):** ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం మాతృమూర్తి నగరిగారి వసంతరాణి మృతి చెందిన విషయం తెలుసుకున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వసంతరాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మసాన్‌పల్లి సర్పంచ్ పంగ సతీష్‌రెడ్డి, పాలడుగు మహేష్, పాలడుగు భరత్, బట్టు కొండల్‌రావు, పాలడుగు ఎల్లయ్య, బింగి నరేష్, బొట్ల శివకుమార్‌తో పాటు ఫౌండేషన్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

# మరోసారి నిరుపేద గిరిజన విద్యార్థినికి అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి



- తన MJR ట్రస్ట్ ద్వారా ఇంజనీరింగ్ విద్య కోసం వరుసగా రెండో సంవత్సరం కూడా ఫీజు 50,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేత
- "పేదరికం ఏ బిడ్డ భవిష్యత్తుకు అడ్డంకి కాకూడదు... ముఖ్యంగా గిరిజన బిడ్డలు ఉన్నత చదువులు చదివి జీవితంలో ఎదగాలి."

**మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** తాడూర్ మండలంలోని పర్వతాయిపల్లి తండాకు చెందిన ముడావత్ సత్యం కుమార్తె ముడావత్ అనూష అమ్మాయికి హైదరాబాద్ శ్రీ హిందూ ఇంజనీరింగ్ కాలేజీలో ఫ్రీ సీట్ రావడం జరిగింది,ఆర్థిక ఇబ్బందుల వల్ల హాస్టల్ ఫీజు కట్టలేక ఇబ్బందులు పడుతున్న సమయంలో విషయాన్ని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి అ అమ్మాయికి ఆర్థిక పరంగా అండగా నిలిచారు,22-08-2025 మొదటి సంవత్సరం ఫీజు కింద 50,000/- రూపాయలు అందజేశారు,మళ్లీ ఈరోజు రెండో సంవత్సరం హాస్టల్ ఫీజు కోసం 50,000/- రూపాయల చెక్కును అమ్మాయి అనూషకు అందజేశారు,ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెమీ కండక్టర్ తయారీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి...



- 'తెలంగాణ - జర్మనీ' లాజిస్టిక్ కారిడార్ ఏర్పాటుకు సహకరించండి
- జర్మన్ ఇండియన్ బిజినెస్ అలయన్స్ ప్రతినిధులను కోరిన మంత్రి శ్రీధర్ బాబు

సెమీ కండక్టర్ తయారీ రంగంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా జర్మనీ కంపెనీలను ప్రోత్సహించాలని జర్మన్ ఇండియన్ బిజినెస్ అలయన్స్(జీఐబీఏ) ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రాన్ని సెమీ కండక్టర్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. కెల్స్టర్‌బాక్ నగర మేయర్ మాన్‌ఫ్రెడ్ ఓకెల్ నేతృత్వంలో జీఐబీఏ ప్రతినిధులు సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో సెమీ కండక్టర్స్, లైఫ్ సైన్సెస్,



ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, అడ్వాన్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, ప్రెసిషన్ ఇంజినీరింగ్, ఆటోమొబైల్, ఆటోమేషన్ తదితర రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, అనుకూలతలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వారికి వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు వేగవంతమైన అనుమతులు, మౌలిక వసతులు, పెట్టుబడి ప్రోత్సాహకాలు, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాల్లో పూర్తి సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం



సిద్ధంగా ఉందని వెల్లడించారు. జర్మనీ కంపెనీల అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రెసిషన్ ఇంజినీరింగ్, అడ్వాన్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ సామర్థ్యాలను తెలంగాణలోని టాలెంట్ పూల్, ఇండస్ట్రీ ఎకోసిస్టమ్‌తో అనుసంధానం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్రం నుంచి ఎగుమతులు జర్మనీ, యూరప్ మార్కెట్లకు సులభంగా చేరేలా ప్రత్యేక లాజిస్టిక్ కారిడార్ ఏర్పాటుకు చొరవ చూపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7,8,9 తేదీల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026'పై జర్మనీ పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జీఐబీఏ ఛైర్మన్ సెల్వకుమార్ పెరియసామి, సీఈవో నిర్మల్ రామన్ కన్నయ్యన్, ఇన్నోవేషన్ హబ్ రైన్‌మెయిన్ సీఈవో స్టెఫాన్ విట్‌కిండ్ట్, ఎఫ్‌టీసీసీఐ ప్రతినిధులు కేకే మహేశ్వరి, శ్రీనివాస్ గరిమెళ్ల, వినోద్ కుమార్ అగర్వాల్, లోకేష్ ఫతేపురియా తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 16న సీఎంకు కృతజ్ఞత సభ



**డాక్టర్ పిడమర్తి రవి**

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 31:** ముఖ్యమంత్రికి ఓయూలో పాలాభిషేకం తెలంగాణ ఉద్యమకారులకు 250 గజం స్థలం, గుర్తింపు కార్డు, బస్సు పాస్, ఇస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ సెప్టెంబర్ 16న సీఎంకు కృతజ్ఞత సభ నిర్వహిస్తామని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి తెలిపారు. ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం నిర్వహించిన అనంతరం డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు గౌరవం దక్కలేదని ప్రజా ప్రభుత్వంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల కోసం ప్రత్యేక కమిటీ వేసి అనంతరం కేకే కమిటీ ఇచ్చిన నివేదికను ఆధారంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు 250 గజాల స్థలం గుర్తింపుకార్డు బస్‌పాస్ ఇస్తానని ప్రకటించడం శుభ పరిణామం అని సెప్టెంబర్ 16న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు కృతజ్ఞత సభ నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి రహీం, కన్వీనర్ చందర్ నాయక్, BSF రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, గడ్డ యాదయ్య, కందుల శ్రీను,అందే కృష్ణ, అంజి,నక్క మహేష్, దర్శనం జాన్, మొగిలిగిద్ద ప్రసాద్,దేవరకొండ నరేష్, కల్వకుర్తి శ్రీశైలం, మీసాల మహేష్, T.ప్రశాంత్, శ్రీనివాస్, బొమ్మరిల్లుస్టాలిన్,శివ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో మౌలిక వసతులు లేని అంబేద్కర్ భవనం

# ప్రజావాణిలో ఫిర్యాదు



- అంబేద్కర్ భవనాన్ని విద్యార్థులకు, పేదలకు అందుబాటులోకి తేవాలి

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్య:** దేవరకొండ డివిజన్ స్థాయి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనానికి మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ డివిజన్ అధ్యక్షులు దళిత రత్న ఎర్ర ఆంజనేయులు ప్రజావాణిలో దరఖాస్తు అందజేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో గారికి ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ భవనం కాంపౌండ్ వాల్ లోపల ఫ్లోరింగ్ లేకపోవడం, పిచ్చి మొక్కలు, గడ్డి మొలవడం, డోర్స్, విండోస్ శిథిలావస్థకు చేరడం, తాగునీరు, కరెంటు, ఫర్నిచర్ వంటి కనీస వసతులు లేక భవనం నిరుపయోగంగా మారిందన్నారు. భవనం లోపల సిమెంట్ కాంక్రీట్, కాంపౌండ్ వాల్ మరమ్మతులు, కరెంటు, మంచినీరు, డోర్స్, విండోస్, ఫర్నిచర్ వంటి మౌలిక వసతులు కల్పించి, ఈ ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులకు స్టడీ సర్కిల్ గా ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పేద, మధ్యతరగతి కుటుంబాల వారు ప్రైవేట్ ఫంక్షన్ హాల్స్ లో వేల రూపాయలు చెల్లించలేక అప్పులు చేసి శుభకార్యాలు చేస్తున్నారని, అంబేద్కర్ భవనాన్ని అందుబాటులోకి తెస్తే వివాహాది శుభకార్యాలకు, ప్రజా సంఘాల సమావేశాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను వెంటనే ఆన్లైన్ చేసి పై అధికారులకు పంపించి, సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# నాగారం గ్రామంలో గ్రామదేవత బొడ్రాయికి జలాభిషేకం



**నాగారం, ఆగస్టు 30:** వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ నాగారం గ్రామంలో ఆదివారం గ్రామదేవత బొడ్రాయికి బైండ్ల కళాకారులతో, బాజా, బజంత్రిలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు



నిర్వహించారు.సర్పంచ్ గోరిగే ఉప్పలమ్మ–భిక్షపతి గారి ఆధ్వర్యంలో గ్రామంలోని ఇంటింటి నుంచి ఆడపడుచులు జల్లా కడువాలతో నీటిని తీసుకువచ్చి గ్రామదేవత బొడ్రాయికి జలాభిషేకం చేశారు. అలాగే గ్రామ ప్రజల ఆరోగ్యం బాగుండాలని కోరుకుంటూ అన్ని కులాల ప్రజలు గ్రామదేవతలకు బోనాలు, నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో శాంతి, సౌభాగ్యం, సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని గ్రామస్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద గోరిగే అనిల్, ఉప సర్పంచ్ బోట్ల హరీష్, వార్డు మెంబర్స్ సానికే రాములు, మద్దురి సుజిత–శ్రీహరి, బోట్ల నరేష్, మాజీ సర్పంచ్‌లు వెంకటేష్, శ్రీశైలం, మురళి, మధర్, గ్రామస్తులు తిరుపతి, సోమరాజు, శ్రీశైలం, నాగరాజు, సాయికుమార్, కృష్ణ, స్వామి, రమేష్, సురేష్, రాజు (డాన్), కర్ణాకర్, అంజయ్య, మల్లయ్య, ఉప్పయ్య, యాకుబ్, సాయి, వెంకటేష్, సాగర్, అనిల్, మధు, సోషల్ మీడియా ఇంచార్జ్ కందుల కర్ణాకర్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

మంగళవారం,
సెప్టెంబర్ 01, 2026

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



# కరాటేలో సత్తాచాటిన సిద్ధు నాయక్



- రాష్ట్రస్థాయి పోటీల్లో సువర్ణ పతకం.. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాణించడమే లక్ష్యం
- ప్రభుత్వ ప్రోత్సాహం అందితే మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతానంటున్న యువ క్రీడాకారుడు

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన :** క్రీడారంగంలో ప్రతిభకు కొదవలేదని మరోసారి నిరూపిస్తూ చంపాపేట్‌కు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎన్. సిద్ధు నాయక్ కరాటే పోటీల్లో సత్తాచాటాడు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొన్న సిద్ధు నాయక్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించాడు. చంపాపేట్‌లోని శ్రీ వెంకటేశ్వర కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సిద్ధు నాయక్, చదువుతో పాటు క్రీడలపై ప్రత్యేక ఆసక్తి పెంచుకుని కరాటేలో కఠోర సాధన చేస్తున్నాడు. పోటీలో ప్రత్యర్థులను దీటుగా ఎదుర్కొని తన ప్రతిభను ప్రదర్శించి సువర్ణ పతకాన్ని కైవసం చేసుకోవడం పట్ల కుటుంబ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, స్నేహితులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**క్రీడాకారుడిగా ఎదగాలన్న పట్టుదల**

సిద్ధు నాయక్ అఖిల భారతీయ బంజారా మహా సేవ సంఘం బంజారా భారత్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, యాకత్ పురా నియోజకవర్గంకు చెందిన జనసేన పార్టీ నాయకుడు నేనావాత్ సీతారాం నాయక్ కుమారుడు. చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకున్న సిద్ధు నాయక్ కరాటేలో మంచి నైపుణ్యాన్ని సంపాదించేందుకు నిరంతరం సాధన చేస్తున్నాడు. ఎన్ని సవాళ్లు ఎదురైనా పట్టుదలతో ముందుకు సాగుతూ క్రీడారంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నాడు. కరాటేలో సాధించిన గోల్డ్ మెడల్ తనకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని, భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ, ప్రపంచ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొని ఛాంపియన్‌గా నిలవడమే తన ప్రధాన లక్ష్యమని సిద్ధు నాయక్ చెబుతున్నాడు.

**ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తే మరింత ప్రతిభ**

ప్రతిభ ఉన్న ఎంతోమంది యువ క్రీడాకారులు ఆర్థిక ఇబ్బందులు, సరైన శిక్షణ, క్రీడా సామగ్రి, పోటీ అవకాశాల కొరత కారణంగా వెనుకబడుతున్నారని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. సిద్ధు నాయక్‌కు ప్రభుత్వం తరఫున అవసరమైన ప్రోత్సాహం, శిక్షణ, క్రీడా సౌకర్యాలు, ఆర్థిక సహాయం అందిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రతిభ కనబరిచే అవకాశం ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా ద్వారా విద్య, ఉద్యోగ అవకాశాల్లో ప్రోత్సాహం కల్పించడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రభుత్వపరంగా అండగా నిలవాలని కుటుంబ సభ్యులు, స్థానికులు కోరుతున్నారు.

**"ప్రోత్సాహం ఉంటే ప్రపంచ స్థాయిలో మెరుస్తా"**

"కరాటేలో గోల్డ్ మెడల్ సాధించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఇదే స్ఫూర్తితో మరింత కష్టపడి సాధన చేస్తాను. జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి, ఆ తర్వాత



అంతర్జాతీయ, ప్రపంచ స్థాయి పోటీల్లో ఛాంపియన్‌గా నిలవాలన్నదే నా లక్ష్యం. ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం, శిక్షణ, స్పోర్ట్స్ కోటా ద్వారా సహకారం లభిస్తే నా లక్ష్యాన్ని సాధించేందుకు మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతాను" అని కరాటే విజేత ఎన్. సిద్ధు నాయక్ పేర్కొన్నాడు.

**ప్రతిభను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే**

యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి చిన్న వయసులోనే ప్రోత్సహిస్తే భవిష్యత్తులో రాష్ట్రానికి, దేశానికి అనేక పతకాలు సాధించే క్రీడాకారులు తయారవుతారని స్థానికులు పేర్కొంటున్నారు. కేవలం పోటీల్లో పతకాలు సాధించిన అనంతరం అభినందించడం కాకుండా, ప్రతిభావంతులైన క్రీడాకారుల శిక్షణ, ప్రయాణ ఖర్చులు, క్రీడా సామగ్రి, ఉన్నత స్థాయి కోచింగ్, పోటీల్లో పాల్గొనే అవకాశాలకు ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరుతున్నారు. "ప్రతిభకు పట్టుదల తోడైతే విజయం తప్పదు.. ప్రభుత్వ ప్రోత్సాహం లభిస్తే ఆ విజయం జాతీయ సరిహద్దులు దాటి ప్రపంచ వేదికపై మెరిసే అవకాశం ఉంటుంది" అని సిద్ధు నాయక్ ప్రతిభను అభినందించిన వారు పేర్కొన్నారు. కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన ఎన్. సిద్ధు నాయక్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలని కుటుంబ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, స్నేహితులు, స్థానికులు ఆకాంక్షించారు.

# గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం



- ప్రజా సమస్యలపై సానుకూల స్పందన

**ఉప్పల్,ఆగష్టు 31(భవిష్యత్ ప్రజా పాలన):** రామిరెడ్డి నగర్‌లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు, డ్రైనేజీ మరియు మురుగునీటి సమస్యల పరిష్కారానికై బిజెపి నాయకుడు గడ్డం సాయికిరణ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈరోజు స్థానిక రామిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను వెంటబెట్టుకుని వెళ్లి ఉప్పల్ డిప్యూటీ కమిషనర్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గడ్డం సాయికిరణ్ స్థానికులు నిత్యం ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తూ కూలంకషంగా, వివరంగా చర్చించారు.

**గడ్డం సాయికిరణ్ డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన ప్రధాన అంశాలు:**

**స్ట్రీట్ నంబర్ 3 అస్తవ్యస్తం:** అంబర్‌పేట్ నుంచి రామాంతపూర్ మరియు రామిరెడ్డి నగర్‌ను కలిపే కీలకమైన కనెక్టివిటీ రోడ్డు (స్ట్రీట్ నంబర్ 3) తీవ్రంగా దెబ్బతిని ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించారు.

ఎస్టీపి & నాలా దుర్వాసన తీవ్ర సమస్య పై స్థానిక ఎస్టీపీ (సేవజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) నుంచి వస్తున్న విపరీతమైన దుర్వాసన, అలాగే ఓపెన్ నాలా వల్ల పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన దుర్వాసన వస్తూ ప్రజలు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని డిప్యూటీ కమిషనర్ దృష్టికి తెచ్చారు.

**డ్రైనేజీ & రోడ్డు సమస్యలు:** స్ట్రీట్ నంబర్లు 4, 5, 7, 8లలో రోడ్లు మంజూరైనప్పటికీ (శాంక్షనడ్) ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం, ఓపెన్ నాలా మరియు పెండింగ్‌లో ఉన్న సివరేజ్/డ్రైనేజ్ లైన్ల వల్ల కాలనీవాసులు పడుతున్న యాతనను అధికారులకు స్పష్టంగా తెలియజేశారు. సానుకూలంగా స్పందించి డిప్యూటీ కమిషనర్ హామీ ఇచ్చారు. గడ్డం సాయికిరణ్ వివరించిన తీరుపై ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. సంబంధిత ఈఈ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ )తో మాట్లాడి, అత్యంత కీలకమైన స్ట్రీట్ నంబర్ 3 రోడ్డు పనులను ఈ వారంలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ (జి ఎం) గారితో కూడా కమ్యూనికేట్ చేసుకుని, శాఖల మధ్య సమన్వయంతో ఎస్టీపీ దుర్వాసన సమస్య, ఓపెన్ నాలా, పెండింగ్ డ్రైనేజీ లైన్లు మరియు



మిగతా రోడ్డు పనులన్నింటినీ త్వరితగతిన పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు గడ్డం సాయికిరణ్‌తో పాటు కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, దేవాలయ అధ్యక్షులు నాగరాజు,బత్తిన నాగరాజు,ఎలక్షన్ కమిటీ మెంబర్ అశోక్, వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కొక్కాల సత్యనారాయణ కురుమ మరియు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప గడ్డ డివిజన్ సమస్యలపై

- ఉప్పల్ జోనల్ కమిషనర్‌కి వినతి పత్రం
- ప్రజా సమస్యలపై ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ప్రత్యేక దృష్టి

**ఉప్పల్, ఆగష్టు 31(భవిష్యత్ ప్రజాపాలన):** బీరప్పగడ్డ డివిజన్ ఇందిరానగర్ కాలనీ వాటర్ ప్లాంట్ సమీపంలో పైప్‌లైన్ పనుల కోసం రోడ్డును తవ్విన అనంతరం సరైన రీతిలో పునరుద్ధరించకపోవడంతో రోడ్డు పూర్తిగా దెబ్బతింది. అసమానమైన రోడ్డు కారణంగా చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటుండగా, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న పరిస్థితి నెలకొంది. ప్రజల భద్రత మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అక్కడ కొత్త సీసీ రోడ్డు నిర్మించాలని కోరుతూ ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)



అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. అదేవిధంగా పిస్తా హౌస్ నుంచి ఉప్పల్ మండే మార్కెట్,టీఎస్ ఎస్పిడీసిఎల్ కార్యాలయం సమీపంలోని రహదారి కూడా ఉప్పల్ ప్రధాన రహదారి డైవర్షన్ కారణంగా భారీగా వాహనాలు రాకపోకలు సాగించడంతో తీవ్రంగా దెబ్బతిన్నది. ఈ రహదారిని కూడా కొత్తగా అభివృద్ధి చేసి ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని కోరారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో,ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా కి వినతిపత్రం సమర్పించారు. రాధిక గుప్తా సానుకూలంగా స్పందించి, ప్రజల సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదే సమయంలో పనుల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు వెంటనే ఫైల్‌ను ప్రాసెస్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ సెక్రటరీ సందీప్ భూషణ్, గఫూర్



భాయ్,పాండరినాథ్, రిజ్వాన్ భాయ్, రాజు, బాబా భాయ్, కిరణ బాషా భాయ్, ఆజాద్, నాగయ్య,వాటర్ ప్లాంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. "ప్రజల సమస్యే నా సమస్య" అనే నినాదంతో బీరప్పగడ్డ డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) తెలిపారు.



# రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై సీఎస్ సమీక్ష





- దక్షిణ మధ్య రైల్వే జీఎంతో సమావేశమైన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు.
- రూ.50,870 కోట్ల అంచనా వ్యయంతో 17 రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి 2,023 కిలోమీటర్ల మేర విస్తరణకు డీపీఆర్‌లు.

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 31:** రాష్ట్రంలో పురోగతిలో ఉన్న రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రంలోని వివిధ రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్ తదితర ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల పురోగతి, ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలు, భూసేకరణ, వివిధ శాఖల నుంచి అవసరమైన పరిపాలనా అనుమతులు, రైల్వే ప్రాజెక్టుల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం అందించాల్సిన సహాయ సహకారాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. రైల్వే కనెక్టివిటీ రాష్ట్ర ఆర్థిక, పారిశ్రామిక, ప్రాంతీయ అభివృద్ధికి అత్యంత కీలకమని సీఎస్ పేర్కొన్నారు. పెండింగ్ అంశాలను వేగంగా పరిష్కరించి, రైల్వే ప్రాజెక్టుల పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను, జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో సుమారు రూ.50,870 కోట్ల అంచనా వ్యయంతో 17 రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి 2,023 కిలోమీటర్ల మేర విస్తరణకు సంబంధించిన డీపీఆర్‌లను రైల్వే బోర్డుకు సమర్పించినట్లు అధికారులు సీఎస్‌కు వివరించారు.

**పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి**

రైల్వే అండర్‌పాస్‌లు, రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు, అప్రోచ్ రోడ్ల నిర్మాణం, రోడ్ల విస్తరణ, వివిధ రైల్వే మార్గాల డబ్లింగ్ పనులు, చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు ప్రజా రవాణా సదుపాయాల మెరుగుదల తదితర సుమారు 21 అంశాలపై సమావేశంలో సమీక్షించారు. పెండింగ్ అంశాల పరిష్కారానికి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, దక్షిణ మధ్య రైల్వే



అధికారులతో కలిసి సంయుక్త తనిఖీలు నిర్వహించి, సమస్యలకు తగిన పరిష్కార మార్గాలను గుర్తించాలని సీఎస్ ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఫ్యూచర్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు పరిధిలో రైల్వే లైన్ల విస్తరణకు తగు ప్రణాళికలను సిద్ధం చేయాలని, ప్రధానంగా మున్సిపల్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు, రెవెన్యూ, విద్యుత్, రోడ్లు-భవనాల శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైల్వే ప్రాజెక్టుల అమలులో రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, దక్షిణ మధ్య రైల్వే అధికారులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని, అవసరమైన సంపూర్ణ సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని సీఎస్ స్పష్టం చేశారు.

**పీఎం గతిశక్తి కింద నిధుల సమీకరణ**

కేంద్ర ప్రభుత్వ పీఎం గతిశక్తి పథకం కింద నిధులు పొందేందుకు అవసరమైన సమగ్ర డీపీఆర్‌లను సిద్ధం చేయాలని సీఎస్ సూచించారు. అలాగే ఎంఎంటీఎస్ విస్తరణ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ మహానగర పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డు రీజినల్ రింగ్ రోడ్డు ప్రాంతాల్లో టెర్మినల్స్ ఏర్పాటు, భవిష్యత్ రైల్వే కనెక్టివిటీతో పాటు బుల్లెట్ ట్రైన్ మార్గాలకు అవసరమైన భూసేకరణ తదితర అంశాలపై సమగ్ర డీపీఆర్‌లను సిద్ధం చేయాలని రైల్వే అధికారులకు సూచించారు.రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన రైల్వే మౌలిక వసతులను వేగంగా అభివృద్ధి చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ ఆదేశించారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, టీజీఐఐసీ ఎండీ శశాంక, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్, మేడ్చల్-మల్కాజిగిరి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, సిటీ పోలీస్ జాయింట్ కమిషనర్ (ట్రాఫిక్) జోయెల్ డేవిస్, సంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సిద్దిపేట, హనుమకొండ, కరీంనగర్, మెదక్, మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల్, యాదాద్రి భువనగిరి, నిజామాబాద్, నిర్మల్, జనగామ, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు, దక్షిణ మధ్య రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిస్టాక్ అమలులో తెలంగాణకు

## కేంద్రం మరో ప్రోత్సాహకం - మంత్రి తుమ్మల

- తొలి మైలురాయి పూర్తి చేసినందుకు రూ.175 కోట్ల ప్రోత్సాహకం మంజూరు - మంత్రి తుమ్మల
- ఇప్పటికే ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రోత్సాహకంగా రూ.424 కోట్లు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం
- తాజాగా అగ్రిస్టాక్ ఆధారిత ఎరువుల పంపిణీ వ్యవస్థలో తొలి మైలురాయిని పూర్తి చేసినందుకు మరో రూ.175 కోట్ల ప్రోత్సాహకానికి కేంద్రం ఆమోదం
- డిజిటల్ వ్యవసాయంలో తెలంగాణకు దక్కుతున్న మరో కీలక గుర్తింపు - మంత్రి తుమ్మల

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 31:** అగ్రిస్టాక్ ఆధారిత డిజిటల్ వ్యవసాయ వ్యవస్థ అమలులో తెలంగాణ రాష్ట్రం మరో కీలక మైలురాయిని సాధించింది. రైతులకు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించేందుకు చేపట్టిన అగ్రిస్టాక్ ఆధారిత ఎరువుల పంపిణీ వ్యవస్థ అమలులో తొలి మైలురాయిని పూర్తి చేసినందుకు తెలంగాణకు రూ.175 కోట్ల ప్రోత్సాహక నిధులు మంజూరు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ 31.08.2026న జారీ చేసిన లేఖలో తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనను పరిశీలించి, రాష్ట్రం నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనలను పూర్తి చేసిందని పేర్కొంది. దీంతో SASCI 2026-27లో భాగంగా రూ.175 కోట్ల ప్రోత్సాహకానికి తెలంగాణ అర్హత సాధించినట్లు కేంద్రం స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకంలోని కింద ఈ ప్రోత్సాహకం అందనుంది. ఈ విభాగంలో మొత్తం రూ.13,000 కోట్లు కేటాయించగా, కోసం రూ.10,000 కోట్లు కేటాయించారు. అందులో ఆధారిత ఎరువుల పంపిణీ వ్యవస్థ కోసం రూ.5,000 కోట్లు ప్రత్యేకంగా కేటాయించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఫార్మర్ రిజిస్ట్రీని విజయవంతంగా పూర్తి చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం రూ.424 కోట్ల ప్రోత్సాహకాన్ని మంజూరు చేసింది. తాజాగా అగ్రిస్టాక్ ఆధారిత ఎరువుల పంపిణీ వ్యవస్థలో తొలి మైలురాయిని పూర్తి చేయడంతో మరో రూ.175 కోట్ల ప్రోత్సాహకం లభించనుంది. అగ్రిస్టాక్ ద్వారా రైతుల వివరాలు, భూమి, పంటలు, ఎరువుల పంపిణీ తదితర అంశాలను డిజిటల్‌గా అనుసంధానం చేయడం ద్వారా లినిజమైన రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను మరింత పారదర్శకంగా, వేగంగా అందించేందుకు అవకాశం కలుగుతుంది. ఎరువుల పంపిణీలో కూడా మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ, పారదర్శకత సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల అన్నారు. డిజిటల్ వ్యవసాయంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి కేంద్ర ప్రభుత్వం నుంచి వరుసగా లభిస్తున్న ప్రోత్సాహకాలు తెలంగాణ సాధిస్తున్న పురోగతికి మరో నిదర్శనమని మంత్రి తుమ్మల అన్నారు.

# గురుకులాల్లో నమోదు లక్ష్యాలా..?

- ఉపాధ్యాయులపై ఒత్తిడి తగదు
- జిల్లా అధికారిపై సమగ్ర విచారణ జరపాలి
- టీఆర్‌పీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పిట్టల సురేష్ డిమాండ్

**జనగామ, ఆగస్టు 31 (భవిషత్ ప్రజాపాలన ):** గురుకుల పాఠశాలల్లో నిర్వహిస్తున్న జాతీయ విద్యార్థి పర్యావరణ పోటీ నమోదుకు ఉపాధ్యాయులకు రోజువారీ లక్ష్యాలు విధించడం సరికాదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పిట్టల సురేష్ అన్నారు. నమోదులో జిల్లా ప్రథమ స్థానంలో నిలవాలనే ఉద్దేశంతో జిల్లా గురుకుల అభివృద్ధి అధికారి గౌసియా బేగం ఉపాధ్యాయులపై ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం, వారి విద్యా ప్రగతిపై దృష్టి సారించడమేనని పేర్కొన్నారు. విద్యార్థుల ద్వారా జరగాల్సిన ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఉపాధ్యాయులకు రోజువారీ లక్ష్యాలుగా నిర్దేశించడం వల్ల బోధనపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. నమోదు లక్ష్యాల కోసం ఉపాధ్యాయులపై అదనపు పనిభారం మోపడం వల్ల విద్యార్థుల చదువుపై శ్రద్ధ తగ్గే ప్రమాదం ఉందని తెలిపారు.




**నమోదుల నాణ్యతపై అనుమానాలు**

రోజువారీ లక్ష్యాలను చేరుకోవాలనే ఒత్తిడితో నమోదుల నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని సురేష్ అన్నారు. సరైన వివరాలు లేకుండా దరఖాస్తులు నమోదు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వస్తున్నాయని తెలిపారు. ఈ అంశంపై అధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.

**చర్యలు తీసుకోవాలి**

ఈ వ్యవహారంపై జిల్లా గురుకుల అభివృద్ధి అధికారి గౌసియా బేగంపై తక్షణమే విచారణ చేపట్టాలని, ఆరోపణలు నిజమని తేలితే తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేసింది. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించింది. ఈ మేరకు సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతిపత్రం అందజేసినట్లు సురేష్ తెలిపారు. గురుకులాల్లో పర్యావరణ పోటీ నమోదుకు విధిస్తున్న లక్ష్యాలు, నమోదుల నాణ్యత, ఉపాధ్యాయులపై పడుతున్న పనిభారం తదితర అంశాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు యమంకి విజయ్, ప్రధాన కార్యదర్శి చెన్నూరు వంశీ, జిల్లా కార్యదర్శి వరకుప్పల గంగరాజు, సంయుక్త కార్యదర్శి సాయి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేరా యువ భారత్

## వాలంటీర్‌గా సందీప్ ఎంపిక...!



**భవిష్యత్ ప్రజాపాలన పాలకుర్తి:** కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ పరిధిలోని 'మేరా యువ భారత్' (మై భారత్) సంస్థ జాతీయ యువజన దళం (ఎన్వైసీ) పథకం కింద పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన యువకుడు ఎలమకంటి సందీప్ పాలకుర్తి మరియు దేవరుప్పుల బ్లాక్ వాలంటీర్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు వరంగల్ జిల్లా యువజన అధికారి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. దేశ నిర్మాణంలో, సామాజిక సేవా కార్యక్రమాల్లో యువతను భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా తాను పనిచేస్తానని, 'వికసిత్ భారత్' సాధనకు కృషి చేస్తానని సందీప్ తెలిపారు. యువతీ యువకులు మై భారత్ పోర్టల్‌లో సభ్యులుగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ, తన ఎంపికకు సహకరించిన డివైఓ సంజీవ్, అకౌంటెంట్ దేవీలాల్, డిజీ నామినీస్ రజిత, నాగార్జునలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మై భారత్ యువ వాలంటీర్‌గా ఎంపికైన ఎలమకంటి సందీప్‌ను గ్రామస్తులు, యువత మరియు పలువురు అభినందించారు.

# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ..



**భవిష్యత్ ప్రజాపాలన పాలకుర్తి:** పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామంలో ఇటీవల జరిగిన పలు విషాద ఘటనల నేపథ్యంలో బాధిత కుటుంబాలను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ముందుగా విస్నూర్ గ్రామ సర్పంచ్ బాలగని రజిత-యకన్న తండ్రి సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సత్తయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన శ్రీ కన్నా భిక్షపతి తాటి చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారి పడి తీవ్ర గాయాలపాలై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, ఆయనను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. తదుపరి విస్నూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ బాలగని రాజు కుమారుడు ప్రకాష్ ఆత్మహత్య చేసుకుని మృతి చెందడంతో, కుటుంబాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శించారు. ప్రకాష్ మృతిపట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, రాజు గారితో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని ఓదార్పు పలుకుతూ, కుటుంబానికి పార్టీ మరియు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 1962కు ఫోన్ చేస్తే.. పశువు ఉన్న చోటుకే వైద్యం



- పశు సంచార వైద్యశాల అంబులెన్స్ సేవలతో రైతులకు భరోసా
- ఉచిత వైద్యం.. ఉచిత మందులు.. అత్యవసర వేళల్లో పశువుల ప్రాణాలకు రక్షణ
- పశువును ఆస్పత్రికి తీసుకెళ్లే ఇబ్బందులకు చెక్.. ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- ప్రతి పశువుల రైతుకు 1962 టోల్‌ఫ్రీ నంబర్ అందుబాటులో ఉండాలి

**రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన :** పశువుల రైతులకు అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అందుబాటులోకి తీసుకొచ్చిన పశు సంచార వైద్యశాల అంబులెన్స్ సేవలు ఎంతో ప్రయోజనకరంగా మారుతున్నాయి. పశువులకు అనారోగ్యం, ప్రమాదం లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ అంబులెన్స్ సేవలను పశువుల రైతులు ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా పశువును ఆస్పత్రికి తీసుకెళ్లడం సాధ్యం కాని పరిస్థితుల్లో రైతులకు ఈ సేవలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. పశువుకు అత్యవసర వైద్యం అవసరమైన సమయంలో రైతులు 1962 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేస్తే చాలు.. పశువు ఉన్న ప్రదేశానికే పశు సంచార వైద్యశాల అంబులెన్స్ చేరుకుంటుంది. అందులోని వైద్య సిబ్బంది పశువును పరీక్షించి అవసరమైన చికిత్స అందించడంతో పాటు, అవసరమైన మందులను కూడా ఉచితంగా అందిస్తున్నారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో పశువులను దూరంలోని పశువైద్యశాలలకు తీసుకెళ్లాల్సిన అవసరం లేకుండా పోయిందని రైతులు చెబుతున్నారు.

**రైతు ఇంటి వద్దకే పశువైద్యం**

గ్రామీణ ప్రాంతాల్లో పశువులే అనేక కుటుంబాలకు ప్రధాన జీవనాధారం. పాలు, పాల ఉత్పత్తులు, వ్యవసాయ పనులు తదితర అవసరాలకు పశువులపై ఆధారపడే రైతులకు వాటి ఆరోగ్యం అత్యంత కీలకం. పశువుకు అకస్మాత్తుగా అనారోగ్యం ఏర్పడినా, ప్రమాదం జరిగినా వెంటనే వైద్యం అందించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయంలో 1962 సేవలు రైతులకు అండగా నిలుస్తున్నాయి. గతంలో పశువులకు అత్యవసర వైద్యం అవసరమైనప్పుడు వాటిని వాహనాల్లో ఆస్పత్రులకు తరలించడం రైతులకు పెద్ద సమస్యగా ఉండేది. పెద్ద పశువులను తరలించేందుకు ప్రత్యేక వాహనాలు అవసరమయ్యేవి. రవాణా ఖర్చులతో పాటు సమయం కూడా వృథా అయ్యేది. కొన్ని సందర్భాల్లో పశువును తరలించేలోపే పరిస్థితి విషమించేది. ప్రస్తుతం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన సంచార పశువైద్యశాల అంబులెన్స్ కారణంగా ఈ ఇబ్బందులు గణనీయంగా తగ్గుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు.

**ఒక్క ఫోన్‌కాల్‌తో వైద్య బృందం**

పశువుకు అత్యవసర వైద్యం అవసరమైనప్పుడు రైతులు వెంటనే 1962 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని జిల్లా సంచార పశువైద్యశాల అంబులెన్స్ నిర్వహణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ జాన్ సాహెబ్ తెలిపారు. రైతుల నుంచి సమాచారం అందిన అనంతరం అంబులెన్స్ సిబ్బంది పశువు ఉన్న ప్రదేశానికి చేరుకుని అవసరమైన వైద్య సేవలు అందిస్తారని



చెప్పారు. "పశువును ఆస్పత్రికి తీసుకెళ్లలేని పరిస్థితుల్లో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. 1962కు ఫోన్ చేస్తే పశువు ఉన్న ప్రదేశానికే అంబులెన్స్ చేరుకుని వైద్య సేవలు అందిస్తుంది. పశువును పరీక్షించి అవసరమైన చికిత్స చేయడంతో పాటు అవసరమైన మందులను ఉచితంగా అందిస్తున్నాం. ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయం పశువుల రైతులకు ఎంతో ఉపయోగకరం. ప్రతి రైతు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలి" అని జాన్ సాహెబ్ పేర్కొన్నారు.

**అంబులెన్స్‌లో ప్రత్యేక వైద్య బృందం**

పశు సంచార వైద్యశాల అంబులెన్స్‌లో ప్రత్యేక వైద్య బృందాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా అంబులెన్స్ కార్యనిర్వహణ అధికారి శ్రీహరి తెలిపారు. అంబులెన్స్‌లో వెటర్నరీ డాక్టర్‌తో పాటు ఒక టెక్నీషియన్, ఒక హెల్పర్, ఒక డ్రైవర్ విధులు నిర్వహిస్తారని చెప్పారు. పశువుకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం, పరిస్థితిని అంచనా వేయడం, అవసరమైన చికిత్స అందించడం వంటి సేవలను అంబులెన్స్ సిబ్బంది అందిస్తారని తెలిపారు. అత్యవసర సమయంలో పశువును సురక్షితంగా చూసుకోవడంతో పాటు రైతులకు అవసరమైన సూచనలు కూడా అందిస్తారని వివరించారు. "పశువులకు సకాలంలో వైద్యం అందించడం ద్వారా రైతులకు కలిగే నష్టాన్ని తగ్గించవచ్చు. పశువును ఆస్పత్రికి తరలించలేని పరిస్థితుల్లో పశువు వద్దకే వైద్య సేవలు అందించడమే సంచార పశువైద్యశాల ప్రత్యేకత. రైతులు ఆలస్యం చేయకుండా 1962కు సమాచారం అందిస్తే సకాలంలో వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుంది" అని శ్రీహరి తెలిపారు.

**ఉచితంగా మందుల సరఫరా**

పశువైద్య సేవలతో పాటు అవసరమైన మందులను కూడా ఉచితంగా అందించడం ఈ సేవల్లో మరో ముఖ్యమైన అంశంగా రైతులు పేర్కొంటున్నారు. పశువులకు వైద్యం చేయించేందుకు ప్రైవేటు ఆస్పత్రులు, మందుల కోసం అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సిన పరిస్థితుల్లో ప్రభుత్వ ఉచిత సేవలు రైతులకు ఆర్థికంగా ఉపశమనం కలిగిస్తున్నాయని చెబుతున్నారు. పశువులకు సకాలంలో చికిత్స అందితే వ్యాధి తీవ్రత పెరగకుండా అడ్డుకోవచ్చని, తద్వారా పశువుల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు రైతులకు ఆర్థిక నష్టం కూడా తగ్గుతుందని అధికారులు సూచిస్తున్నారు.

**పశువుల రైతులకు భరోసాగా 1962**

పశువుల రైతులు అత్యవసర సమయంలో ఉపయోగించుకునేందుకు 1962 టోల్‌ఫ్రీ నంబర్‌ను తమ వద్ద భద్రపరచుకోవాలని అధికారులు సూచించారు. పశువుకు అనారోగ్యం లేదా అత్యవసర వైద్య పరిస్థితి ఏర్పడినప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే 1962కు సమాచారం అందించాలని కోరారు. పశువును ఆస్పత్రికి తీసుకెళ్లే పరిస్థితి లేకపోయినా వైద్యం అందకుండా ఉండాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అందిస్తున్న సంచార పశువైద్యశాల సేవలను ఉపయోగించుకోవచ్చని తెలిపారు.

**రైతుల ప్రశంసలు**

ప్రభుత్వం చేపట్టిన ఈ సేవలపై పశువుల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పశువులు అనారోగ్యానికి గురైనప్పుడు వాటిని ఆస్పత్రికి తరలించడం ఎంతో కష్టంగా ఉండేదని, ప్రస్తుతం ఒక్క ఫోన్‌కాల్‌తో వైద్య బృందం పశువు ఉన్న ప్రదేశానికే రావడం తమకు ఎంతో సౌకర్యంగా ఉందని రైతులు చెబుతున్నారు. "పశువు రైతుకు కేవలం పశువు కాదు.. కుటుంబానికి జీవనాధారం. అలాంటి పశువుకు అత్యవసర సమయంలో ఇంటి వద్దకే వైద్యం



అందించడం రైతుకు ప్రభుత్వం ఇచ్చిన గొప్ప భరోసా" అని పలువురు రైతులు అభిప్రాయపడ్డారు. "వైద్యం కోసం పశువును తరలించే పరిస్థితి లేకపోయినా 1962 సేవల ద్వారా పశువు వద్దకే వైద్య బృందం రావడం అభినందనీయం. ఉచిత వైద్యం, ఉచిత మందులు అందించడం వల్ల రైతులకు ఆర్థిక భారం తగ్గుతోంది" అని రైతులు పేర్కొన్నారు.

**ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి**

తెలంగాణ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న పశు సంచార వైద్యశాల అంబులెన్స్ సేవలను పశువుల రైతులు విస్తృతంగా వినియోగించుకోవాలని జాన్ సాహెబ్, శ్రీహరి కోరారు. పశువులకు అత్యవసర వైద్యం అవసరమైనప్పుడు 1962 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని, అవసరమైన సమాచారం అందించి వైద్య సేవలు పొందాలని సూచించారు. పశువుల ఆరోగ్యం కాపాడటంతో పాటు రైతుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత సేవలు గ్రామీణ ప్రాంతాల రైతులకు ఎంతో మేలు చేస్తున్నాయని వారు తెలిపారు. "రైతు బాగుంటేనే పశుసంపద బాగుంటుంది.. పశు సంపద బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. అందుకే పశువులకు



సకాలంలో వైద్యం అందించడంలో 1962 సేవలను ప్రతి రైతు వినియోగించుకోవాలి" అని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇళ్లను ఆడబిడ్డల పేరుతో ఇస్తున్నాం..







**హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 31 :** అడిగిన వాళ్లందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం.. 15 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం..
మూడు కోట్ల నలభై ఎనిమిది లక్షల మందికి ఆరు కిలోల సన్న బియ్యం ఇస్తున్నాం..
మూడు కోట్ల నలభై ఎనిమిది లక్షల మందిలో బీఆర్ఎస్ వాళ్లు కూడా ఉన్నారు.. సన్నబియ్యం తింటూ విమర్శలు చేస్తున్నారు..
కేసీఆర్ ఏనాడైనా ఆలోచించాడా..?
7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నాం..
హైదరాబాద్‌లో పేదల కోసం లక్ష ఇందిరమ్మ ఇళ్లు కడుతున్నాం..
ప్రజా పాలన అంటే ఇది కదా..
1000 ఎకరాల్లో కేసీఆర్, 100 ఎకరాల్లో కేటీఆర్, జన్వాడలో 50 ఎకరాల్లో కవిత ఫామ్‌హౌస్ కట్టుకున్నారు..
పేదల ఆత్మగౌరవం అయిన రేషన్ కార్డు ఇవ్వాలని ఏనాడైనా ఆలోచించారా..?
సీఎం రిలీఫ్ ఫండ్ కింద 3,500 కోట్లు ఖర్చు పెట్టాం..
త్వరలోనే ఎల్‌బీ నగర్ టిమ్స్ ఆస్పత్రిని ప్రారంభించుకోబోతున్నాం..
ఉస్మానియా ఆస్పత్రి వరదల్లో మునిగిపోతే 2,000 కోట్లు పెట్టి కొత్త ఆస్పత్రి కట్టాలని ఆలోచన ఎందుకు చేయలేదు..?
మా ప్రభుత్వం 2,000 కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రిని నిర్మిస్తోంది..
మర్రి చెన్నారెడ్డి కాలి గోటికి కూడా సరిపోరు..
అల్వాల్ టిమ్స్ ఆస్పత్రికి మాజీ సీఎం అంజయ్య పేరు పెడతాం..
ఎల్‌బీ నగర్ టిమ్స్‌కు కొండా లక్ష్మణ్ పేరు పెడతాం..





వరంగల్ ఆస్పత్రికి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెడతాం..
మీ పేర్లు పెట్టాలి, పోతే మీ విగ్రహాలు పెట్టాలన్నదే మీ ఆలోచన..
సెక్రటేరియట్ ముందు రాజీవ్ విగ్రహం తీస్తామంటున్నారు.. ముట్టుకోండి చూస్తాం..
సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం పెట్టాలన్న ఆలోచన కూడా రాలేదు.. సెక్రటేరియట్ ముందు మేం పెట్టాం..
మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని నెక్లెస్ రోడ్డులో పెట్టాం..
ఇది మా పరిపాలన వైఫల్యమా..?
శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మను అనాథలా రోడ్డుమీద పడేస్తే మహిళా కమిషన్ సభ్యురాలిగా చేశాను..
వీరనారి చాకలి ఐలమ్మ పేరు మహిళా యూనివర్సిటీకి పెట్టాను..
చాకలి ఐలమ్మ మనవరాలిని మహిళా కమిషన్ సభ్యురాలిని చేశాను..
నాకు, మీకు పోలికనా..?
కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే కొడుకు, అల్లుడిని మంత్రినిచేశారు..
నేను పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిని మంత్రులు చేశాను..
నేను సీఎం అయితే వి. హనుమంతరావును ప్రభుత్వ సలహాదారుగా చేశాను.. అనిల్ యాదవ్‌ను ఎంపీ చేశాను..
ఎర్రబెల్లి దయాకర్‌ను మంత్రిని చేశావు..
నేను అడ్లూరి లక్ష్మణ్‌ను మంత్రి చేశాను..
కేసీఆర్ వెంకట్ రామిరెడ్డిని ఎమ్మెల్సీ చేస్తే, నేను అద్దంకి దయాకర్‌ను ఎమ్మెల్సీ చేశాను..
కేసీఆర్ తన కొడుకును వర్కింగ్ ప్రెసిడెంట్ చేస్తే, నేను బలహీన వర్గాల బిడ్డ మహేష్ గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిని చేశాను..
1000 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించాను..
1931లో బ్రిటిష్ వాళ్లు కులగణన చేస్తే, మళ్లీ 100 ఏళ్ల తర్వాత తెలంగాణలో బీసీ కులగణన చేసి మోదీకి సవాల్ విసిరాం..
గిగ్ వర్కర్ల కోసం పాలసీ తెచ్చాం..
స్పోర్ట్స్, ఐటీ, టూరిజం, ఎండోమెంట్ పాలసీ తీసుకువచ్చాం..
1000 రోజుల్లో కోటి ఇరవై నాలుగు లక్షల నలభై వేల జీతం కేసీఆర్ తీసుకున్నాడు..
ప్రభుత్వ ఉద్యోగి ఏడాది పాటు విధులకు రాకపోతే డిస్మిస్ చేస్తారు.. మరి కేసీఆర్‌ను ఏం చేయాలి..?



ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ భద్రత, వసతుల కోసం 21 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసింది..
1000 రోజుల్లో పేదలు, ఆడబిడ్డలు, విద్యార్థులు, రైతులు, దళితులు, ఆదివాసీల కోసం ఒక్క రోజైనా పనిచేశావా..?
మనమడు ఆస్పత్రికి వెళ్తే, బంధువులు ఎవరైనా చనిపోతే తప్ప బయటకు రాలేదు..
1000 రోజుల్లో ఒక్క గంటైనా సెలవు తీసుకోలేదు.. 1000 రోజుల్లో ఒక్కరోజైనా పనిచేశావా.. నీకు, నాకు పోలికనా..?
నందికి, పందికి ఉన్న తేడా ఉంది..
1000 రోజులు ప్రభుత్వ సొమ్ము మెక్కి గంట కూడా పనిచేయని కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని అన్ని చోట్ల నిరసనలు తెలపాలి..
పందికొక్కుల్లా తిని ఫామ్‌హౌస్ నుంచి బయటకు రారా..?
దేశంలో ఎవరైనా ప్రతిపక్ష నాయకుడు 1000 రోజులు బయటకు రాకుండా ఉన్నారా..?
ప్రధాన ప్రతిపక్షం వైఫల్యం చెందిన రాష్ట్రం తెలంగాణ..
తెలంగాణ భవన్‌లో రక్తదాన శిబిరం పెట్టి కార్యకర్తల రక్తాన్ని ప్రైవేట్ ఆస్పత్రులకు అమ్ముకున్న దుర్మార్గులు..
అగ్గిపెట్టెరావుకు ఆనాడు పది పైసల అగ్గిపెట్టె దొరకలేదు..
ఇరవై రెండు కోట్ల నాలుగు లక్షల నలభై వేల జీతం తీసుకున్న ప్రతిపక్ష నాయకుడు వెంటనే రాజీనామా చేయాలని నిరసనలు తెలపాలి..
6న ఇందిరా పార్క్‌లో నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలి..
7 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో వాళ్ల ఎదురుగానే అన్ని విషయాలు చెప్తా..
తెలంగాణకు న్యాయం చేయాలని అనుకుంటే, నమ్మకం ఉంటే అసెంబ్లీకి కేసీఆర్ రావాలి..
పదేళ్లలో కేసీఆర్ ఏం చేశాడో, 1000 రోజుల్లో నేను ఏం చేశానో అసెంబ్లీలో చర్చకు సిద్ధం..
ఏనాడూ పదవిని దుర్వినియోగం చేయలేదు.. చేయను..
తెలంగాణ ఉద్యమంలో నేను, నా ముసల్ది అని చెప్పిన కేసీఆర్ ఆ తర్వాత మొత్తం తన కుటుంబాన్ని దించాడు..
గుంపు మందలా జమై మంది సొమ్ము తిన్నారు..
రేపటి నుంచి ఆరు రోజుల పాటు ప్రతిపక్ష నాయకుడు రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో నిరసనలు తెలపాలి..

# తప్పకుండా. మీరు ఇచ్చిన సమాచారం ఆధారంగా నమస్తే తెలంగాణ శైలిలో

## అద్భుతమైన పదప్రయోగాలతో, కొంచెం పెద్దగా, ప్రతి అధికారి పేరు-పదవి వచ్చేలా, ఇంగ్లీష్ అక్షరాలు లేకుండా కథనాన్ని రూపొందించాను

- **పోలీసు సేవలకు ఘన సలాం.. ఐదుగురు అధికారులకు వీడ్కోలు**
- **సైబరాబాద్‌లో పదవీ విరమణ కార్యక్రమం.. సుదీర్ఘ సేవలను కొనియాడిన సీపీ డాక్టర్ ఎం. రమేష్**
- **కుటుంబ సభ్యుల సహకారమే పోలీసు విధులకు వెన్నుదన్ను.. సమాజ సేవలో కొనసాగాలని సూచన**

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా :** ప్రజా రక్షణే ధ్యేయంగా.. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ పోలీసు శాఖకు సుదీర్ఘకాలం సేవలందించిన ఐదుగురు పోలీసు అధికారులు సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో సీపీ కార్యాలయ ఆడిటోరియంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్నేళ్లుగా పోలీసు శాఖకు అందించిన సేవలను స్మరించుకుంటూ పదవీ విరమణ పొందిన అధికారులను సైబరాబాద్ పోలీసు కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఘనంగా సన్మానించారు. వారి సేవలను అభినందిస్తూ భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.

**ఐదుగురు అధికారులకు ఘన సత్కారం**

పదవీ విరమణ పొందిన వారిలో ఉప పరిశీలకుడు ఎం. రవీందర్ రెడ్డి – కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీసు స్టేషన్, ఉప పరిశీలకుడు పి. విజయ్ భాస్కర్ రెడ్డి – ప్రత్యేక విభాగం సైబరాబాద్, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఫరీద్ ఖాన్ – సైబరాబాద్ సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయం, సహాయ ఉప పరిశీలకుడు టి. కేశవులు – అత్తాపూర్, హోంగార్డు ఏబీ శర్మ – బాలానగర్ ట్రాఫిక్ ఉన్నారు. పోలీసు శాఖలో తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించిన వీరిని అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

**పోలీసు సేవకు ప్రత్యేక గౌరవం**

ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీసు కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ.. పోలీసు శాఖలో సుదీర్ఘకాలం సేవలందించిన అనంతరం పదవీ విరమణ పొందడం ఒక ముగింపు కాదని, జీవితంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టే సందర్భమని అన్నారు. విధి నిర్వహణలో అధికారులు ప్రదర్శించిన నిబద్ధత, క్రమశిక్షణ, అనుభవం పోలీసు శాఖకు ఎంతో విలువైన ఆస్తి అని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసు అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటూ తమ వ్యక్తిగత సౌకర్యాలను పక్కనపెట్టి విధులు నిర్వర్తిస్తారని అన్నారు. పండుగలు, వేడుకలు, ప్రత్యేక కార్యక్రమాలు, అత్యవసర పరిస్థితులు అనే తేడా లేకుండా ప్రజా రక్షణ కోసం పనిచేసే పోలీసుల సేవలు సమాజానికి ఎంతో కీలకమని తెలిపారు. ఇలాంటి బాధ్యతలను సంవత్సరాల తరబడి సమర్థవంతంగా నిర్వహించిన పదవీ విరమణ పొందుతున్న అధికారుల సేవలను అభినందించారు.

**కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిది**

పోలీసు అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించడంలో కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని సీపీ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. పోలీసు ఉద్యోగంలో ఉండే విధి ఒత్తిడి, నిరంతర పని వేళలు, అత్యవసర విధులు, పండుగలు, సెలవుల్లోనూ విధులు నిర్వహించాల్సిన పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు అందించిన సహకారం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఒక పోలీసు అధికారి వెనుక కుటుంబ సభ్యుల త్యాగం, సహకారం ఉంటుందని, వారి మద్దతు లేకుండా పోలీసు విధులను సమర్థవంతంగా నిర్వహించడం కష్టసాధ్యమని అన్నారు. పదవీ విరమణ పొందిన అధికారులు తమ కుటుంబ సభ్యులతో మరింత ఎక్కువ సమయం గడుపుతూ జీవితంలోని మధుర క్షణాలను ఆస్వాదించాలని సూచించారు.

**సమాజ సేవలో భాగస్వాములు కావాలి**

పదవీ విరమణ అనంతరం ఖాళీగా ఉండకుండా సాంస్కృతిక, సామాజిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సీపీ సూచించారు. పోలీసు శాఖలో పనిచేసిన అనుభవం సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, అవసరమైన సందర్భాల్లో ప్రజలకు మార్గనిర్దేశం చేస్తూ తమ అనుభవాన్ని పంచుకోవాలని కోరారు.



హైదరాబాద్ నగరం, సైబరాబాద్ ప్రాంత అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషించిందని డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. ఆ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములైన ప్రతి పోలీసు అధికారి గర్వపడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని కాపాడుతూ విధులు నిర్వహించడం పోలీసు శాఖకు లభించిన గొప్ప గౌరవమని తెలిపారు.

**పదవీ విరమణ ప్రయోజనాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలి**

ప్రభుత్వం నుంచి పదవీ విరమణ అనంతరం అందే ప్రయోజనాలు, ఆర్థిక వనరులను భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా వినియోగించుకోవాలని సీపీ సూచించారు. కుటుంబ భద్రత, ఆరోగ్యం, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆర్థిక ప్రణాళికతో ముందుకు సాగాలని అన్నారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం**

ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో పదవీ విరమణ పొందిన అధికారులు, వారి కుటుంబ సభ్యులు కూడా అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ఎం. రమేష్ సూచించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని, తెలియని సందేశాలు, లింకులను తెరవవద్దని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, గోప్య సంకేతాలు, ఒకసారి వినియోగించే సంకేతాలు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు. పోలీసు శాఖకు అవసరమైన సందర్భాల్లో పదవీ విరమణ పొందిన అధికారులు తమ సుదీర్ఘ అనుభవం, సూచనలు, సలహాలతో శాఖకు సహకరించాలని సీపీ కోరారు. పదవీ విరమణతో పోలీసు శాఖతో ఉన్న అనుబంధం ముగియదని, సేవాభావం ఎప్పటికీ కొనసాగాలని ఆకాంక్షించారు.

**సేవలకు గుర్తుగా సన్మానం**

అనంతరం పదవీ విరమణ పొందిన ఎం. రవీందర్ రెడ్డి, పి. విజయ్ భాస్కర్ రెడ్డి, ఫరీద్ ఖాన్, టి. కేశవులు, ఏబీ శర్మలను సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఘనంగా సన్మానించారు. వారి సుదీర్ఘ సేవలను గుర్తుచేసుకుంటూ జ్ఞాపికలు అందజేశారు. పదవీ విరమణ అనంతరం వారి జీవితం ప్రశాంతంగా, ఆనందంగా, ఆరోగ్యవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

**ఉన్నతాధికారుల హాజరు**

ఈ కార్యక్రమంలో పరిపాలన డీసీపీ అన్నపూర్ణ, ప్రత్యేక విభాగం డీసీపీ సుధీంద్ర, ప్రధాన కార్యాలయ డీసీపీ సంజీవ్, ప్రధాన కార్యాలయ అదనపు డీసీపీ షమీర్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పదవీ విరమణ పొందిన అధికారుల సేవలను కొనియాడుతూ వారికి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. పోలీసు శాఖలో సంవత్సరాల తరబడి విధులు నిర్వహించి ప్రజా భద్రతకు అంకితమైన ఎం. రవీందర్ రెడ్డి, పి. విజయ్ భాస్కర్ రెడ్డి, ఫరీద్ ఖాన్, టి. కేశవులు, ఏబీ శర్మలకు సహచర అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. వారి సేవలు సైబరాబాద్ పోలీసు శాఖ చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు టవర్స్‌తో నెరవేరిన సొంత ఇంటి కల



- **16 నియోజకవర్గాల్లో 7340 ఫ్లాట్ల కేటాయింపు**
- **నాలుగు రోజుల పాటు కొనసాగిన లాటరీ ప్రక్రియ**
- **పారదర్శకంగా,నిష్పాక్షపాతంగా ఎంపిక**

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 31 :** అవుటర్ రింగ్ రోడు పరిధిలో ఉన్న అల్పాదాయ వర్గాల సొంత ఇంటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ లో 7340 మంది కి ఇండ్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి అయ్యింది. నగరంలోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నాలుగు రోజుల పాటు నిర్వహించిన లాటరీ ప్రక్రియ సోమవారం నాడు ముగిసింది. రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆగస్టు 28 వ తేదీ నాడు లాటరీ ద్వారా ఇండ్ల కేటాయింపు ప్రక్రియను ప్రారంభించిన సంగతి తెలిసిందే. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో మినహాయించి మిగిలిన 15 నియోజకవర్గాల్లో 480 ఇండ్ల చొప్పున కేటాయించారు. కంటోన్మెంట్ పరిధిలో తొలివిడతలో 140 ఇండ్లను మాత్రమే నిర్మిస్తున్నందున ఆ సంఖ్యలోనే ఇండ్లను కేటాయించారు. ప్రతి నియోజకవర్గంలోనూ, ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న వారికే ఇండ్లు కేటాయించాలన్న ఉద్దేశ్యంతో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాల్లో పైలట్ ప్రాజెక్టులను చేపట్టి, హౌసింగ్ బోర్డు ద్వారా దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. ఇలా అందుబాటులో ఉన్న స్థలాల్లో ప్రతిపాదించిన మొత్తం 7340 ఇండ్లకు గాను, 60,720 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రాథమిక పరిశీలనలో అర్హులైన వారి పేర్లతో పూర్తి పారదర్శకంగా, నిష్పాక్షపాతంగా, బహిరంగంగా లాటరీ నిర్వహించి ఇండ్లను కేటాయించారు. ఆగస్టు 28 వ తేదీ నుంచి 31 వరకు ఆయా నియోజకవర్గాల్లోనే దరఖాస్తుదారులు, అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ జరిగింది. లాటరీ నిర్వహణ ప్రక్రియపై దరఖాస్తుదారుల్లో సంతృప్తి వ్యక్తం కాగా, లాటరీ ద్వారా ఇండ్లు పొందిన కుటుంబాల్లో పండుగ సీజన్ ను మరింత సంతోషాలను నింపింది. అవుటర్ రింగ్ రోడ్ పరిధిలో మొత్తం 25 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, 16 నియోజకవర్గాల్లో ఇండ్ల కేటాయింపు పూర్తి కాగా, 4 నియోజకవర్గాల్లో ప్రస్తుతం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. మిగిలిన నియోజకవర్గాలకు సంబంధించిన నోటిఫికేషన్ కూడా త్వరలోనే వెలువడనున్నది.






**ఆన్ లైన్‌లో వివరాలు....అభ్యంతరాల స్వీకరణ**

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో లాటరీ ద్వారా ఇండ్లు పొందిన వారి వివరాలన్నిటినీ లో ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వి.పి. గౌతం తెలిపారు. ఇలా ఎంపికైన ప్రజలు తమ అభ్యంతరాలను తెలియచేసే అవకాశం కల్పిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ అభ్యంతరాలను కూడా వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్‌లోనే సమర్పించవచ్చన్నారు. అలాగే, లాటరీలో ఎంపికైన దరఖాస్తు దారుల వివరాలను పరిశీలించడానికి అధికారుల బృందం క్షేత్ర స్థాయి పరిశీలనను చేపడుతుందని ఆయన వెల్లడించారు. పూర్తి పారదర్శకంగా, అర్హులైన వారికే ఇండ్లు లభించేలా చూడాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని ఆయన తెలిపారు. లాటరీలో ఇండ్లు వచ్చిన వారు క్షేత్ర స్థాయిలో తమ ఇండ్లకు వచ్చే అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

**త్వరలో మరిన్ని ప్రాజెక్టులు**

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ కోసం దరఖాస్తు చేసుకుని, లాటరీ ప్రక్రియలో ఇండ్లు రాని వారు ఏమాత్రం నిరుత్సాహం చెందవద్దని, త్వరలోనే మరిన్ని ప్రాజెక్టులను చేపడతామని, అందులో ఇండ్లు వచ్చే అవకాశం ఉందని బోర్డు వైస్ ఛైర్మన్ విపి గౌతం తెలిపారు. ఇలా అర్హులైన వారికి ఇండ్లను నిర్మించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆయన వివరించారు.

# నర్సు హత్యాచారం కేసులో నిందితుడి అరెస్ట్

- **సాంకేతిక ఆధారాలతో పహాడీషరీఫ్ పోలీసులు ఛేదించిన కేసు**
- **ఫిర్యాదు అందిన 30 గంటల్లోనే నిందితుడి అరెస్ట్.. శంషాబాద్ జోనల్ టాస్క్‌ఫోర్స్‌తో కలిసి దర్యాప్తు**
- **సీపీ వీసీ సజ్జనార్ పర్యవేక్షణలో దర్యాప్తు.. నిందితుడి నుంచి సెల్‌ఫోన్, దుస్తులు స్వాధీనం**

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన :** ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిన మహిళా నర్సు హత్యాచారం కేసును పహాడీషరీఫ్ పోలీసులు సాంకేతిక ఆధారాలు, ప్రత్యేక సమాచారంతో ఛేదించారు. ఫిర్యాదు అందిన కేవలం 30 గంటల్లోనే కేసులో నిందితుడిగా అనుమానిస్తున్న ఎండీ సనావుల్లాను అదుపులోకి తీసుకున్నారు. శంషాబాద్ జోనల్ టాస్క్‌ఫోర్స్ సహకారంతో పహాడీషరీఫ్ పోలీసులు చేపట్టిన వేగవంతమైన దర్యాప్తుతో ఈ కేసులో కీలక పురోగతి సాధించారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ కేసులో మృతురాలు 21 ఏళ్ల యువతి. మహేశ్వరం మండలం తుక్కుగూడలోని ప్రైమ్ కేర్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ అక్కడి వసతి గదుల్లో నివసిస్తోంది. ఆగస్టు 29న ఆమె గదిలో విగతజీవిగా కనిపించడంతో బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్‌లో నేర సంఖ్య 554/2026గా భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్లతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టంలోని సంబంధిత నిబంధనల కింద కేసు నమోదు చేశారు.

**ఉదయం నుంచి గది నుంచి బయటకు రాకపోవడంతో..**

పోలీసుల వివరాల ప్రకారం.. మృతురాలి కుటుంబం సుమారు ఏడాది క్రితం జీవనోపాధి కోసం మహేశ్వరం ప్రాంతానికి వచ్చింది. సుమారు ఏడు నెలల క్రితం మృతురాలు తన స్నేహితురాలు కాకా శారికతో కలిసి హైదరాబాద్‌కు వచ్చి తుక్కుగూడలోని ప్రైమ్ కేర్ ఆసుపత్రిలో నర్సులుగా పనిచేస్తూ అక్కడి వసతి గదుల్లో ఉంటున్నారు. ఆగస్టు 29న మధ్యాహ్నం సుమారు 2.30గంటల సమయం లో కాకా శారిక మృతురాలి బంధువుకు ఫోన్ చేసి ఉదయం నుంచి ఆమె గది నుంచి బయటకు రాలేదని, పలుమార్లు తలుపు తట్టినా స్పందించడం లేదని తెలిపింది. దీంతో కిటికీ ద్వారా గదిలోకి వెళ్లి చూడగా యువతి గాయాలతో మృతి చెంది కనిపించింది. సమాచారం అందుకున్న బంధువులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం అందిం చారు. గుర్తుతెలియని వ్యక్తి దాడి చేసి హత్య చేసి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారు.

**సాంకేతిక ఆధారాలతో నిందితుడి గుర్తింపు**

ఫిర్యాదు అందిన వెంటనే పహాడీషరీఫ్ పోలీసులు కేసు దర్యాప్తును వేగవంతం చేశారు. సంఘటనా స్థలంలో లభించిన ఆధారాలతో పాటు సాంకేతిక సమాచారాన్ని విశ్లేషిస్తూ నిందితుడి కదలికలను గుర్తించే పనిలో పడ్డారు. ప్రత్యేక బృందాలు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టాయి. దర్యాప్తులో లభించిన సాంకేతిక ఆధారాలు, ప్రత్యేక సమాచారం ఆధారంగా ఎండీ సనావుల్లాపై పోలీసులు దృష్టి సారించారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిపారు. కేసులో మరిన్ని శాస్త్రీయ, సాంకేతిక, ఇతర ఆధారాలను సేకరించి విశ్లేషిస్తున్నామని పోలీసులు వెల్లడించారు.

**బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్న నిందితుడు**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎండీ సనావుల్లా, మహమ్మద్ కమ్రుద్దీన్ కుమారుడు, వయస్సు 34 సంవత్సరాలు. వృత్తిరీత్యా బైక్ మెకానిక్. తుక్కుగూడ గ్రామంలోని శ్రీ భాగ్యలక్ష్మి బైక్ మెకానిక్ షాప్‌లో పనిచేస్తూ అక్కడే నివాసం ఉంటున్నాడు. ఇతని స్వస్థలం బీహార్ రాష్ట్రంలోని బేగుసరాయ్ జిల్లా బచ్వారా ప్రాంతం రుదౌలీ. సనావుల్లా 2023లో హైదరాబాద్‌కు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఉప్పల్‌లోని ఆనంద్ గౌడ్ మెకానిక్ షాప్‌లో బైక్ మెకానిక్ పని నేర్చుకున్నాడు. సుమారు రెండు నెలల క్రితం తుక్కుగూడకు వచ్చి ఆనంద్ గౌడ్‌కు చెందిన శ్రీ భాగ్యలక్ష్మి బైక్ మెకానిక్ షాప్‌లో పనిచేయడం ప్రారంభించినట్లు వెల్లడించారు.

**మృతురాలి కదలికలపై నిఘా పెట్టినట్లు..**

పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం.. నిందితుడు మృతురాలిని కొంతకాలంగా గమనిస్తున్నట్లు గుర్తించారు. మెకానిక్ షాప్ వెనుక వైపు ఉన్న కిటికీ నుంచి ఆమెను గమనిస్తూ, ఆమె ఎక్కడ పనిచేస్తోంది, ఎక్కడ నివసిస్తోంది అనే విషయాలను తెలుసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలోనే మృతురాలిపై దాడికి పథకం రూపొందించినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు పేర్కొన్నారు. ఆగస్టు 28, 29 మధ్య అర్ధరాత్రి సమయంలో కిటికీ ద్వారా ఆమె గదిలోకి ప్రవేశించి దాడికి పాల్పడినట్లు తెలిపారు. యువతి ప్రతిఘటించడంతో ఆమెపై దాడి చేసి, అనంతరం లైంగిక దాడికి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలినట్లు వెల్లడించారు. కేసుకు సంబంధించిన ప్రతి ఆధారాన్ని శాస్త్రీయంగా పరిశీలిస్తున్నామని, దర్యాప్తు పూర్తయిన తర్వాత చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

**నిందితుడి నుంచి వస్తువుల స్వాధీనం**

కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు నిందితుడి నుంచి ఒక శాంసంగ్ సెల్‌ఫోన్, నిందితుడి దుస్తులను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువులను శాస్త్రీయ పరీక్షల కోసం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కేసులో లభించిన అన్ని ఆధారాలను సమగ్రంగా విశ్లేషించి న్యాయస్థానంలో సమర్పించనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

**30 గంటల్లోనే అరెస్ట్**

మహిళా నర్సు హత్యాచారం ఘటనపై ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు ప్రత్యేక దర్యాప్తు బృందాలను రంగంలోకి దించారు. సాంకేతిక ఆధారాలు, క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారం ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకెళ్లారు. ఫిర్యాదు అందిన 30 గంటల్లోనే నిందితుడిని పట్టుకోవడం ద్వారా పహాడీషరీఫ్ పోలీసులు వేగంగా స్పందించినట్లు అధికారులు తెలిపారు.

**మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం**

మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని అధికారులు తెలిపారు. మహిళలు, యువతుల భద్రతకు ముప్పు కలిగించే ఘటనలను తీవ్రంగా పరిగణిస్తూ నేరస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు కూడా అనుమానాస్పద వ్యక్తులు, కదలికలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. “నేరం ఎంత తీవ్రమైనదైనా.. ఆధారాలు ఎంత సంక్లిష్టంగా ఉన్నా.. శాస్త్రీయ దర్యాప్తు, సాంకేతిక పరిజ్ఞానం, సమన్వయంతో నేరస్తుడిని చట్టం ముందు నిలబెట్టడమే పోలీసుల లక్ష్యం. మహిళల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. నేరానికి పాల్పడిన వ్యక్తి చట్టం నుంచి తప్పించుకోలేడు” అని పోలీసు అధికారులు స్పష్టం చేశారు.

**ఉన్నతాధికారుల పర్యవేక్షణలో దర్యాప్తు**

హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ పర్యవేక్షణలో, శంషాబాద్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బి. రాజేష్, ఆర్‌జీఐఏ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వి. శ్రీకాంత్ గౌడ్ దిశానిర్దేశంలో దర్యాప్తు కొనసాగింది. పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. లక్ష్మీనారాయణ రెడ్డి తన బృందంతో పాటు శంషాబాద్ జోనల్ టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసులో మిగిలిన ఆధారాలను సేకరించి, శాస్త్రీయంగా విశ్లేషిస్తూ దర్యాప్తును కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నేరస్తులకు చట్టమే తుది గమ్యం.. బాధితులకు న్యాయం చేయడమే పోలీసుల బాధ్యత అనే నిబద్ధతతో పహాడీషరీఫ్ పోలీసులు ఈ కేసు దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

# శంకర్‌పల్లిలో జిల్లా క్రికెట్ ఎంపికలకు 34 మంది విద్యార్థులు



- **పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అండర్-17, అండర్-14 జోన్ స్థాయి ఎంపికలు**

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి, శంకర్‌పల్లి, ఆగస్టు 31, చేవెళ్ల నియోజకవర్గం:** పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అండర్-17, అండర్-14 విద్యార్థుల జోన్ స్థాయి క్రికెట్ ఎంపిక పోటీలు శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సింగపూర్ వార్డులో ఉన్న బీపీఆర్ క్రికెట్ మైదానంలో ఆదివారం నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలకు సుమారు 300 మంది విద్యార్థులు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించగా అందులో 34 మంది విద్యార్థులు జిల్లా స్థాయి క్రికెట్ ఎంపికలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను తదుపరి జిల్లా స్థాయి పోటీలకు పంపించనున్నట్లు జోనల్ కార్యదర్శి అరుంధతి తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మండల విద్యాధికారి రవీందర్‌రావు, క్రికెట్ మైదానం దాత పాపిరెడ్డి, అన్నదాత రాజేష్‌లకు జోనల్ కార్యదర్శి అరుంధతి కృతజ్ఞతలు తెలిపారు. వివిధ పాఠశాలలకు చెందిన క్రీడా ఉపాధ్యాయులు, శారీరక విద్యా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బీడీలు బసవరాజు, మల్లేష్, ప్రవీణ్, ప్రభాకర్‌తో పాటు మహారాజుపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్న కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# చేవెళ్ల జోన్ అండర్-14 క్రికెట్ జట్టుకు రేవతి పాఠశాల విద్యార్థి ఎంపిక

- **బ్యాటింగ్ ప్రతిభతో సత్తా చాటిన ఎండీ. అసద్.. జిల్లా స్థాయి పోటీలకు సిద్ధం**

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి, శంకర్‌పల్లి, ఆగస్టు 31, చేవెళ్ల నియోజకవర్గం:** శంకర్‌పల్లిలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన చేవెళ్ల జోన్ అండర్-14 క్రికెట్ ఎంపిక పోటీల్లో శంకర్‌పల్లి రేవతి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎండీ. అసద్ తన బ్యాటింగ్ ప్రతిభతో చేవెళ్ల జోన్ క్రికెట్ జట్టుకు ఎంపికయ్యారు. ఈ ఎంపిక విషయాన్ని క్రీడల ఇన్‌చార్జి అరుంధతి ప్రకటించారు. ఈ పోటీల్లో శంకర్‌పల్లి, చేవెళ్ల మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఎంపికైన చేవెళ్ల జోన్ జట్టు త్వరలో నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొననుంది. అసద్ శంకర్‌పల్లి ప్రెస్‌క్లబ్ కార్యదర్శి ఎండీ. జీలాని పాషా కుమారుడు. ఈ సందర్భంగా అసద్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరింతగా రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావడమే తన లక్ష్యమని తెలిపారు. అసద్ ఎంపికపై టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎండీ. సలీమ్ పాషా, రాష్ట్ర హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ తదితరులు అభినందనలు తెలిపారు.



# నిలయంలో ఆలయం!

భారతదేశం వేల ఏళ్ల చరిత్ర కలిగిన ఆలయాలకు ఆలవాలం. వాటిని చూస్తేనే అనిర్వచనీయ ఆధ్యాత్మికానుభూతికి గురవుతారు చాలామంది. అలాంటి కోవెలలకు అధికారిక చిహ్నాలుగా కనిపిస్తాయి రాజ గోపురాలు. ఇప్పుడు ఆ గోపుర నమూనాలు ఇంటీరియర్‌లో భాగంగా మారుతున్నాయి. పండుగలు వరుసకట్టే వేళ వీటితో ఇల్లు మరింత శోభాయమానంగా కనిపిస్తుంది. ప్రపంచ పటాలు పరిశీలించండి ఇంట్లో ఒక్కో గదికీ ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. వంటిల్లు, పడకగది, దేవుడిల్లు... ఇలా ఒక్కో దాన్నీ ఒక్కోలా వినియోగిస్తాం. ఆయా చోట్లకు సంబంధించిన అలంకరణలూ ఎంచుకుంటాం.

# హైదరాబాద్.. దేశానికి గ్లోబల్ నాలెడ్జ్ హబ్!

- ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థలతో తెలంగాణ కీలక ఒప్పందాలు
- రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 'తెలంగాణ రైజింగ్'కు మరో ముందడుగు



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 31 :** హైదరాబాద్‌ను దేశంలోనే అతి పెద్ద గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేసింది. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలను హైదరాబాద్‌కు తీసుకురావాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం బ్రిటన్, అమెరికాలో పర్యటించింది. ఆగస్టు 19 నుంచి 29 వరకు జరిగిన ఈ పర్యటనలో పలు ప్రముఖ విశ్వవిద్యాలయాలతో కీలక చర్చలు జరిగాయి. పలు ఒప్పందాలు, అవగాహన ఒప్పందాలు, లెటర్ ఆఫ్ ఇంటెంట్‌లు సైతం కుదిరాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు, డాక్టర్ ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్ వైస్ ఛైర్‌పర్సన్ శాంతకుమారి, ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్–ఆఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు, సీఎంఓ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్. శ్రీధర్ తదితర ఉన్నతస్థాయి అధికారులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

**హైదరాబాద్‌కు ప్రపంచస్థాయి వర్సిటీలు**

సాఫ్ట్‌వేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, తయారీ రంగాల్లో ఇప్పటికే హైదరాబాద్ కీలక కేంద్రంగా ఉంది. రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లోనూ నగరం వేగంగా ఎదుగుతోంది. ఈ బలాన్ని మరింత పెంచేలా ప్రపంచంలోని



ప్రముఖ విద్యాసంస్థలను హైదరాబాద్‌కు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమెరికాలోని ప్రముఖ నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ, ఇంగ్లండ్‌లోని 17 స్వతంత్ర విద్యాసంస్థల సమాఖ్య అయిన యూనివర్సిటీ ఆఫ్ లండన్... భారత్‌లో తమ తొలి ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నాయి. నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ భారత్ ఫ్యూచర్ సిటీలో ఆఫ్‌షోర్ క్యాంపస్ ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించడం గమనార్హం. యూనివర్సిటీ ఆఫ్ లండన్ కూడా త్వరలో హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటు చేయనుంది.

**ఎల్‌ఎస్‌ఈ, ఎస్‌ఓఏఎస్‌లతో చర్చలు**

ప్రపంచ ప్రఖ్యాత లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ (LSE), స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ (SOAS) ప్రతినిధులతో తెలంగాణ బృందం విస్తృతంగా చర్చలు జరిపింది. హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ విద్యా కేంద్రాలు ఏర్పాటు చేయడం, పరిశ్రమలతో విద్యాసంస్థల అనుసంధానం పెంచడం, బోధనా పద్ధతులను మెరుగుపరచడం, కొత్త తరహా తరగతి గది విధానాలను తీసుకురావడం వంటి అంశాలపై చర్చలు జరిగాయి. ఈ సంస్థలు తమ బృందాలను హైదరాబాద్‌కు పంపించి ఇక్కడ విద్యా కేంద్రాల ఏర్పాటు అవకాశాలను పరిశీలించేందుకు అంగీకరించాయి. తమ అధ్యాపకులు హైదరాబాద్‌లో ఉండి విద్యా కార్యక్రమాలు నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలించనున్నాయి.

**హైదరాబాద్‌లో హార్వర్డ్ కోర్సులు**

ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ కూడా హైదరాబాద్‌లో స్వల్పకాలిక ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులు నిర్వహించేందుకు అంగీకరించింది. ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రభుత్వ రంగ సంస్థల అధికారులు, కార్పొరేట్ సంస్థల సీనియర్ అధికారుల కోసం ఈ కోర్సులను డాక్టర్ ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహించనున్నారు. తెలంగాణ రైజింగ్ బృందం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (MIT), లండన్ బిజినెస్ స్కూల్, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ, ఇంపీరియల్ కాలేజ్ లండన్ ప్రతినిధులు, ఉన్నతాధికారులు, సీనియర్ అధ్యాపకులతో చర్చలు జరిపింది. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీతో రాష్ట్రంలో సంయుక్త పరిశోధనా కేంద్రాలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరిగాయి.

**ప్రత్యేక టాస్క్‌ఫోర్స్**

బ్రిటన్, అమెరికా పర్యటన ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో సమావేశమై పర్యటనలో జరిగిన చర్చలు, సాధించిన పురోగతిని సమీక్షించారు. ప్రపంచస్థాయి నాలెడ్జ్ హబ్ ఏర్పాటును వేగంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, కాలేజీలు, పాఠశాలలను హైదరాబాద్‌కు తీసుకురావాలని సూచించారు. అవసరమైన చోట ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేయడంతో పాటు.. ప్రపంచస్థాయి విద్యాసంస్థల సర్టిఫికెట్ కోర్సులు, ప్రత్యేక కోర్సులు హైదరాబాద్‌లోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

**'రూ.3 ట్రిలియన్ లక్ష్యానికి పెద్ద బలం'**

"2047 నాటికి తెలంగాణను త్రి–ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న మా లక్ష్యానికి ఈ పర్యటన పెద్ద బలం ఇచ్చింది. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న మధ్యంతర లక్ష్యానికీ ఇది ఉపయోగపడుతుంది. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలతో ఒప్పందాలు, అవగాహన ఒప్పందాలు, లెటర్ ఆఫ్ ఇంటెంట్‌లు కుదరడం చాలా సంతోషంగా, గర్వంగా ఉంది. తెలంగాణ యువత, పిల్లలకే కాకుండా దేశంలోని విద్యార్థులకు కూడా ప్రపంచస్థాయి విద్య అందేలా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌కు నేనే నాయకత్వం వహిస్తాను" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థల్లో చదివి యువత ప్రపంచస్థాయిలో మంచి నిపుణులుగా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాన్ని సాధించడంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

**అమెరికాలోనూ కీలక ఒప్పందాలు**

అమెరికా పర్యటనలో తెలంగాణ బృందం నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ, వర్జీనియా టెక్ యూనివర్సిటీ ప్రతినిధులతో సమావేశమైంది. ఈ చర్చల అనంతరం పలు కీలక ఒప్పందాలు పూర్తయ్యాయి. భవిష్యత్తులో మరిన్ని ఒప్పందాలు కుదిరే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వర్జీనియా టెక్ తెలంగాణలో పరిశ్రమలకు అవసరమైన, భవిష్యత్తు ఉద్యోగాలకు ఉపయోగపడే విద్యా విధానాలను తీసుకురావడంపై సహకరించనుంది.

**విద్య.. నైపుణ్యాలు.. క్రీడలకు ప్రాధాన్యం**

విద్యాశాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. పిల్లలు, యువతకు విద్య, నైపుణ్యాలు, క్రీడలను తన ప్రధాన ప్రాధాన్యాల్లో ఒకటిగా పెట్టుకున్నారు. నర్సరీ నుంచి కేజీ, ప్రాథమిక, హైస్కూల్ వరకు విద్యా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు నైపుణ్య శిక్షణ, క్రీడా విద్యను కూడా బలోపేతం చేస్తున్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, పాలిటెక్నిక్ కాలేజీల్లో భారీగా మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చుతున్నారు.

**'మరిన్ని కంపెనీలు వచ్చే అవకాశం'**

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్ ఇప్పటికే నాలెడ్జ్ ఎకానమీలో మంచి స్థానం సంపాదించిందన్నారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, పరిశోధన, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లలో హైదరాబాద్ ముందుందని చెప్పారు. టెక్నాలజీ, ఇంజినీరింగ్ కాలేజీలు, బిజినెస్ స్కూళ్లు, మెడికల్ కాలేజీలు, యూనివర్సిటీల నుంచి మంచి విద్య పొందిన మానవ వనరులే హైదరాబాద్ అభివృద్ధికి ప్రధాన బలమన్నారు. హైదరాబాద్‌లో గ్లోబల్ నాలెడ్జ్ హబ్ ఏర్పాటైతే మరిన్ని గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు, కంపెనీలు తెలంగాణకు వచ్చే అవకాశం ఉందన్నారు. స్కిల్స్ యూనివర్సిటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, పాలిటెక్నిక్ కాలేజీల ద్వారా నైపుణ్యం కలిగిన బ్లూ కాలర్ ఉద్యోగులను తయారు చేస్తామని చెప్పారు. దీనివల్ల రాష్ట్రంలో తయారీ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

**నవంబర్ నుంచే కోర్సులు**

డాక్టర్ ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్ వైస్ ఛైర్‌పర్సన్ శాంతకుమారి మాట్లాడుతూ.. ప్రపంచస్థాయి విద్యాసంస్థల స్వల్పకాలిక కోర్సులు, ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌లను హైదరాబాద్‌లో ప్రారంభిస్తామని తెలిపారు. ప్రపంచస్థాయి విద్యను అందించేందుకు ఇన్‌స్టిట్యూట్‌లోని తరగతి గదులను ఆధునీకరిస్తున్నామని చెప్పారు. నవంబర్ నుంచే హైదరాబాద్‌లోని ప్రజలు, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు ప్రపంచంలోని ప్రముఖ విద్యాసంస్థలు నిర్వహించే విద్యా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు.

**భారత్ ఫ్యూచర్ సిటీలోనూ నాలెడ్జ్ హబ్**

ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్–ఆఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. డాక్టర్ ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో వివిధ సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో భారత్ ఫ్యూచర్ సిటీలోనూ గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌కు అవసరమైన సదుపాయాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు.

**ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్‌లో ప్రత్యేక కార్యక్రమం**

డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రపంచస్థాయి విద్యాసంస్థల కోసం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రపంచ విద్యాసంస్థలు, క్రీడా సదుపాయాలు రాష్ట్ర అభివృద్ధిపై చూపే ప్రభావంపై ప్రత్యేక ట్రాక్ ఏర్పాటు చేయాలని సూచించారు.

**కొత్త తెలంగాణకు కొత్త గుర్తింపు**

హైదరాబాద్ ఇప్పటికే ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, పరిశ్రమల రంగాల్లో ప్రపంచస్థాయి గుర్తింపు పొందింది. ఇప్పుడు విద్య, పరిశోధన, నైపుణ్యాల రంగాల్లోనూ అదే స్థాయి గుర్తింపు తీసుకురావాలన్నది రేవంత్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యం. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలు హైదరాబాద్‌లో అడుగుపెడితే తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి విద్య, నైపుణ్యాలు అందుబాటులోకి వస్తాయి. అదే సమయంలో కొత్త పెట్టుబడులు, కొత్త కంపెనీలు, కొత్త ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉంటుంది. మూడు ట్రిలియన్ తెలంగాణ రైజింగ్ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని.. విద్య, నైపుణ్యం, పరిశోధన, పరిశ్రమలను కలిపి ముందుకు తీసుకెళ్లే రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ప్రయత్నం తెలంగాణ భవిష్యత్తుకు కొత్త బాట వేస్తోంది.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలి

## పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేయాలి





- ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి,
- అధికారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలు,

**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** కొల్లాపూర్ నియోజకవర్గంలోని వీపనగండ్ల మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు, వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల అధికారులతో మాట్లాడి పనుల పురోగతి, పెండింగ్ సమస్యలు, ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. వీపనగండ్ల మండలానికి 375 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించగా ఇప్పటివరకు 321 మంది లబ్ధిదారులను గుర్తించారని, ఇంకా 54 మంది లబ్ధిదారుల ఎంపిక పెండింగ్‌లో ఉందని అధికారులు మంత్రికి వివరించారు. మొదటి విడత లబ్ధిదారుల ఎంపికే ఇంకా పూర్తికాకపోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల వారీగా ఇందిరమ్మ కమిటీ సమావేశాలు నిర్వహించి, రెండు మూడు రోజుల్లోగా పెండింగ్ లో ఉన్న 54 మంది లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపిక అనంతరం గెజిటెడ్ అధికారుల వెరిఫికేషన్, శాంక్షన్ ప్రక్రియను కూడా ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలన్నారు. మొదటి విడతలో లబ్ధిదారులను గుర్తించి శాంక్షన్ చేయకుండా ఇళ్లను పెండింగ్‌లో ఉంచినట్లయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పొరపాటుగా ఎల్3 జాబితాలో నమోదైన అర్హులైన లబ్ధిదారులను పంచాయతీ కార్యదర్శులు గుర్తించి సంబంధిత ఎంపీడీవోలకు వివరాలు అందించాలని మంత్రి సూచించారు. హౌసింగ్ లాగిన్‌లోని ఎల్3 నుంచి ఎల్1 వీసీబ్రీవ ద్వారా అర్హులైన వారి ప్రతిపాదనలను వారం రోజుల్లోగా జిల్లా కలెక్టర్‌కు పంపాలని ఆదేశించారు. జిల్లాస్థాయిలో పరిష్కరించగల అంశాలను అక్కడే పరిష్కరించాలని సూచించారు. గెజిటెడ్ అధికారులు తమ శాఖకు సంబంధించిన విధి కాదనే కారణంతో వెరిఫికేషన్‌ను వాయిదా వేయరాదన్నారు. నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు అందించే కార్యక్రమంలో మానవతా దృక్పథంతో పనిచేసి, వెరిఫికేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం గ్రామీణాభివృద్ధి, సాగునీటి పారుదల, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, హౌసింగ్, పంచాయతీ రాజ్ – గ్రామీణాభివృద్ధి, టీజీఎస్ఆర్టీసీ,, ఐసీడీఎస్, దేవాదాయ, భూసేకరణ, రెవెన్యూ శాఖల పరిధిలోని అంశాలపై మంత్రి సమీక్షించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్, సాగునీరు, రహదారులు, తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యత, వేగం పాటించాలని మంత్రి ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

# ముఖ్యమంత్రి చేతుల మీదుగా

## మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ లోగో ఆవిష్కరణ



**ఉప్పల్,ఆగస్టు. 31(భవిష్యత్ ప్రజా పాలనా):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారిక లోగోను అంబర్‌పేట్ స్టేడియంలో ఆవిష్కరించారు. నూతనంగా ఏర్పాటైన

MMC MALKAJGIRI MUNICIPAL CORPORATION

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌కు ఈ లోగో ప్రత్యేక గుర్తింపుగా, ఆకర్షణీయమైన ప్రతీకగా నిలవనుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పట్టణ పరిపాలనా పునర్వ్యవస్థీకరణలో భాగంగా 654 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయబడింది. మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్‌బీ నగర్ అనే 3 జోన్లు, 14 సర్కిళ్లు, 74 వార్డులతో విస్తరించి ఉన్న ఈ కార్పొరేషన్ నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనుంది. 2026 ఫిబ్రవరిలో టి. వినయ్ కృష్ణా రెడ్డి, కమిషనర్‌గా నియమిస్తూ నూతన మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలనా వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రజలకు మెరుగైన పౌర సేవలు, ఆధునిక మౌలిక వసతులు, సమర్థవంతమైన పట్టణ పరిపాలన అందించడమే లక్ష్యంగా కార్పొరేషన్ ముందుకు సాగుతోంది. మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్‌బీ నగర్ జోన్ల పరిధిలోని 14 సర్కిళ్లు 74 వార్డుల్లో పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ, పచ్చదనం, పట్టణ ప్రణాళిక, మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై సమగ్రంగా దృష్టి సారిస్తున్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ లోగో కార్పొరేషన్ యొక్క ప్రత్యేకత, పట్టణ అభివృద్ధి, ప్రజా సేవలు మరియు భవిష్యత్ దిశను ప్రతిబింబించేలా రూపొందించబడింది. నూతన కార్పొరేషన్‌కు ప్రత్యేకమైన గుర్తింపును తీసుకురావడంతో పాటు,ఎంఎంసి అధికారిక ప్రతీకగా ఈ లోగో నిలవనుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అంబర్‌పేట్ స్టేడియంలో లోగో ఆవిష్కరణ జరగడం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలనా చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచిందని అధికారులు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో, అధికారుల సమన్వయంతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌ను ఆధునిక, పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన మరియు మెరుగైన మౌలిక వసతులు కలిగిన కార్పొరేషన్‌గా అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# హైదరాబాద్‌ను దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన

## 'గ్లోబల్ నాలెడ్జ్ హబ్'గా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 31 :** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఇటీవల బ్రిటన్, అమెరికా దేశాల్లో చేపట్టిన సుదీర్ఘ పర్యటన విజయవంతమైంది. ఈ విదేశీ పర్యటనలో సాధించిన చారిత్రాత్మక పురోగతి, ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థలతో కుదిరిన కీలక ఒప్పందాలు, అవగాహనా ఒప్పందాలు లెటర్ ఆఫ్ ఇంటెంట్ ల సమగ్ర వివరాలతో కూడిన ప్రత్యేక నివేదికను ప్రభుత్వం నియమించిన ఉన్నత స్థాయి కమిటీ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసింది. ఐటీ, పరిశ్రమలు, ఫార్మా, లైఫ్ సైన్సెస్, పరిశోధన, డిఫెన్స్ రంగాల్లో ఇప్పటికే ప్రపంచ పటంలో ప్రత్యేక ముద్ర వేసిన హైదరాబాద్ నగరాన్ని, ఇప్పుడు అంతర్జాతీయ విద్యా, నైపుణ్య రంగానికి ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కమిటీ తన నివేదికలో స్పష్టం చేసింది. కమిటీ నివేదిక ప్రకారం అమెరికాలోని అత్యుత్తమ 'నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ'తో పాటు బ్రిటన్‌లోని 17 స్వతంత్ర విద్యాసంస్థల సమాఖ్య అయిన 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' భారత్‌లోనే తమ తొలి ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు స్పష్టమైన అంగీకారం తెలిపాయి. ముఖ్యంగా నార్త్ ఈస్టర్న్ వర్సిటీ తమ క్యాంపస్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో ఏర్పాటు చేసే అవకాశాలను ముమ్మరంగా పరిశీలిస్తోంది. దీనికితోడు ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచే 'హార్వర్డ్ యూనివర్సిటీ' హైదరాబాద్‌లోని డాక్టర్ ఇన్‌స్టిట్యూట్ వేదికగా ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేట్ రంగ ప్రతినిధుల కోసం ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులను నిర్వహించేందుకు పచ్చజెండా ఊపింది. ఈ అంతర్జాతీయ కోర్సులు రాబోయే నవంబర్ నెల నుంచే నగరంలో ప్రత్యక్షంగా ప్రారంభం కానున్నాయి. ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ ప్రతినిధి బృందం లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ , ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లండన్ బిజినెస్ స్కూల్, వర్జీనియా టెక్, ఇంపీరియల్ కాలేజ్ లండన్ వంటి దిగ్గజ విద్యాసంస్థల అధిపతులతో విస్తృత స్థాయి చర్చలు జరిపింది. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీతో సంయుక్త పరిశోధనా కేంద్రాలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల ఏర్పాటుపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సంస్థల నిపుణుల బృందాలు త్వరలోనే హైదరాబాద్‌లో పర్యటించి ప్రత్యక్షంగా ఇక్కడి వసతులను పరిశీలించనున్నాయి. నర్సరీ నుంచి ఉన్నత విద్య వరకు, అలాగే ఐటీఐలు, పాలిటెక్నిక్ కాలేజీలు, స్కిల్స్ యూనివర్సిటీల ద్వారా యువతలో నైపుణ్యాలను పెంపొందించడం, తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి వాటి ద్వారా విద్యా వ్యవస్థను సమూలంగా మార్చడమే ప్రభుత్వ ఉద్దేశమని నివేదిక స్పష్టం చేసింది. కమిటీ నివేదికను స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న లక్ష్యానికి ఈ విదేశీ పర్యటన, అంతర్జాతీయ వర్సిటీల భాగస్వామ్యం ఊపిరి పోసిందని హర్షం వ్యక్తం చేశారు. మన రాష్ట్ర విద్యార్థులకు, యువతకు



హైదరాబాద్‌లోనే ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన విద్య, నైపుణ్యాలు అందేలా రూపుదిద్దుకుంటున్న ప్రత్యేక 'టాస్క్‌ఫోర్స్'కు తానే స్వయంగా నాయకత్వం వహిస్తానని సీఎం ప్రకటిస్తూ, అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ హైదరాబాద్‌లో అంతర్జాతీయ విద్యా కేంద్రం (గ్లోబల్ నాలెడ్జ్ హబ్) ఏర్పాటైతే మరిన్ని ప్రపంచ స్థాయి మల్టీనేషనల్ కంపెనీలు, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు తెలంగాణకు తరలివస్తాయని వెల్లడించారు. దీనివల్ల మన యువతకు విస్తృత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు తయారీ, పరిశోధన రంగాలు వేగంగా వృద్ధి చెందుతాయని తెలిపారు. డాక్టర్ ఇన్‌స్టిట్యూట్ వైస్ ఛైర్‌పర్సన్ శాంతకుమారి, సీఎం సలహాదారు కె. రామకృష్ణరావు ఈ నాలెడ్జ్ హబ్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు వేగవంతం చేశామని వివరించారు. రాబోయే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'లో ప్రపంచ విద్యాసంస్థల భాగస్వామ్యం, క్రీడా రంగా అభివృద్ధిపై ప్రత్యేక కార్యక్రమాన్ని (ట్రాక్) నిర్వహించనున్నట్లు ఉన్నత స్థాయి అధికారులు తెలిపారు.

మంగళవారం, సెప్టెంబర్ 01, 2026

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



# ప్రజా సమస్యలపై ఎంజీఆర్ సమరం!





● చెత్తాచెదారం.. చీకట్లు.. అధ్వాన రహదారులు.. అధికారులపై ఒత్తిడి

**ఖైరతాబాద్:** ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని.. వాటి పరిష్కారానికి అధికారులను కదిలించడమే లక్ష్యంగా ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి (ఎంజీఆర్) చేపట్టిన 'సమస్యలపై సమరం' కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం ఎర్రమంజిల్ డివిజన్ ద్వారకాపురి కాలనీలో బీఆర్ఎస్ యువ నాయకుడు నిశాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. కాలనీలో పర్యటించిన ఎంజీఆర్ స్థానికులతో మాట్లాడి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. కాలనీలో పేరుకుపోయిన చెత్తాచెదారం, పారిశుద్ధ్య లోపాలు, పనిచేయని వీధి దీపాలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే జీహెచ్ఎంసీ ఎస్ఎఫ్ఏ రంగారెడ్డితో మాట్లాడి పారిశుద్ధ్య పనులను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. స్పందించిన అధికారులు మరుసటి రోజు ఉదయం వరకు శుభ్రత పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

**ప్రమాదం పొంచి ఉంది!**

నాగార్జున సర్కిల్ సమీపంలోని పూల దుకాణాల వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు, తెరిచి ఉన్న విద్యుత్ పెట్టెను ఎంజీఆర్ పరిశీలించారు. ప్రజలకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున సమస్యను వెంటనే పరిష్కరించాలని బంజారాహిల్స్ విద్యుత్ విభాగం సహాయ ఇంజినీర్‌తో మాట్లాడారు.

**రహదారి సమస్యకు తక్షణ పరిష్కారం**

ద్వారకాపురి కాలనీలో అధ్వానంగా ఉన్న రహదారి సమస్యపై జీహెచ్ఎంసీ సహాయ ఇంజినీర్ భరత్‌తో మాట్లాడి వెంటనే రహదారి పనులు ప్రారంభించాలని కోరారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించి ఒకటి, రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా.. వాటిని వెంటనే పరిష్కరించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఎంజీఆర్ స్పష్టం చేశారు. ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలను తెలుసుకుని.. అధికారులను కదిలించి పరిష్కారం సాధించడమే 'సమస్యలపై సమరం' లక్ష్యమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బిట్ల శ్రీనివాస్‌రాజు, ద్వారకాపురి కాలనీ అధ్యక్షుడు రవికిషోర్, రాజేష్ యాదవ్, అజీజ్, చోటు, భరత్,రవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్పిటళ్లలో ఫర్టిలిటీ, ఐవీఎఫ్ సేవలను విస్తరించడంతో పాటు

## ప్రైవేట్ ఫర్టిలిటీ సెంటర్లలో ఏఆర్టీ, సరోగసి చట్టాల అమలును కట్టుదిట్టం చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ టాప్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 31:** నిబంధనల ఉల్లంఘనకు పాల్పడే సెంటర్లపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ప్రభుత్వ, ప్రైవేట్ ఫర్టిలిటీ, ఐవీఎఫ్ సెంటర్ల పనితీరు, ఏఆర్టీ, సరోగసి చట్టాల అమలు, పీసీపీఎన్‌డీటీ యాక్ట్ అమలుపై మంత్రి సోమవారం సచివాలయంలో ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. గాంధీ హాస్పిటల్, పేట్లబుర్జు హాస్పిటల్‌లో పనిచేస్తున్న ప్రభుత్వ ఐవీఎఫ్ సెంటర్ల పనితీరును మంత్రి సమీక్షించారు. ఈ రెండు సెంటర్లలో కలిపి ఇప్పటివరకు 39,802 మంది పేషెంట్లకు ఫర్టిలిటీ వైద్య సేవలు అందించామని అధికారులు తెలిపారు. 20,185 ఫాలిక్యులర్ స్టడీలు, 521 ఐయూఐ ప్రక్రియలు, 545 ఐవీఎఫ్ కేసులు చేసినట్లు మంత్రికి వివరించారు. ఎంతో మంది దంపతులు తమ సంతాన కలను నెరవేర్చుకోవడంలో గాంధీ, పేట్లబుర్జు ఐవీఎఫ్ సెంటర్లు ఉపయోగపడుతున్నాయని అధికారులు పేర్కొన్నారు.

గాంధీ హాస్పిటల్‌లో ఐవీఎఫ్ సెంటర్‌ను 2024 అక్టోబర్‌లో, పేట్లబుర్జులోని ఎంజీఎంహెచ్‌లో ఐవీఎఫ్ సెంటర్‌ను 2024 డిసెంబర్‌లో ప్రారంభించారు. ఈ రెండు సెంటర్లు అందిస్తున్న సేవలను మరింత బలోపేతం చేయడంతో పాటు, జిల్లాల్లోనూ దశలవారీగా ఐవీఎఫ్ సేవలను విస్తరించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

**477 ఏఆర్టీ, సరోగసి సెంటర్లు**

రాష్ట్రంలో ప్రస్తుతం 477 ఏఆర్టీ, సరోగసి సెంటర్లు రిజిస్టర్ అయి ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. వీటిలో 129 ఏఆర్టీ లెవల్-1, 226 ఏఆర్టీ లెవల్-2, 59 ఏఆర్టీ బ్యాంకులు, 63 సరోగసి క్లినిక్‌లు ఉన్నాయని తెలిపారు. ఏఆర్టీ, సరోగసి చట్టాల ప్రకారం సెంటర్ల కార్యకలాపాలు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు.



సెంటర్లలో సిబ్బంది వివరాలు, రిజిస్ట్రేషన్, రికార్డుల నిర్వహణ, గ్రీవెన్స్ సెల్ తదితర అంశాలను తనిఖీ చేయాలని సూచించారు.

**గీత దాటితే కఠిన చర్యలు**

ప్రైవేట్ ఫర్టిలిటీ సెంటర్లలో అధికారులు నిర్వహించిన తనిఖీలపై మంత్రి ఆరా తీశారు. 379 సెంటర్లను తనిఖీ చేయగా, 50 సెంటర్లలో డీవియేషన్స్ గుర్తించినట్లు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యానారాయణ మంత్రికి తెలిపారు. సిబ్బంది మార్పు, రికార్డులను సక్రమంగా నిర్వహించకపోవడం, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను ప్రదర్శించకపోవడం, గ్రీవెన్స్ సెల్ నిర్వహించకపోవడం, రిజిస్ట్రేషన్‌లో ఉన్న చిరునామా కాకుండా మరోచోట సెంటర్ నిర్వహించడం వంటి డీవియేషన్స్ గుర్తించినట్లు వివరించారు. ఆయా సెంటర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు, నిబంధనల ఉల్లంఘనల తీవ్రతను బట్టి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. నిబంధనలు ఉల్లంఘించిన 2 సెంటర్ల రిజిస్ట్రేషన్లు రద్దు చేయగా, 9 సెంటర్ల అనుమతులను తాత్కాలికంగా రద్దు చేసినట్లు కమిషనర్ వెల్లడించారు. నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడే సెంటర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రి మరోసారి స్పష్టం చేశారు. ఫర్టిలిటీ సేవల పేరుతో పేషెంట్లపై అనవసర ఆర్థిక భారం మోపకుండా, పారదర్శకతతో సేవలు అందేలా చూడాలని మంత్రి సూచించారు. సెంటర్లలో వినియోగిస్తున్న మందులు, ఇంజక్షన్లు, వాటి తయారీ సంస్థలు, ఎంఆర్‌పీ తదితర అంశాలను కూడా తనిఖీల్లో పరిశీలించాలని ఆదేశించారు.

**పీసీపీఎన్‌డీటీ చట్టం అమలుపై ప్రత్యేక దృష్టి**

హాస్పిటళ్లు, స్కానింగ్ సెంటర్లలో ఈ ఏప్రిల్ నుంచి జూలై వరకు 2,600 తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. 52 సెంటర్లలో 37 డీవియేషన్స్ గుర్తించి, షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. లింగ నిర్ధారణకు పాల్పడే అవకాశమున్న కేంద్రాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ రంగంలో ఫర్టిలిటీ, ఐవీఎఫ్ సేవలను విస్తరించడంతో పాటు, ప్రైవేట్ రంగంలో నాణ్యతా ప్రమాణాలు, పారదర్శకత, చట్టబద్ధతను నిర్ధారించేలా పర్యవేక్షణను మరింత పటిష్టం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యానారాయణ, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవిందర్ నాయక్, ఐవీఎఫ్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సుమిత్రతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన



ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.

**భవిష్యత్ ప్రజాపాలన పాలకుర్తి:** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల, గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 262 మంది లబ్ధిదారులకు రూ. 1,05,54,100 (ఒక కోటి ఐదు లక్షల యాభై నాలుగు వేల వంద రూపాయలు) విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య చికిత్స కోసం అప్పుల పాలవకుండా ఆదుకోవడమే ముఖ్యమంత్రి సహాయనిధి ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఖరీదైన వైద్య చికిత్స అవసరమైన కుటుంబాలకు ఈ పథకం గొప్ప భరోసాగా నిలుస్తోందని, ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రతి అర్హత కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి ప్రభుత్వ పథకం చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని, అర్హులైన ప్రతి బాధితుడికి సీఎం సహాయనిధి అందేలా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా ప్రత్యేకంగా దరఖాస్తులను పరిశీలించి వేగంగా మంజూరు చేయిస్తున్నామని వివరించారు. చికిత్స ఖర్చులతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అనేక కుటుంబాలకు ఈ చెక్కులు అందడం ద్వారా ఎంతో ఊరట లభించిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచి దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి సహాయం అందేలా తమ కార్యాలయం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని వారు హామీ ఇచ్చారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమ కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో తోడ్పాటు అందిందని ఆనందం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్షులు, వివిధ గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ మండలాల నుంచి వచ్చిన లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో భూ రీసర్వే పనులను పర్యవేక్షించి వేగవంతం చేయాలి

## 22-ఏ, రెవెన్యూ సమస్యలను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలి

● పాత, ప్రస్తుత భూముల డేటాను పోల్చి ఖచ్చితమైన వివరాలు సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్





**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** భూ రీసర్వే పనులను వేగవంతం చేయడంతో పాటు 22-ఏ కింద నిషేధిత భూముల వివరాలు, రెవెన్యూ శాఖకు సంబంధించిన పెండింగ్ సమస్యలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించాలని పాత భూ రికార్డులు, ప్రస్తుతం భూ భారతి, IGRSలో నమోదైన వివరాలను పరస్పరం పోల్చి ఎలాంటి తేడాలు లేకుండా ఖచ్చితమైన డేటాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి రెవెన్యూ అదనపు కలెక్టర్ చెన్నయ్య, జిల్లా రెవిన్యూ అధికారి పాండు లతో కలిసి కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, మండలాల తహసీల్దార్లతో భూ రీసర్వే, 22-ఏ, రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... రెవెన్యూ అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి భూ రీసర్వే పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రీసర్వేలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత రికార్డులను పరిశీలిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. 22-ఏ కింద నిషేధిత భూములకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. భూ భారతి, IGRSలో నమోదైన వివరాలను పాత రెవెన్యూ రికార్డులతో పోల్చి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఖచ్చితమైన సమాచారాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 2025కు ముందు ఉన్న భూముల డేటాను ప్రస్తుతం భూ భారతి, IGRS తదితర రికార్డుల్లో నమోదైన వివరాలతో పోల్చి, విస్తీర్ణంలో వచ్చిన తేడాలను కేటగిరీల వారీగా గుర్తించాలని సూచించారు. గ్రామాల వారీగా భూముల వివరాలను సమగ్రంగా పరిశీలించి, పునరావృతమైన విస్తీర్ణాన్ని గుర్తించి మినహాయించడంతో పాటు వ్యవసాయ, వ్యవసాయేతర భూములను వేర్వేరుగా గుర్తించాలని తెలిపారు. పాత రికార్డుల ప్రకారం ఉన్న విస్తీర్ణం ఎంత, ప్రస్తుతం నమోదైన విస్తీర్ణం ఎంత అనే వివరాలను స్పష్టంగా పొందుపరుస్తూ వ్యవసాయ, వ్యవసాయేతర భూముల డేటాను ప్రత్యేకంగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూములను సంబంధిత కేటగిరీల వారీగా వర్గీకరించి, ప్రభుత్వ భూములు, పట్టా భూములు, ప్రైవేటు భూములు ఎంత ఉన్నాయో స్పష్టంగా గుర్తించాలని ఆదేశించారు.ముఖ్యంగా POB కింద నమోదైన భూముల్లో ప్రభుత్వ, పట్టా భూముల వివరాలను మండలాల వారీగా పరిశీలించి నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. వ్యవసాయేతర భూముల విషయంలో వాస్తవ రికార్డులు,భూ భారతి డేటా, సంబంధిత రెవెన్యూ రికార్డులను పరస్పరం పోల్చి పరిశీలించాలని తెలిపారు. అటవీ భూములు, ఇరిగేషన్ భూములు, చెరువులు తదితర భూములను నిబంధనలకు అనుగుణంగా సంబంధిత కేటగిరీల్లోనే నమోదు చేయాలని స్పష్టం చేశారు. భూ భారతి వ్యవస్థలో రికార్డుల సవరణకు నిర్దిష్ట ప్రక్రియలు అందుబాటులో ఉన్నందున, తప్పుగా నమోదైన వివరాలను సంబంధిత ఆధారాలతో పరిశీలించి నిబంధనల ప్రకారం సరిచేయాలని కలెక్టర్ తెలిపారు. నిషేధిత జాబితాలో తప్పుగా నమోదైన భూముల విషయంలో అందుబాటులో ఉన్న రికార్డులు, ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రెవెన్యూ ఆదేశించారు. వ్యవసాయ భూములకు సంబంధించిన పూర్తి వివరాలను మంగళవారం సాయంత్రంలోపు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలను మండల స్థాయిలోనే సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అందుబాటులో ఉన్న పాత రికార్డులు, భూ భారతి డేటా, సంబంధిత నిబంధనలను ఆధారంగా చేసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ ఆర్డీవోలు, తహసీల్దార్లను ఆయా మండలాల్లోని భూ సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, భూ భారతి వ్యవస్థలో గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా సమస్యలను కూడా నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# కిచెన్‌లో వాడే టవల్స్‌ను ఇలా శుభ్రం చేయండి..

# రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు..

కిచెన్‌లో వాడే టవల్స్‌ను క్రమం తప్పకుండా శుభ్రం చేయడం చాలా ముఖ్యం. డిటర్జెంట్ పౌడర్, బేకింగ్ సోడా, డిష్ సోప్, నిమ్మకాయ, వెనిగర్, ఉప్పు వంటి వాటితో జిడ్డు, మరకలు, దుర్వాసనను సులభంగా తొలగించవచ్చు. ఇంట్లో అత్యంత శుభ్రంగా ఉండాల్సిన ప్రదేశాల్లో వంటగది ఒకటి.

**డిటర్జెంట్ పౌడర్..**

కిచెన్ టవల్స్‌ను శుభ్రం చేయడానికి సులభమైన మార్గాల్లో డిటర్జెంట్ పౌడర్ ఒకటి. ఒక బేసిన్‌లో వేడి నీటిని తీసుకుని కొద్దిగా డిటర్జెంట్ పౌడర్ కలపాలి.

# అంతప్పగూడ గ్రామంలో గ్రామసభ



● వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో భాగంగా పనుల గుర్తింపుపై చర్చ

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి, శంకర్‌పల్లి, ఆగస్టు 31, చేవెళ్ల నియోజకవర్గం:** వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో భాగంగా సోమవారం అంతప్పగూడ గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. గౌరవ సర్పంచ్ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రజల సమక్షంలో జరిగిన ఈ గ్రామసభలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. ముఖ్యంగా వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన పనులను గుర్తించేందుకు గ్రామసభ నిర్వహించినట్లు శంకర్‌పల్లి ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ తెలిపారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను గుర్తించి ప్రణాళిక రూపొందించనున్నట్లు పేర్కొన్నారు.

# ఓనమ్ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్



**భవిష్యత్ ప్రజా పాలన శేరిలింగంపల్లి:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురం( మండలం)లోని శ్రీ కన్వెన్షన్‌లో, నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓనమ్ వేడుకల్లో నిర్వాహకుల పిలుపుమేరకు బీఆర్ఎస్ నాయకులు, ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పృథ్వీరాజ్ కి కేరళ ఓనం సంప్రదాయంలో ఘన స్వాగతం పలికారు నిర్వాహకులు. ఈ సందర్భంగా కేరళ సోదర సోదరీమణులకు హృదయపూర్వక ఓనమ్ శుభాకాంక్షలు తెలిపారు.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

# జనసేన బలోపేతమే లక్ష్యం



- ఎమ్మెల్సీ అభ్యర్థి గాదాల శ్రీనివాస్‌తో యాకుత్‌పుర నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్. సీతారాం నాయక్ భేటీ
- రాబోయే రోజుల్లో పార్టీ విస్తరణ, క్షేత్రస్థాయిలో సంస్థాగత నిర్మాణంపై విస్తృత చర్చ

**రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన :** జనసేన పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు రాబోయే రోజుల్లో పార్టీకి పటిష్టమైన రాజకీయ భవిష్యత్తును నిర్మించడమే లక్ష్యంగా నాయకులు ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో వమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గాదాల శ్రీనివాస్‌ను జనసేన రాష్ట్ర పార్టీ కార్యాలయంలో యాకుత్‌పుర నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్. సీతారాం నాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ ప్రస్తుత పరిస్థితి, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, నాయకులు -కార్యకర్తల సమన్వయం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై ఇరువురు నాయకులు విస్తృతంగా చర్చించారు.

**భవిష్యత్ రాజకీయాలకు ఇప్పటి నుంచే పునాది**

జనసేన పార్టీని కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం ప్రజల్లో ఉండేలా సంస్థాగతంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నాయకులు అభిప్రాయ పడ్డారు. ప్రతి నియోజకవర్గంలో పార్టీకి బలమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయడంతో పాటు యువత, మహిళలు, విద్యావంతులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులను పార్టీతో అనుసంధానం చేయడంపై చర్చించారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని తయారు చేయడం ద్వారా పార్టీపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంచవచ్చని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేసి ప్రతి కార్యకర్తను పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యల పరిష్కార దిశగా పనిచేసేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

**కార్యకర్తలే పార్టీకి బలమైన పునాది**

ఈ సందర్భంగా ఎన్. సీతారాం నాయక్ మాట్లాడుతూ.. పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు బలమైన కార్యకర్తల వ్యవస్థను నిర్మించడమే భవిష్యత్ రాజకీయ విజయాలకు కీలకమని అన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం పోరాడే నాయకత్వం ద్వారానే జనసేనకు మరింత ప్రజాదరణ లభిస్తుందని పేర్కొన్నారు. యువతకు రాజకీయాల్లో మరింత ప్రాధాన్యత కల్పిస్తూ వారికి నాయకత్వ అవకాశాలు అందించాలని, కొత్త తరం నాయకులను తీర్చిదిద్దడం ద్వారా పార్టీ భవిష్యత్‌ను మరింత బలంగా నిర్మించవచ్చని అన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ కార్యక్రమాలు, విధానాలు, ప్రజా సమస్యలపై అవగాహన కల్పించి సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**రాబోయే ఎన్నికలే లక్ష్యంగా కార్యాచరణ**

రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు, ఇతర రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని ఇప్పటి నుంచే పటిష్టం చేయాలని గాదాల శ్రీనివాస్, ఎన్. సీతారాం నాయక్ చర్చించారు. నియోజకవర్గాల వారీగా నాయకులు, కార్యకర్తలతో సమన్వయం పెంచడంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం, పార్టీ కార్యక్రమాల విస్తరణ, యువతను పెద్ద సంఖ్యలో పార్టీతో అనుసంధానం చేయడం వంటి అంశాలపై దృష్టి సారించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎన్నికలు సమీపించినప్పుడు మాత్రమే పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయడం కాకుండా నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీకి బలమైన పునాది నిర్మించుకోవాలని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న నాయకత్వమే భవిష్యత్‌లో రాజకీయంగా నిలదొక్కుకోగలదని పేర్కొన్నారు.

**ప్రజా సమస్యలపై పోరాటమే జనసేన బాట**

ప్రజలకు సంబంధించిన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి తీసుకురావడం, ప్రజలకు అండగా నిలవడం ద్వారా జనసేన పార్టీకి మరింత ప్రజాభిమానం లభిస్తుందని నాయకులు అన్నారు. ప్రతి నియోజకవర్గంలో స్థానిక సమస్యలపై అధ్యయనం చేసి, వాటి పరిష్కారం కోసం నిరంతర కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. "పార్టీ బలం ఎన్నికల సమయంలో కనిపించేది కాదు.. ప్రజల మధ్య నిరంతరం పనిచేసే కార్యకర్తలతో నిర్మించేది. ఈరోజు వేసే ప్రతి బలమైన అడుగు రేపటి రాజకీయ విజయానికి పునాది అవుతుంది. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటూ, యువతకు అవకాశాలు కల్పిస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్టం చేస్తే భవిష్యత్‌లో జనసేన మరింత బలమైన రాజకీయ శక్తిగా ఎదుగుతుంది" అని గాదాల శ్రీనివాస్, ఎన్. సీతారాం నాయక్ పేర్కొన్నారు.

**సమన్వయంతో ముందుకు**

జనసేన పార్టీ రాష్ట్ర నాయకత్వం సూచనలకు అనుగుణంగా నియోజకవర్గ స్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ఎన్. సీతారాం నాయక్ పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంచి పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. వమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గాదాల శ్రీనివాస్‌తో జరిగిన ఈ మర్యాదపూర్వక భేటీ పార్టీ భవిష్యత్ కార్యాచరణకు సంబంధించి కీలక చర్చకు వేదికగా నిలిచింది. రాబోయే రోజుల్లో పార్టీని మరింత విస్తరించి, బలమైన సంస్థాగత నిర్మాణంతో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకత్వం కృషి చేస్తుందని పార్టీ వర్గాలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లు టవర్స్‌తో 7,340 కుటుంబాల
# సొంతింటి కలకు తొలి అడుగు



- రాజకీయ ప్రమేయానికి తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎంపిక
- ముషీరాబాద్, చాంద్రాయణగుట్ట, ఎల్‌బీ నగర్, గోషామహల్‌లో దరఖాస్తులకు సెప్టెంబర్ 3 వరకు అవకాశం
- తప్పుగా నియోజకవర్గాన్ని నమోదు చేసిన వారు ఆన్‌లైన్‌లో సరిచేసుకునే సదుపాయం

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాప్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 31:** అవుటర్ రింగ్ రోడ్డు పరిధిలోని అల్పాదాయ వర్గాల సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఇందిరమ్మ ఇండ్లు టవర్స్" పథకంలో తొలి విడతగా 7,340 ఫ్లాట్లకు లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహించిన లాటరీ ప్రక్రియ పూర్తయింది. నగరంలోని 16 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి నాలుగు రోజుల పాటు నిర్వహించిన లాటరీ ప్రక్రియ సోమవారం ముగిసింది. గౌరవ రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆగస్టు 28న లాటరీ ప్రక్రియను ప్రారంభించిన విషయం తెలిసిందే. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం మినహా మిగిలిన 15 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 480 ఫ్లాట్ల చొప్పున లబ్ధిదారుల ఎంపిక కోసం లాటరీ నిర్వహించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో తొలి విడతలో 140 ఫ్లాట్లు మాత్రమే నిర్మిస్తున్నందున అక్కడ 140 ఫ్లాట్లకు లాటరీ నిర్వహించారు. మొత్తంగా 7,340 ఫ్లాట్లకు లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేశారు. ప్రజలు తమ జీవనోపాధి, పిల్లల చదువు, ఉద్యోగాలను వదిలి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి రాకుండా, ఏ నియోజకవర్గంలో నివసిస్తున్న వారికి సాధ్యమైనంత వరకు అదే నియోజకవర్గ పరిధిలో ఇల్లు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాల్లో ఈ పైలట్ ప్రాజెక్టులను చేపట్టింది. తెలంగాణ హౌసింగ్ బోర్డు చేపట్టిన డిమాండ్ సర్వేలో ప్రతిపాదించిన 7,340 ఫ్లాట్లకు 60,720 దరఖాస్తులు వచ్చాయి. ప్రాథమిక పరిశీలన అనంతరం అర్హత కలిగిన దరఖాస్తుదారులతో, ఎలాంటి రాజకీయ లేదా ఇతర ప్రమేయానికి తావులేకుండా, పూర్తి పారదర్శకంగా, బహిరంగంగా లాటరీ నిర్వహించారు. ఆగస్టు 28 నుంచి 31 వరకు ఆయా నియోజకవర్గాల్లోనే దరఖాస్తుదారులు,ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ నిర్వహించారు. లాటరీ నిర్వహించిన విధానంపై దరఖాస్తు దారులు సంతృప్తి వ్యక్తం చేశారు. పండుగల సీజన్‌కు ముందు లాటరీలో ఎంపికైన వేలాది అల్పాదాయ కుటుంబాల్లో ఈ ప్రక్రియ కొత్త ఆనందాన్ని నింపింది.




**మరో నాలుగు నియోజకవర్గాల్లో దరఖాస్తులకు సెప్టెంబర్ 3 వరకు అవకాశం**

అవుటర్ రింగ్ రోడ్డు పరిధిలో మొత్తం 25 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, ప్రస్తుతం 16 నియోజకవర్గాల్లో తొలి విడత లాటరీ ప్రక్రియ పూర్తయింది. మరో నాలుగు నియోజక వర్గాలైన ముషీరాబాద్, చాంద్రాయణగుట్ట, ఎల్‌బీ నగర్, గోషామహల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ కోసం ప్రస్తుతం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. దరఖాస్తుల సమర్పణకు సెప్టెంబర్ 3 చివరి తేదీ. అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలంగాణ హౌసింగ్ బోర్డు కోరింది. మిగిలిన నియోజకవర్గాల్లో కూడా అనువైన స్థలాలను గుర్తించి, దశలవారీగా నోటిఫికేషన్లు జారీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.



**తప్పుగా నియోజకవర్గం నమోదు చేశారా? - ఆన్‌లైన్‌లో మార్చుకునే అవకాశం**



ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ కోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరు తమ నివాస నియోజకవర్గానికి బదులుగా పొరపాటున వేరే నియోజకవర్గాన్ని ఎంపిక చేసినట్లు హౌసింగ్ బోర్డు దృష్టికి వచ్చింది. అలాంటి దరఖాస్తుదారులకు ఇబ్బంది కలగకుండా తాము దరఖాస్తులో నమోదు చేసిన నియోజకవర్గాన్ని మార్చుకునే సదుపాయాన్ని తెలంగాణ హౌసింగ్ బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకొచ్చింది. పొరపాటున తప్పు నియోజకవర్గాన్ని ఎంపిక చేసిన దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వివరాలను సరిచేసుకోవాలని బోర్డు సూచించింది.

**ఎంపికైన వారి వివరాలు ఆన్‌లైన్‌లో - అభ్యంతరాలకు అవకాశం**

లాటరీలో ఎంపికైన దరఖాస్తుదారుల వివరాలను తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ లో ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వి.పి. గౌతం తెలిపారు. ఎంపికైన వారిలో ఎవరైనా పథకం అర్హత నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు ప్రజల వద్ద సమాచారం ఉంటే, వారిపై అభ్యంతరాలు తెలియజేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ అభ్యంతరాలను కూడా హౌసింగ్ బోర్డు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనే సమర్పించవచ్చని తెలిపారు. లాటరీలో ఎంపికైన ప్రతి దరఖాస్తుదారుడి వివరాలను పరిశీలించేందుకు అధికారుల బృందాలు క్షేత్రస్థాయి ధృవీకరణ చేపడతాయని తెలిపారు. కుటుంబ వివరాలు, నివాసం, ఆదాయం, ఇంటి యాజమాన్యం తదితర అర్హత ప్రమాణాలను పరిశీలించిన అనంతరం మాత్రమే కేటాయింపును ఖరారు చేస్తామని చెప్పారు. "పూర్తి పారదర్శకతతో, నిజంగా అర్హులైన కుటుంబాలకే ఇందిరమ్మ ఇల్లు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. అందుకే లాటరీతో పాటు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించడం, క్షేత్రస్థాయి పరిశీలన వంటి బహుళస్థాయి తనిఖీ వ్యవస్థను అమలు చేస్తున్నాం" అని వి.పి. గౌతం తెలిపారు. లాటరీలో ఎంపికైన దరఖాస్తుదారులు క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చే అధికారులకు అవసరమైన సమాచారం, పత్రాలు అందించి సహకరించాలని ఆయన కోరారు.

**ఇల్లు రాని వారు నిరుత్సాహపడొద్దు - త్వరలో మరిన్ని ప్రాజెక్టులు**

తొలి విడతలో దరఖాస్తు చేసుకుని లాటరీలో ఎంపిక కాని వారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వి.పి. గౌతం తెలిపారు. 'ఇది ప్రారంభం మాత్రమే. అర్హులైన అల్పాదాయ కుటుంబాలకు సొంతింటిని అందించే ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది. రాబోయే ప్రాజెక్టుల్లో మరిన్ని కుటుంబాలకు అవకాశం లభిస్తుంది" అని ఆయన తెలిపారు.

# సరోజినీ దేవి కంటి ఆసుపత్రిలో
## వైద్యులు, సిబ్బంది కొరతపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి



- అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ**

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాప్ రిపోర్టర్ ఆగస్టు 31 : హైదరాబాద్:** సరోజినీ దేవి కంటి ఆసుపత్రిని జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాజయోగి కాసాని శ్రీనివాసరావు గౌడ సందర్శించి ఆసుపత్రిలోని వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సాంబ శివ రెడ్డితో ప్రత్యేకంగా ఇంటరాక్ట్ అయి ఆసుపత్రిలోని పరిస్థితులను తెలుసుకున్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో రోగులు కంటి వైద్యం కోసం సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి వస్తున్నారని కాసాని శ్రీనివాసరావు గౌడ తెలిపారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది కొరత తీవ్రంగా ఉండటం ఆందోళనకరమైన విషయం అని ఆయన అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులే ప్రధాన ఆధారమని, వైద్యుల కొరత, సిబ్బంది కొరత, మౌలిక సదుపాయాల లోపాల కారణంగా రోగులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. "ప్రజలకు వైద్యం అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన సంఖ్యలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బందిని నియమించడంతో పాటు ఆధునిక వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలి. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి" అని కాసాని శ్రీనివాసరావు గౌడ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయకుండా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడం సాధ్యం కాదని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులపై సమగ్ర పరిశీలన నిర్వహించి లోటుపాట్లను వెంటనే పరిష్కరించాలని జై స్వరాజ్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ నాయకులు జనగాం వెంకటేష్ గౌడ్, నాగమణి, నర్రి నర్సింహా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తరచూ యాంటీ బయోటిక్స్ వాడుతున్నారా..
## దాంతో ఎన్నో అనర్థాలు కలుగుతాయంటున్న నిపుణులు..

జలుబు, దగ్గు, జ్వరం, గొంతునొప్పి వంటి లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే యాంటీబయాటిక్స్ తీసుకోవడం చాలామందిలో సాధారణంగా మారింది. కొన్ని రోజులుగా లక్షణాలు తగ్గకపోయినా లేదా జ్వరం కొనసాగుతున్నా.. బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ అయి ఉండొచ్చనే అనుమానంతో యాంటీబయాటిక్స్ వాడుతుంటారు. అయితే ప్రతి ఇన్ఫెక్షన్‌కు యాంటీబయాటిక్స్ అవసరం ఉండదు. ముఖ్యంగా వైరస్‌ల వల్ల వచ్చే అనారోగ్యాల్లో వీటి వాడకం ప్రయోజనం ఇవ్వకపోగా, ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను చూపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. జలుబు, ఇన్‌ఫ్లుయెంజా, తీవ్రమైన బ్రాంకైటిస్ వంటి సాధారణ అనారోగ్యాల్లో ఎక్కువగా వైరస్‌లే కారణమవుతాయి. యాంటీబయాటిక్స్ మాత్రం బ్యాక్టీరియాపై మాత్రమే పనిచేస్తాయి. కాబట్టి జ్వరం, దగ్గు లేదా గొంతునొప్పి వంటి లక్షణాలు ఉన్నంత మాత్రాన అది బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ అని నిర్ధారించలేమని, సరైన కారణాన్ని గుర్తించిన తర్వాతే తగిన చికిత్స తీసుకోవడం ముఖ్యమని వారు చెబుతున్నారు.

**యాంటీ బయాటిక్ రెసిస్టెన్స్ పెరిగే ప్రమాదం..**

అవసరం లేకుండా ప్రతి సారి యాంటీబయాటిక్ కోర్సు తీసుకోవడం వల్ల యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ సమస్య పెరిగే ప్రమాదం ఉంటుంది. అలాగే యాంటీబయాటిక్ ఉపయోగించినప్పుడు దానికి సున్నితంగా ఉండే బ్యాక్టీరియా నశిస్తాయి. కానీ నిరోధకత కలిగిన బ్యాక్టీరియా మాత్రం బతికి, మరింతగా పెరిగే అవకాశం ఉంటుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా సమాచారం ప్రకారం, 2023లో ప్రపంచవ్యాప్తంగా సాధారణ ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే



ప్రయోగశాలలో నిర్ధారించిన బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లలో ప్రతి ఆరింటిలో ఒకటి యాంటీబయాటిక్ చికిత్సకు నిరోధకత చూపించిందని తేలింది. యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ అనేది కేవలం ఆసుపత్రులకు మాత్రమే సంబంధించిన సమస్య కాదు. అవసరం లేని సందర్భాల్లో యాంటీబయాటిక్స్ వాడటం ద్వారా కూడా ఈ సమస్య మరింత తీవ్రమవుతోంది. భవిష్యత్తులో సాధారణ బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకు కూడా మందులు సమర్థవంతంగా పనిచేయని పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంటుంది. అవసరం లేకుండా యాంటీబయాటిక్స్ తీసుకోవడం వల్ల వ్యక్తిగతంగా కూడా కొన్ని దుష్ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. వికారం, విరేచనాలు, చర్మంపై దద్దుర్లు, ఇతర మందులతో ప్రతికూల పరస్పర చర్యలు, అలెర్జీ వంటి సమస్యలు వస్తాయి. అలాగే జీర్ణక్రియ, రోగనిరోధక వ్యవస్థకు సహాయపడే గట్ మైక్రోబయోమ్ అని పిలిచే శరీరంలోని సూక్ష్మజీవుల సమతుల్యత కూడా దెబ్బతింటుందని నిపుణులు తెలియజేస్తున్నారు. గట్ మైక్రోబయోమ్‌లో మార్పులు ఏర్పడటం వల్ల కొన్ని ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ముఖ్యంగా క్లోస్ట్రిడియాయిడిస్ డిఫిసైల్ వంటి బ్యాక్టీరియా కారణంగా తీవ్రమైన విరేచనాలు, పెద్దప్రేగులో వాపు వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి.

**పూర్తిగా మానడమూ సరికాదు..**

ముక్కు నుంచి వచ్చే కఫం పసుపు లేదా ఆకుపచ్చ రంగులోకి మారితే అది తప్పనిసరిగా బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్‌కు సంకేతమని చాలామంది భావిస్తారు. అయితే ఇది సరైన అభిప్రాయం కాదని అనారోగ్య సమయంలో శరీరంలో సహజంగా జరిగే రోగనిరోధక ప్రతిస్పందనలో భాగంగానే నాసికా స్రావం రంగు మారుతుందని, అలాగే జలుబు తగ్గిపోయిన తర్వాత కూడా కొంతకాలం దగ్గు కొనసాగడం వల్ల బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ వచ్చిందని అనుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. అయితే యాంటీబయాటిక్స్‌ను పూర్తిగా నివారించాల్సిన అవసరం లేదు. బ్యాక్టీరియా వ్యాధి ఉన్నట్లు అనుమానం లేదా నిర్ధారణ ఉన్నప్పుడు అవి అవసరమైన చికిత్సగా మారుతాయి. బ్యాక్టీరియల్ న్యూమోనియా, స్ట్రెప్టోకోకల్ గొంతు ఇన్ఫెక్షన్, కొన్ని మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, కొన్ని సంక్లిష్టమైన చర్మ ఇన్ఫెక్షన్లలో యాంటీబయాటిక్స్ అవసరం అవుతాయి. అందువల్ల యాంటీబయాటిక్స్‌కు పూర్తిగా దూరంగా ఉండటం కాదు.. అవసరమైనప్పుడు మాత్రమే సరైన మందును ఉపయోగించడం ముఖ్యం. చికిత్సలో సరైన నిర్ధారణకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ ఉందని నిర్ధారించడానికి తగిన ఆధారాలు ఉన్నాయా, కనిపిస్తున్న లక్షణాలకు మరేదైనా కారణం ఉండవచ్చా, న్యూమోనియా, సెప్సిస్ లేదా ఇతర తీవ్రమైన సమస్యలకు సంబంధించిన సూచనలు ఉన్నాయా అనే విషయాలను వైద్యులు పరిశీలించాలి. అవసరమైన సందర్భాల్లో మైక్రోబయాలజీ పరీక్షలు, యాంటీమైక్రోబయల్ ససెప్టిబిలిటీ పరీక్షలు నిర్వహించడం ద్వారా ఇన్ఫెక్షన్‌కు కారణమైన సూక్ష్మజీవిని గుర్తించి, దానికి సమర్థవంతంగా పనిచేసే మందును ఎంపిక చేసుకోవచ్చు. ఐసీఎంఆర్ మార్గదర్శకాలు కూడా కచ్చితమైన క్లినికల్ నిర్ధారణకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు, అవసరమైన సందర్భాల్లో మాత్రమే అనుభవాధారిత యాంటీబయాటిక్ చికిత్సను పరిమితం చేయాలని సూచిస్తున్నాయి.

**రోగుల పాత్ర కూడా కీలకమే..**

యాంటీబయాటిక్స్ వినియోగంలో రోగుల పాత్ర కూడా కీలకమే. గతంలో వైద్యులు సూచించిన యాంటీబయాటిక్స్‌ను సొంతంగా తిరిగి వాడకూడదు.

# వెలిగొండతో వెలుగులు.. ఇది నినాదం కాదు, మా విధానం

**మార్కాపురం జిల్లా :** వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభంపై మార్కాపురం ప్రజలకు మంత్రి లోకేశ్ అభినందనలు 30 ఏళ్ల కలను సీఎం చంద్రబాబు నిజం చేశారని ప్రశంస కరవు, ఫ్లోరైడ్ సమస్యలకు ఈ ప్రాజె క్ట్‌తో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ధీమా ప్రాజెక్ట్ కోసం త్యాగాలు చేసిన నిర్వాసితులకు ప్రత్యేక ధన్యవాదాలు ప్రజల అభిమానం పొ ందడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ దశాబ్దాల కల సాకారమవుతున్న చారిత్రక సందర్భంలో మార్కాపురం జిల్లా ప్రజలకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నేడు వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంత దశ, దిశ మారబోతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "వలసల కష్టాలకు సెలవు చెబుతూ, అభివృద్ధికి స్వాగతం పలుకు తున్న మార్కాపురం జిల్లా ప్రజలకు వెలిగొండ





ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు" అని తన సందేశాన్ని ప్రారంభించారు. దాదాపు 30 ఏళు ్లగా ప్రజలు ఎదురుచూస్తున్న కలను ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నిజం చేస్తున్నారని కొనియా డారు. తీవ్ర కరవుతో అల్లాడుతున్న ఈ ప్రాం తాన్ని సస్యశ్యామలం చేయడంతో పాటు దశాబ్దాలుగా ప్రజలను పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్ భూతం నుంచి విముక్తి కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని వివరించారు. "వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కేవలం సాగునీరే కాకుండా ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతాం. తాగు, సాగు నీటి లభ్యతతో ఈ ప్రాంతంలో ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించి రైతుల ఆదాయాన్ని పెంచుతాం" అని లోకేశ్ తెలిపారు. ఈ బృహత్తర ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించి, తమ భూములను, గ్రామాలను త్యాగం చేసిన నిర్వాసితులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవా దాలు తెలియజేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో ప్రజా ప్రభుత్వం ఉక్కు సంకల్పంతో పనిచేస్తోందని లోకేశ్ స్పష్టం చేశారు. "ప్రజలకు మంచి చేయడం ద్వారా వారి అభిమానాన్ని పొందడమే మేం కోరుకునే అసలైన క్రెడిట్. 'వెలిగొండ జలసిరులు-అభివ ృద్ధికి రెక్కలు' అనేది కేవలం నినాదం కాదు, అది కూటమి ప్రభుత్వ విధానం" అంటూ ఆయ ్న తన పోస్టులో పేర్కొన్నారు. వెలిగొండ జలా లతో ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి పయనిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## విశాఖలో ఘోర ప్రమాదం.. కారులో సజీవదహనమైన డ్రైవర్



**విశాఖపట్నం జిల్లా:** అత్యంత విషాదకరమైన రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆనందపురం-పెందుర్తి సర్వీస్ రోడ్డులో ఓ కారు లారీని ఢీకొట్టిన అనంతరం మంటలు చెలరేగడంతో, వాహనంలో ఉన్న డ్రైవర్ సజీవ దహనమయ్యారు. ఈ హృదయ విదారక ఘటన గాంద్రిగుండం పరిధిలోని సత్తారువు జంక్షన్ వద్ద జరిగింది. వివరాల్లోకి వెళ్తే, జాతీయ రహదారి-16 సర్వీస్ రోడ్డుపై అతివేగంగా వెళ్తున్న ఓ కారు, తన ముందున్న లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద ధాటికి కారు ఇంజిన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల వ్యవధిలోనే కారు మొత్తానికి అగ్నికీలలు వ్యాపించడంతో డ్రైవర్ బయటకు రాలేకపోయారు. వాహనం లోపలే చిక్కుకుపో యిన ఆయన, మంటల్లో కాలి ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమా పక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే, వారు వచ్చేసరికే కారు పూర్తిగా కాలి బూడిదైంది. ఆనందపురం ఎస్ఐ శివ ప్రమాద స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ప్రమాద సమయంలో కారు నంబర్ ప్లేట్ ఊడిపోయి లారీకి అతుక్కుపోవడాన్ని పోలీసులు గుర్తించారు. ఆ నంబర్ ఆధారంగా మృతుని వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## విశాఖలో స్పా సెంటర్లపై మెరుపు దాడులు.. పోలీసుల అదుపులో యువతీ యువకులు




**విశాఖపట్నం,ఆగస్టు31:** నగరంలోని వివిధ ప్రాంతాల్లోని స్పా సెంటర్లపై పోలీసులు మెరుపు దాడుల చేశారు. విశాఖలోని మొత్తం121 సెంటర్లపై ఆదివారం రాత్రి ఈ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పా ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు ఆధారాలను పోలీసులు గుర్తించారు. ఆ క్రమంలో నలుగురు మహిళలు, ముగ్గురు విటులతోపాటు నిర్వాహకులను గాజువాక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే నలుగురు మహిళలను పోలీసులు రక్షించారు. ఆ తర్వాత వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గాజువాక, చిన గంట్యాడ, మీయామీ ఆయుర్వేదిక్, థాయ్ స్పాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో పోలీసులు ఈ దాడులు చేశారు. స్పా ముసుగులో పెద్ద ఎత్తున వ్యభిచారం జరుగుతున్నట్లు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పోలీసులకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో నగర సీపీ ఆదేశాల మేరకు పోలీసులు మెరుపు దాడులు చేశారు.

## కరువు నేలకు కృష్ణా జలాలు తీసుకొచ్చిన అపర భగీరథుడు సీఎం చంద్రబాబు

**మార్కాపురం జిల్లా** మూడు దశాబ్దాల నిరీక్షణకు ముగింపు మూడు జిల్లాల్లో లక్షలాది ప్రజల భవిష్యత్తుకు తొలి అడుగు అంటూ వెలిగొండ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు భావోద్వేగంతో స్పందించారు. కరవుతో అల్లాడుతున్న పశ్చిమ ప్రకాశం ప్రజల కష్టాలు తీర్చాలన్న సంకల్పంతో 1996లో శంకుస్థాపన చేసిన ప్రాజెక్టు తొలి దశను పూర్తి చేసి, ప్రారంభించే అవకాశం రావడం తనను భావోద్వేగానికి గురిచేస్తోందన్నా రు. వెలిగొండ జలాలు ప్రజల జీవితాల్లోకి అడుగుపెట్టడం ఎంతో సంతోషాన్ని ఇస్తోందని చంద్రబాబు వెల్లడించారు. చంద్రబాబు నాయక త్వంలోనే సాధ్యం: సొరంగం నుంచి తొలిసారి కృష్ణా జలాలు వెలువడిన దృశ్యం ఎంతో ఉద్వే గానికి గురిచేసిందని మంత్రి లోకేశ్ అన్నారు. 'వెలిగొండ జలసిరులు అభివృద్ధికి రెక్కలు' అంటూ ఓ వీడియోను లోకేశ్ పోస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో చరిత్ర సృష్టించాలన్నా ఆ చరిత్రను తిరగరాయాలన్నా చంద్రబాబుకే సాధ్యమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. వెనుకబడిన మార్కాపురాన్ని జిల్లాగా ఏర్పాటు చేయడంతో పాటు హార్టికల్చర్ హబ్‌లో చేర్చడం, వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించడం చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యమైందన్నా



రు. వెలిగొండ ప్రాజెక్టు పేరు ఎత్తే అర్హత వైఎస్సార్సీపీ నేతలకు లేదని మండిపడ్డారు. చరిత్రలో చిరస్థాయిగా : కరువు నేలకు కృష్ణమ్మ వరప్రదాయినిగా వెలిగొండ ప్రాజెక్టు నిలుస్తు ందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రకాశం, మార్కాపురం జిల్లా ప్రజల గుండెల్లో చంద్రబాబు చెరగని ముద్ర వేశారని వెలిగొండ ప్రారంభోత్సవం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమా అన్నారు. అపర భగీరథుడు : కరువు నేలకు కృష్ణా జలాలు తీసుకొచ్చిన అపర భగీరథుడు సీఎం చంద్రబాబు నాయుడు అని మంత్రులు అనిత, కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్‌రెడ్డి, మాజీమంత్రి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహా న్‌రెడ్డి అభివర్ణించారు. ఎన్టీఆర్ ఆశయం, చంద్రబాబు సంకల్పం, మూడు జిల్లాల ప్రజల మూడు దశాబ్దాల కల వెలిగొండ ప్రాజెక్ట్‌తో సాకారమవుతోందని తెలిపారు. వెలిగొండతో పాటు పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల ఉత్తరాంధ్ర రైతులకు ఎంతో మేలు చేస్తుందని, గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తీసుకువస్తున్న సీఎం చంద్రబాబుకు హోంమంత్రి అనిత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రకాశం జిల్లాలో వలసల కష్టాలు తీరడంతో కరువు నేలపై సిరుల పంటలు పండనున్నాయని భరోసా ఇచ్చారని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం కేవలం 48 రోజుల్లోనే రూ.768 కోట్ల ఆర్అండ్ఆర్ పరిహారం అందించిందని తెలిపారు. వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలనలో వెలిగొండకు సుమారు రూ.840 కోట్లు కూడా ఖర్చు చేయలేదని, రూ.150 కోట్ల అప్పు మిగిల్చి వెళ్లిందని సోమిరెడ్డి విమర్శించారు. మూడు దశాబ్దాల తర్వాత : 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు కల నెరవేరిందని మంత్రి సంధ్యారాణి ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. 1996 మార్చి 5న చంద్రబాబు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును మూడు దశాబ్దాల తర్వాత అదే చంద్రబాబు చేతుల మీదుగా పూర్తి చేసి ప్రారంభించడం చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. ఆనాడు కొబ్బరికాయ కొట్టిన చంద్రబాబే ఈనాడు గుమ్మడికాయ కట్టి ప్రాజెక్టును ప్రారంభిస్తున్నారని సంధ్యారాణి వెల్లడించారు. కరువు నేల ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలకు వెలిగొండ వరమని లక్షలాది ఎకరాలకు సాగునీరు, లక్షలాది మందికి ఫ్లోరైడ్ లేని స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని తెలిపారు. నల్లమల కొండల్లో 18.8 కిలోమీటర్ల మేర తవ్విన రెండు సొరంగాలు దేశంలోనే అతి పెద్దవని శ్రీశైలం నుంచి వరద జలాలను నల్లమల సాగర్‌కు తీసుకొచ్చే అద్భుతమైన ప్రాజెక్టు ఇదని వివరించారు.

## విశాఖకు ఏఐజీ.. రూ.2,000 కోట్లతో వెయ్యి పడకల హాస్పిటల్.. మంత్రి లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన

**విశాఖపట్నం:** పడింది. ఆసియాలోనే ప్రసిద్ధి గాంచిన ఏఐజీ (ఏఐజీ) హాస్పిటల్స్ ఇప్పుడు విశాఖపట్నంలో కొలువుదీరనుంది. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ మెగా హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విశాఖ ఆనందపురం మండలం ఎండాడ వద్ద ఏఐజీ హాస్పిటల్స్ ఛైర్మన్, ప్రముఖ గ్యాస్ట్రోఎం టరాలజిస్ట్ డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డితో కలిసి మంత్రి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రూ.2,000 కోట్ల పెట్టుబడి, 9,000 ఉద్యోగాలు విశాఖలో నెలకొల్పనున్న ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కోసం ఏఐజీ యాజమాన్యం ఐదేళ్లలో దశలవారీగా రూ.2,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. నిర్మాణం పూర్తయితే వెయ్యి పడకల సామర్థ్యంతో ఇది ఉత్తరాంధ్రలోనే అతిపెద్ద వైద్య కేంద్రాల్లో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు



9,000 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇది ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడగలదని అంచనా వేస్తున్నారు. రెండు దశల్లో నిర్మాణం.. ప్రపంచ స్థాయి సేవలు హాస్పిటల్ నిర్మాణాన్ని రెండు దశల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశలో 650 పడకల సామర్థ్యంతో 2028 అక్టోబర్ నాటికి సేవలు ప్రారంభించాలని భావిస్తున్నారు. మిగిలిన 350 పడకలతో రెండో దశను ఆ తర్వాత రెండేళ్లలో పూర్తి చేస్తారు. మొత్తం 9 ఎకరాల విస్తీర్ణంలో హాస్పిటల్ క్యాంపస్, 2.5 ఎకరాల్లో నర్సింగ్ కళాశ ాలను ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏఐజీ తరహాలోనే ఇక్కడ కూడా 8 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, 50కి పైగా వైద్య విభాగాలతో ప్రపంచ స్థాయి సేవలు అందించనున్నారు. కేవలం వైద్య సేవలే కాకుండా ఒకేచోట శిక్షణ, పరిశోధన, రోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సదుపాయాలతో ఒక సంపూర్ణ హెల్త్ కేర్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి లోకేశ్‌కు ఏఐజీ హాస్పిటల్స్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం భూమి పూజ నిర్వహించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆసుపత్రి నిర్మాణ ప్రణాళికలు, భవిష్యత్ సేవలకు సంబంధించి రూపొందించిన ప్రత్యేక ఆడియో విజువల్ (ఏవీ)ను మంత్రి వీక్షించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే గణబాబు, ఏఐజీ వైస్ ఛైర్మన్ పీవీఎస్ రాజు, డైరెక్టర్ జీవీ రావు, సీఈవో సామ్ రిజ్వీ, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చీ సహా పలువురు ఉన్నతాధికారులు, పాల్గొన్నారు.

## పరిశ్రమలకు పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు.. 33శాతం పచ్చదనం తప్పనిసరి

**అమరావతి, ఆగస్టు 31:** ఏపీ ఆర్థిక పురోగతికి పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలు పర్యావరణ నిబంధనలను తు.చ. తప్పక పాటించాలని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి పరిశ్రమ తన ప్రాంగణంలో కనీసం 33 శాతం పచ్చదనాన్ని అభివృద్ధి చేసి, సంరక్షించే బాధ్యతను చేపట్టాలని పిలుపునిచ్చారు.



ప్రతి పారిశ్రామికవేత్త దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ముందుకు తీసుకెళ్లాలన్నారు. పరిశ్రమల పరిసరాల్లో మొక్కలు నాటడం వల్ల వాయు కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించవచ్చని డిప్యూటీ సీఎం తెలిపారు. భావితరాలకు ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన, పచ్చని భవిష్యత్తును అందించడం అందరి బాధ్యతన్నారు. అభివృద్ధి, ప్రకృతి పరిరక్షణలను సమాంతరంగా ముందుకు తీసుకువెళ్లినప్పుడే స్థిరమైన ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా సమాజానికి, ప్రకృతికి, రాబోయే తరాలకు విలువైన భవిష్యత్తును అందించగలమని పేర్కొన్నారు. ౖ. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనాన్ని సాధించాలన్న మహత్తర సంకల్పంలో పారిశ్రామిక వర్గాలు చురుకుగా కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## పనులు పెండింగ్‌లో ఉండగానే జాతికి అంకితమంటూ డ్రామాలు

**మార్కాపురం, ఆగస్టు 31:** వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ సభలో గొడ్డలి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ నిర్వాకాలను మంత్రి నిమ్మల రామానాయుడు కడిగిపారేశారు. వెలిగొండ పేరుతో జగన్ చేసిన మోసాన్ని సభలో ఆసాంతం వివరించారు. 2019-2024 మధ్య కాలంలో వెలిగొండ పేరుతో చేసిన దుర్మార్గాలను ఎండగట్టారు. టన్నెల్-2లో టన్నెల్ బోరింగ్ మిషన్ తీయడానికి కనీస ప్రయత్నం చేయకుండానే.. రూ.2 వేల కోట్లకు పైగా పనులు పెండింగ్‌లో ఉండగానే జాతికి అంకితమంటూ ఆనాడు జగన్ డ్రామాలాడారంటూ విరుచుకుపడ్డారు. చంద్రబాబు హయాంలో ప్రాజెక్టు నిర్మాణానికి తీసుకున్న చర్యలు.. నిర్వాసితుల విషయంలో చంద్రబాబు పెద్ద మనస్సుతో వ్యవహరించారంటూ గత రెండేళ్ల కాలంలో జరిగిన పరిణామాలను మంత్రి వివరించారు. నాడు జగన్ ఇంకా పూర్తిగా తవ్వని సొరంగంలో కార్పెట్ వేసుకుని నడిచి నకిలీ జాతికి అంకితం కార్యక్రమాన్ని చేపట్టారని మండిపడ్డారు.




## లిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేస్తానంటూ నమ్మించి మోసం

**మార్కాపురం, ఆగస్టు 31:**
వెలిగొండ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేశానంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి మోసం చేశారంటూ ఎంపీ మాగుంట శ్రీనివా సులు ఆగ్రహం వ్యక్తంచేశారు. వెలిగొండ ప్రాజె క్ట్ ప్రారంభోత్సవ వేదికపై గొడ్డలి పార్టీ అధ్య క్షుడు జగన్‌పై ఎంపీ విరుచుకుపడ్డారు. జగన్ ఓ మూర్ఖుడంటూ వ్యాఖ్యానించారు. వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత ్సవం జరిగిన తీరు చూస్తుంటే భావోద్వేగంతో కళ్ల వెంబడి నీళ్లు తిరుగుతున్నాయన్నారు. మార్కాపురం ప్రజలు, రైతులకు మేలు చేసేలా వెలిగొండ ప్రాజెక్ట్‌ను సీఎం చంద్రబాబు పూర్తి చేశారని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం సాయం అందించిందని



చెప్పారు. కులపోదని 2019 ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకున్నామని.. వెలిగొండ ప్రాజెక్ట్‌ను పూర్తి చేశానంటూ ఇక్కడి ప్రజలను మోసం చేశారంటూ విరుచుకుప డ్డారు. మార్కాపురం జిల్లా ప్రజలకు ఇంత మేలు చేసిన చంద్రబాబుకు అండగా నిలుద్దామని ఎంపీ మాగుంట శ్రీనివాసులు పిలుపునిచ్చారు. పంచె కట్టుతో సాంప్రదాయంగా పూజా కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. జలహారతి ఇచ్చిన అనంతరం కెనాల్ ఒడ్డున కృష్ణమ్మకు సీఎం సాష్టాంగ ప్రణామం చేయడంతో.. రైతులు, మహిళలు పెద్ద ఎత్తున హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. అనంతరం వెలిగొండ ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరించి.. జాతికి అంకితం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ వద్ద గేట్లు ఎత్తి నల్లమలసాగర్‌కు నీటిని విడుదల చేశారు. స్థానిక రైతులతో బటన్ నొక్కించి గేట్లు ఎత్తించారు సీఎం. ఆ వెంటనే కెనాల్ నుంచి పరవళ్లు తొక్కుతూ నల్లమలసాగర్ వైపు కృష్ణా జలాలు మళ్లాయి. నీటి విడుదలతో ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడపలో కరవు ప్రాంతాలకు జలకళ సంతరించుకుంది. 1996 మార్చి 5 న వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు.. 30 ఏళ్ల తరువాత దానిని పూర్తి చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్, మంత్రులు ల దుర్గేష్, నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.

# వైభవ్ సూర్యవంశీ చేజారిన శతకం



టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ (81 బంతుల్లో 7 ఫోర్లు, 7 సిక్స్‌లతో 92)తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. దులీప్ ట్రోఫీ 2026లో ఈస్ట్ జోన్‌కు వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న వైభవ్ సూర్యవంశీ.. సెంట్రల్ జోన్‌తో జరుగుతున్న సెమీఫైనల్లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. బెంగళూరులోని బీసీసీఐ సీఓఈ మైదానంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన వైభవ్ సూర్యవంశీ.. వన్డే తరహా బ్యాటింగ్‌తో బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తన ఫియర్‌లెస్ బ్యాటింగ్‌తో మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్‌ను తలపించాడు. తనకే సాధ్యమైన భారీ సిక్సర్లతో బౌలర్లకు చుక్కలు చూపించాడు. 42 బంతుల్లోనే 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో అర్ధశతకం పూర్తి చేసుకున్న వైభవ్.. ఫాస్టెస్ట్ సెంచరీ దిశగా సాగాడు. కానీ హర్ష్‌దూబే బౌలింగ్‌లో భారీ షాట్ ఆడే ప్రయత్నంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. బౌండరీ లైన్‌పై అర్షద్ ఖాన్ అద్భుతమైన క్యాచ్ అందుకోవడంతో వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర ఇన్నింగ్స్ ముగిసింది. 8 పరుగుల దూరంలో సెంచరీ చేజారడంతో వైభవ్ సూర్యవంశీ తీవ్ర అసహనానికి గురయ్యాడు. మైదానం వీడే క్రమంలో బ్యాట్‌ను బలంగా నేలకు కొట్టి అసహనం వ్యక్తం చేశాడు. దులీప్ ట్రోఫీ చరిత్రలోనే అత్యంత పిన్న వయసులో హాఫ్ సెంచరీ బాదిన ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ చరిత్రకెక్కాడు. 15 ఏళ్ల 175 రోజుల వయసులో వైభవ్ ఈ ఘనత సాధించి 57 ఏళ్ల రికార్డ్‌ను బద్దలు కొట్టాడు. 1969లో లక్ష్మణ్ సింగ్ 16 ఏళ్ల 23 రోజుల వయసులో దులీప్ ట్రోఫీలో హాఫ్ సెంచరీ బాదగా.. ఆ రికార్డ్‌ను తాజాగా వైభవ్ సూర్యవంశీ అధిగమించాడు. అభిమన్యు ఈశ్వరన్‌తో కలిసి తొలి వికెట్‌కు వైభవ్ 161 పరుగులు జోడించాడు. కానీ అతను ఔటైన తర్వాత ఈస్ట్ జోన్ ఇన్నింగ్స్ పేకమేడలా కుప్పకూలింది. మరో 105 పరుగులు మాత్రమే జోడించి 57 ఓవర్లలో 266 పరుగులకు ఆలౌటైంది. అభిమన్యు ఈశ్వరన్(69) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. సెంట్రల్ జోన్ బౌలర్లలో హర్ష్ దూబే(4/66) నాలుగు వికెట్లు తీయగా.. యశ్ ఠాకూర్, ఆర్యన్ పాండే మూడేసి వికెట్లు పడగొట్టారు. దాంతో ఈస్ట్ జోన్‌కు ఒక్క పరుగు కూడా ఆధిక్యం దక్కలేదు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సెంట్రల్ జోన్.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 20 ఓవర్లలో 3 వికెట్లకు 45 పరుగులు చేసింది. కునాల్ చందేలా(2), ఆర్యన్ జుయాల్(8), రజత్ పాటిదార్(5) విఫలమవ్వగా.. క్రీజులో అమన్ మోకడే(23 బ్యాటింగ్), ఆర్యన్ పాండే(4 బ్యాటింగ్)లు ఉన్నారు. ఈస్ట్ జోన్ బౌలర్లలో ముఖేష్ కుమార్ రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ ఒక వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సెంట్రల్ జోన్.. 80.1 ఓవర్లలో 266 పరుగులకు ఆలౌటైంది. రింకూ సింగ్(88 బంతుల్లో 8 ఫోర్లతో 60) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. ఆర్య జుయల్(113 బంతుల్లో 6 ఫోర్లతో 46) హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. ఈస్ట్ జోన్ బౌలర్లలో ముఖేష్ కుమార్(3/56), అభిజిత్ సర్కార్(3/38) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, మహమ్మద్ కౌనైన్ రెండేసి వికెట్లు తీసారు.

# హార్దిక్, నితీష్ రెడ్డి రీఎంట్రీ!

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ గెలిచిన భారత్.. మళ్లీ వైట్ బాల్ ఫార్మాట్‌కు సిద్ధమైంది. సొంతగడ్డపై సెప్టెంబర్ 13 నుంచి ప్రారంభమయ్యే మూడు టీ20ల సిరీస్‌లో ఆతిథ్య అఫ్గానిస్థాన్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఈ సిరీస్ ఆడే భారత జట్టును బీసీసీఐ ఇంకా ప్రకటించలేదు. అజిత్ అగార్కర్ సారథ్యంలో సెలెక్షన్ కమిటీ.. టీమ్ ఎంపికపై ఫోకస్ పెట్టింది. మరో రెండు రోజుల్లో జట్టును ప్రకటించే అవకాశం ఉంది. గాయాలతో జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్యా, నితీష్ కుమార్ రెడ్డి ఈ సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ఇద్దరూ బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(సీఓఈ)లో ఉన్న సంగతి తెలిసిందే. వాషింగ్టన్ సుందర్ సీవోఈలో ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాల్సి ఉంది. ప్రస్తుతం అతను చెన్నైలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. మరోవైపు జస్‌ప్రీత్ బుమ్రా పూర్తిగా కోలుకున్నా.. అతని విషయంలో టీమ్‌మేనేజ్‌మెంట్ ఆచితూచి వ్యవహరిస్తోంది. భవిష్యత్తులో కీలక టెస్ట్ టెస్ట్ సిరీస్‌లు ఉన్న నేపథ్యంలో అఫ్గాన్‌తో టీ20 సిరీస్‌కు బుమ్రాను దూరంగా ఉంచే అవకాశాలు ఉన్నాయి. 'అఫ్గానిస్థాన్‌తో టీ20 సిరీస్ కోసం జట్టు ఎంపికపై సెలెక్షన్ కమిటీ ఫోకస్ పెట్టింది. గాయాల నుంచి కోలుకొని ఫిట్‌నెస్ సాధించే ఆటగాళ్లను పరిగణనలోకి తీసుకుంటారు. నితీష్ కుమార్ రెడ్డి, హార్దిక్ పాండ్యా చాలా రోజుల నుంచి సీఓఈలో రిహాబిలిటేషన్ తీసుకుంటున్నారు. వ్యక్తిగత కమిట్‌మెంట్స్ కోసం అప్పుడప్పుడు బయటకు వెళ్లినా ఎక్కువ సమయం సీఓఈలోనే గడిపారు. హార్దిక్ పాండ్యా అయితే బెంగళూరులోనే స్థిరపడ్డాడు. సుందర్ కూడా ఫిట్‌నెస్ నిరూపించుకుంటే సెలెక్షన్స్‌కు అందుబాటులోకి వస్తాడు.'అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా పేరును కూడా సెలెక్టర్లు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. బ్యాటింగ్ సామర్థ్యంతో పాటు టీ20 ఫార్మాట్‌కు తగ్గట్లు బౌలింగ్ చేసే కృనాల్‌ను టీమిండియాలోకి తీసుకోవాలని సెలెక్టర్లు భావిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ తన స్థానాన్ని నిలబెట్టుకోనున్నాడు. అఫ్గాన్‌తో భారత టీ20 జట్టు(అంచనా) వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, శ్రేయస్ అయ్యర్(కెప్టెన్), ఇషాన్ కిషన్, తిలక్ వర్మ(వైస్ కెప్టెన్), శివమ్ దూబే, సూర్యాన్ష్ షెడ్గే, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్/గుర్నూర్ బ్రార్, కృనాల్ పాండ్యా/వాషింగ్టన్ సుందర్, యశ్ ఠాకూర్, ప్రసిధ్ కృష్ణ.




# తొలి రౌండ్‌లోనే ముగిసిన జకోవిచ్ ప్రయాణం

తీవ్రమైన ఎండ, తేమ, అనారోగ్యం, శారీరక అలసటతో పోరాడిన జకోవిచ్.. అర్జెంటీనా ఆటగాడు మరియానో ??నవోన్‌తో జరిగిన మారథాన్ ఐదు సెట్ల పోరులో 6-7, 7-5, 6-4, 2-6, 1-6 తేడాతో ఓటమిపాలయ్యాడు. ఆర్థర్ యాష్ స్టేడియంలో మ్యాచ్ ఆరంభం నుంచే జకోవిచ్ శారీరకంగా ఇబ్బంది పడుతూ కనిపించాడు. న్యూయార్క్‌లోని తీవ్ర ఉక్కపోత, తేమ వాతావరణం వల్ల తలపై పదే పదే ఐస్ బ్యాగ్ పెట్టుకున్నాడు. వర్షం కారణంగా స్టేడియం రూఫ్ మూసివేసినప్పుడు ఏసీ ఆన్ చేయాలని సూపర్వైజర్‌ను కూడా కోరాడు. మూడో సెట్ ఆరో గేమ్‌లో పరిస్థితి మరింత విషమించి, జకోవిచ్ కోర్టు వెనుకభాగంలో పలుమార్లు వాంతులు చేసుకున్నాడు. టోర్నమెంట్ ఫిజియో అతనికి మాత్రలు అందించగా, కోర్టు పక్కనుంచి సహాయక బృందం ద్రవాలు అందించింది. తొలి సెట్‌ను టైబ్రేక్‌లో 6-7తో కోల్పోయినప్పటికీ, తీవ్రమైన శారీరక ఇబ్బందుల నడుమ జకోవిచ్ అద్భుతంగా పుంజుకున్నాడు. రెండో సెట్‌ను 7-5తో, మూడో సెట్‌ను 6-4తో గెలుచుకుని విజయానికి కేవలం ఒక్క సెట్ దూరంలో నిలిచాడు. అయితే, యువ ఆటగాడు నవోన్ తగ్గకుండా నాలుగో సెట్‌ను 6-2తో గెలిచి మ్యాచ్‌ను నిర్ణయాత్మక ఐదో సెట్‌కు తీసుకెళ్లాడు. ఐదో సెట్‌లో నవోన్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి 4-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. అప్పటికే శరీరం సహకరించక, శక్తి పూర్తిగా క్షీణించడంతో మ్యాచ్ చేజారిపోతోందని గ్రహించిన జకోవిచ్ కోర్టులోనే భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్నాడు. గ్యాలరీలో ఉన్న ఆయన భార్య జెలెనా కూడా తీవ్ర ఆందోళనకు గురైంది. నవోన్ ఏమాత్రం తడబడకుండా ఐదో సెట్‌ను 6-1తో ముగించి తన కెరీర్‌లోనే అతిపెద్ద విజయాన్ని నమోదు చేశాడు. 25వ టైటిల్ కల నిరీక్షణ: మార్గరెట్ కోర్ట్ రికార్డును అధిగమించి 25వ గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్ గెలవాలన్న జకోవిచ్ కల ఈ ఓటమితో ప్రస్తుతానికి ఆగింది. జిమ్మీ కానర్స్ రికార్డు మిస్: యూఎస్ ఓపెన్‌లో జిమ్మీ కానర్స్ పేరిట ఉన్న 98 విజయాల రికార్డును దాటడానికి జకోవిచ్‌కు ఇంకా నాలుగు విజయాలు అవసరమున్న సమయంలో ఈ ఓటమి ఎదురైంది. 18 ఏళ్ల అజేయ రికార్డుకు తెర: గ్రాండ్‌స్లామ్ టోర్నీల తొలి రౌండ్లలో వరుసగా 78 మ్యాచ్‌లు గెలిచిన జకోవిచ్ రికార్డుకు ఈ మ్యాచ్‌తో తెరపడింది. గతంలో 2006 ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పాల్ గోల్డ్‌స్టీన్ చేతిలో ఓడిన తర్వాత, మళ్లీ ఇన్నాళ్లకు జకోవిచ్ గ్రాండ్‌స్లామ్ తొలి రౌండ్‌లోనే వెనుదిరిగాడు.

# అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు మెస్సీ గుడ్‌బై

ఫుట్‌బాల్ ప్రపంచంలో సంచలన నిర్ణయం చోటుచేసుకుంది. అర్జెంటీనా స్టార్ ఆటగాడు లియోనెల్ మెస్సీ అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించారు. ఇకపై అర్జెంటీనా జాతీయ జట్టు తరఫున మైదానంలో కనిపించబోనని ఆయన వెల్లడించారు. ప్రపంచకప్ ఫైనల్‌లో స్పెయిన్‌తో ఓటమి ఎదురైన రెండు రోజుల తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మెస్సీ తెలిపారు. తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా ఈ విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు. జాతీయ జట్టుకు దూరమవ్వాలనే నిర్ణయం ఎంతో బాధాకరంగా ఉందని మెస్సీ పేర్కొన్నారు. చాలా కాలంగా ఆలోచించిన అనంతరం ఈ నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు. ఇన్నేళ్లుగా అర్జెంటీనా జెర్సీ కోసం తన శక్తిమేర పోరాడానని, దేశ ప్రజలను సంతోషపెట్టడం, అర్జెంటీనాగా గర్వపడేలా చేయడం తనకు ఎప్పుడూ ముఖ్యమని వివరించారు. మెస్సీ తన ప్రకటనలో.. ఇది తనను తీవ్రంగా కలచివేసిన నిర్ణయమని, ఇప్పటికీ ఆ బాధ తనలో ఉందని తెలిపారు. ఇటీవలి సంవత్సరాల్లో జట్టుతో కలిసి ఎన్నో విజయాలు సాధించినప్పటికీ, అంతకుముందు కాలంలోనూ జాతీయ జట్టు కోసం పూర్తిస్థాయిలో కష్టపడ్డానని గుర్తుచేసుకున్నారు. తన అంతర్జాతీయ కెరీర్‌లో చివరి దశకు చేరుకున్నానని మెస్సీ అభిప్రాయపడ్డారు. కొన్ని అధ్యాయాలు ముగిసే సమయం వచ్చిందని, వాటిలో జాతీయ జట్టు అధ్యాయం ముగియడం తనకు ఎంతో బాధ కలిగిస్తోందన్నారు. అర్జెంటీనా జట్టులో భాగం కావడాన్ని తాను ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటానని చెప్పారు. తనవంతుగా ఇవ్వాల్సినదంతా ఇచ్చేశానని, ఇక తన స్థానాన్ని కొత్త తరం ఆటగాళ్లకు ఇవ్వాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. జాతీయ జట్టుకు మద్దతుగా నిలిచిన అభిమానులకు మెస్సీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. 20 ఏళ్లుగా తనపై చూపిన ప్రేమ, మద్దతును ఎప్పటికీ మరచిపోలేనని అన్నారు. ఇకపై స్టేడియం లోపల నుంచి అభిమానుల గొంతులు వినడం మిస్ అవుతానని, అయితే బయట నుంచి అర్జెంటీనా జట్టుకు మద్దతు ఇస్తూ ఉంటానని తెలిపారు. మంచి సమయాల్లోనే కాకుండా, ముఖ్యంగా కష్టకాలంలో జట్టుకు అండగా ఉంటానని చెప్పారు. తన కుటుంబానికి, ఈ ప్రయాణంలో తనతో కలిసి నడిచిన కోచ్‌లు, సహచర ఆటగాళ్లు, అధికారులు, సిబ్బందికి కూడా మెస్సీ ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రయాణం అందమైనదే కాకుండా ఎంతో కఠినమైనదని, అయినప్పటికీ తనకు ఎన్నో మరచిపోలేని జ్ఞాపకాలను అందించిందన్నారు. తన సహచరులతో కలిసి అభిమానులు కలలో కూడా ఊహించని ఎన్నో క్షణాలను సృష్టించగలిగామని మెస్సీ అన్నారు. ఆ అనుభవం తనకు అద్భుతంగా అనిపించిందని పేర్కొంటూ అభిమానులపై తన ప్రేమను వ్యక్తం చేశారు. చివరగా "అర్జెంటీనావాడిగా పుట్టించినందుకు దేవుడికి కృతజ్ఞతలు" అంటూ భావోద్వేగ సందేశాన్ని ఇచ్చారు. అనంతరం "లెట్స్ గో, అర్జెంటీనా!" అంటూ తన ప్రకటనను ముగించారు.




# ఇంగ్లండ్ పర్యటనలో పాకిస్థాన్ పేలవ ప్రదర్శన

ఇంగ్లండ్ పర్యటనలో పాకిస్థాన్ పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. మూడు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన పాకిస్థాన్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లోనూ ఘోర పరాజయాలను మూటగట్టుకుంది. ఇంగ్లండ్‌కు కనీస పోటీ ఇవ్వలేకపోయింది. తొలి టెస్ట్‌లో ఇన్నింగ్స్ 103 పరుగుల తేడాతో చిత్తయిన పాకిస్థాన్.. తాజాగా లార్డ్స్ టెస్ట్‌లో 194 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.దాంతో మూడు టెస్ట్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 0-2తో కోల్పోయింది. ఈ పరాజయంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. పాకిస్థాన్‌తో పాటు ఇంగ్లండ్ కూడా డబ్ల్యూటీసీ ఫైనల్ చేరలేని పరిస్థితి నెలకొంది. ఈ పరాజయంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. మహమ్మద్ రిజ్వాన్‌తో పాటు ఇమామ్ ఉల్ హక్‌ను జట్టు నుంచి తప్పించి పాకిస్థాన్‌కు పంపించాలని నిర్ణయించిందని జియో న్యూస్ పేర్కొంది. ఈ వరుస పరాజయాల నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు హైలెవెల్ మీటింగ్ నిర్వహించిందని కూడా తెలిపింది. ఈ సమావేశంలో పీసీబీ ఛైర్మన్ మోహ్‌సిన్ నఖ్వీ, సీఓఓ సుమైర్ అహ్మద్, పీఎస్‌ఎల్ సీఈఓ సల్మాన్ నజీర్, సీనియర్ సెలెక్టర్ అకీబ్ జావెద్, పరిమిత ఓవర్ల హెడ్ కోచ్ మైక్ హెస్సెన్ హాజరయ్యారని పేర్కొంది. ఇమ్రాన్ ఖాన్ కుమారుల ఇంటర్వ్యూ కంటే పాకిస్థాన్ ఘోర పరాజయాలే తీవ్ర అసంతృప్తికి గురి చేశాయని పీసీబీ ఛైర్మెన్ అన్నట్లు బోర్డు వర్గాలు పేర్కొన్నాయి. 'రెండో టెస్టు సందర్భంగా స్కై స్పోర్ట్స్‌లో ఇమ్రాన్ ఖాన్ కుమారుల ఇంటర్వ్యూ ప్రసారం కావడం కూడా అధికార వర్గాలను కలవరపెట్టింది. కానీ అన్నింటికన్నా ఎక్కువగా.. మీడియాలో పాకిస్తాన్ జట్టును చిత్రీకరించిన తీరు, వారి ప్రదర్శనే ఆందోళన కలిగించాయి. ఇమామ్ తీవ్ర చిక్కుల్లో ఉన్నాడు. అతని స్థానంలో అబ్దుల్లా ఫజల్ జట్టులో చేరుతాడు.'అని ఓ పీసీబీ అధికారి తెలిపాడు. ఈ వరుస పరాజయాల నేపథ్యంలో పాకిస్థాన్ టెస్ట్ టీమ్ హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్‌ను తప్పించాలనే యోచనలో పీసబీ ఉన్నట్లు తెలుస్తోంది. సర్ఫరాజ్ అహ్మద్ స్థానంలో పరిమిత ఓవర్ల కోచ్ మైక్ హెస్సేన్‌కే టెస్ట్ టీమ్ బాధ్యతలు కూడా అప్పగించనున్నారని ప్రచారం జరుగుతోంది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగే మూడో టెస్ట్‌కు ముందే ఈ నిర్ణయం వెలువడనుందని జియో న్యూస్ పేర్కొంది.




# ఆసియా కప్: థాయిలాండ్‌పై భారత్ ఘన విజయం




**హైదరాబాద్ :** మహిళల టీ20 ఆసియా కప్‌లో భారత జట్టు ఘన విజయం సాధించి టోర్నీని ఘనంగా ప్రారంభించింది. థాయ్‌లాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా 94 పరుగుల భారీ తేడాతో విజయం నమోదు చేసింది. దుబాయ్‌లో జరిగిన ఈ పోరులో ఓపెనర్ షఫాలీ వర్మ మెరుపు అర్ధశతకంతో సత్తా చాటగా, బౌలర్లు సమష్టిగా రాణించి భారత్‌కు తిరుగులేని విజయాన్ని అందించారు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేపట్టిన భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. ఓపెనర్ షఫాలీ వర్మ కేవలం 36 బంతుల్లోనే 8 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 64 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. ఈ మ్యాచ్‌తోనే టీ20ల్లోకి అరంగేట్రం చేసిన ప్రతీక రావల్ 18 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 22 పరుగులు చేసి రాణించింది. థాయ్‌లాండ్ బౌలర్లలో లావోమి 3 వికెట్లు పడగొట్టగా, సునిద 2 వికెట్లు తీసింది. అనంతరం 160 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన థాయ్‌లాండ్, భారత బౌలర్ల ధాటికి తలవంచింది. ఆ జట్టు 16.1 ఓవర్లలో కేవలం 65 పరుగులకే కుప్పకూలింది. థాయ్‌లాండ్ బ్యాటర్లలో కొంచరోయెంకాయ్ (41) మాత్రమే ఒంటరి పోరాటం చేయగా, మిగతా వారెవరూ కనీస పోరాట పటిమ కనబరచలేకపోయారు.

# కిరణ్ అబ్బవరం మూవీ హతః




యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటుడిగానే కాకుండా నిర్మాతగానూ తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇటీవల దాదాపు 50 మంది కొత్తవాళ్లతో తెరకెక్కిన విలేజ్ డ్రామా 'తిమ్మరాజుపల్లి టీవీ' తో నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన కిరణ్.. ఇప్పుడు తన బ్యానర్ నుంచి రెండో ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధమయ్యారు. ఈ కొత్త సినిమాకు 'హతః' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు.'హతః' టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను మేకర్స్ చాలా విభిన్నంగా రూపొందించారు. వీడియో ప్రారంభంలో ఒక చీకటి వాతావరణం కనిపించగా.. ఆ తర్వాత కెమెరా ఒక డార్క్ బాక్స్ వైపు జూమ్ అవుతుంది. ఆ బాక్స్‌లో ఒక పిల్లి కనిపిస్తుంది. చివర్లో 'హతః' అనే టైటిల్‌ను రివీల్ చేశారు. అయితే అసలు ట్విస్ట్ అక్కడే ఉంది. ఈజ్ ద క్యాట్ అలైవ్ ఆర్... అంటూ మేకర్స్ ఇచ్చిన క్యాప్షన్ సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచింది. పిల్లి బతికే ఉందా? లేదా? అనే ప్రశ్నతోనే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించే ప్రయత్నం చేశారు. సినిమా కథ, జానర్, పాత్రలు వంటి విషయాలను ప్రస్తుతానికి పూర్తిగా రహస్యంగా ఉంచారు. 'హతః' గురించి మేకర్స్ చెబుతున్న మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఇప్పటివరకు ప్రేక్షకులు చూడని తరహా కథతో ఈ సినిమా రూపొందుతోందట. సాధారణ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా, కొత్త జానర్‌లో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. టైటిల్‌తో పాటు గ్లింప్స్, క్యాప్షన్‌లోనూ మిస్టరీని కొనసాగించడంతో అసలు సినిమా ఏ జానర్‌కు చెందింది? కథ ఏంటి? అనే ప్రశ్నలు మొదలయ్యాయి. ముఖ్యంగా ఒక్క పిల్లిని ప్రధానంగా చూపిస్తూ టైటిల్‌ను ప్రకటించడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీస్తోంది. 'తిమ్మరాజుపల్లి టీవీ' తర్వాత కిరణ్ అబ్బవరం నిర్మాణంలో వస్తున్న రెండో ప్రాజెక్ట్ ఇది. కిరణ్ అబ్బవరం, పౌర్ణమి ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమాకు అనుష్ గోరాక్ రచన, దర్శకత్వంతో పాటు సినిమాటోగ్రఫీ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ చిత్రంలో కుష్లు మద్దాల, రెహ్మాన్, నమ్రిత ఎంవీ, తనూజ పుట్టస్వామి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జెసిన్ జార్జ్ సంగీతం అందిస్తుండగా, అఖిల్ చక్రవర్తి ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం 'హతః' చిత్రానికి సంబంధించిన షూటింగ్, కథ, పాత్రలు, విడుదల తేదీ వంటి వివరాలను మేకర్స్ సస్పెన్స్‌లోనే ఉంచారు. టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌తోనే సినిమాపై ఆసక్తిని పెంచిన చిత్రబృందం.. త్వరలోనే మరిన్ని అప్డేట్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

# క్యాన్సర్ పుకార్లను తోసిపుచ్చిన నటి ప్రేమ

## సరైన జోడీ కుదిరితే రెండో పెళ్లికి ఓకే




దక్షిణాది సినీ పరిశ్రమలో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన సీనియర్ నటి ప్రేమ.. తన వ్యక్తిగత జీవితంపై వచ్చిన పలు రూమర్లకు తాజాగా చెక్ పెట్టారు. ముఖ్యంగా తనకు క్యాన్సర్ వచ్చిందంటూ గతంలో జరిగిన ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో తన రెండో వివాహంపై వస్తున్న వార్తలపైనా ఆమె ఆసక్తికరంగా స్పందించారు. జీవితాంతం తనకు తోడుగా ఉండే సరైన వ్యక్తి దొరికితే వయసుతో సంబంధం లేకుండా పెళ్లి చేసుకోవడానికి సిద్ధమేనని ఆమె పేర్కొన్నారు. కాగా, తెలుగు, కన్నడ చిత్ర పరిశ్రమల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రేమ.. వెంకటేష్ సరసన నటించిన 'ధర్మచక్రం', కోడి రామకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవి' వంటి సినిమాల తో తెలుగు ప్రేక్షకులకు ఎంతో దగ్గరయ్యారు. గతంలో తనకు క్యాన్సర్ సోకిందంటూ కొన్ని వార్తలు ప్రచారంలోకి రావడంపై ప్రేమ తీవ్రంగా స్పందించారు. తాను న్యూజిలాండ్‌కు స్నేహితురాలిని కలవడానికి వెళ్లిన సమయంలో ఈ పుకార్లు వ్యాపించాయని తెలిపారు.క్యాన్సర్‌తో పోరాడి విజయం సాధించిన సోనాలి బింద్రే, మమతా మోహన్‌దాస్, గౌతమి వంటి నటీమణులను ఆమె గుర్తుచేసుకున్నారు. అయితే తనకు మాత్రం అలాంటి అనారోగ్య సమస్య ఏదీ లేదని స్పష్టం చేశారు. దేవుడి దయతో తాను సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నానని తెలిపారు. తన గురించి ఇలాంటి తప్పుడు వార్తలు రావడం బాధ కలిగించిందని చెప్పిన ప్రేమ.. ఆ సమయంలో తల్లిదండ్రుల అండ తనకు ఎంతో మానసిక బలాన్ని ఇచ్చిందని వెల్లడించారు. ప్రేమ వ్యక్తిగత జీవితంలో 2006లో వ్యాపారవేత్త జీవన్ అప్పాచ్చును వివాహం చేసుకున్నారు. అయితే కుటుంబ విభేదాల కారణంగా 2016లో వీరిద్దరూ చట్టబద్ధంగా విడాకులు తీసుకున్నారు. అప్పటి నుంచి ప్రేమ ఒంటరిగా ఉంటున్నారు. ఇటీవల ఆమె రెండో పెళ్లి చేసుకోబోతు న్నారంటూ వార్తలు రావడంతో ఈ అంశంపై కూడా ఆమె స్పందించారు. పెళ్లి అనేది పూర్తిగా తన వ్యక్తిగత నిర్ణయమని స్పష్టం చేశారు.

# 200 కోట్ల వైపు ఇరుముడి దూకుడు

## ఇరుముడి కట్టు వీడగియో సాంగ్ విడుదల చేసిన మేకర్స్




మాస్ మహారాజా రవితేజకు మరో బ్లాక్‌బస్టర్ హిట్ దక్కింది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన 'ఇరుముడి' సినిమా బాక్సాఫీస్ వద్ద అంచనాలకు మించి దూసుకెళ్తోంది. విడుదలైనప్పటి నుంచి ప్రేక్షకుల నుంచి వస్తున్న అద్భుతమైన స్పందనతో ఈ సినిమా వరల్డ్‌వైడ్‌గా ఇప్పటికే రూ.150 కోట్ల గ్రాస్ మార్క్‌ను దాటింది. ప్రస్తుతం అదే జోరును కొనసాగిస్తూ మరో భారీ మైలురాయిని అందుకునే దిశగా పరుగులు పెడుతోంది. 'ఇరుముడి' సినిమాకు ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్‌కు తాజా టికెట్ సేల్స్‌నే నిదర్శనంగా చెప్పొచ్చు. ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్స్ బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ ద్వారా ఇప్పటివరకు ఈ సినిమా 70 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. ఒక ప్రాంతీయ సినిమా ఈ స్థాయిలో టికెట్లను విక్రయించడం అరుదైన విషయంగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'ఇరుముడి' ఇప్పుడు రూ.200 కోట్ల వరల్డ్‌వైడ్ గ్రాస్ దిశగా అడుగులు వేస్తోంది. ఇకపోతే రవితేజ మాస్ ఇమేజ్‌కు తగ్గ కమర్షియల్ అంశాలతో పాటు కథకు, భావోద్వేగాలకు ప్రాధాన్యత ఇవ్వడం 'ఇరుముడి' విజయానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా చెబుతున్నారు. దర్శకుడు శివ నిర్వాణ తనదైన శైలిలో కథను తెరకెక్కించడంతో ప్రేక్షకులు సినిమాతో కనెక్ట్ అవుతున్నారని చిత్ర బృందం భావిస్తోంది. రవితేజ తన పాత్రలో మాస్ ఎనర్జీతో పాటు భావోద్వేగాలను కూడా బలంగా పండించారని అభిమానులు ప్రశంసిస్తున్నారు. సినిమాలోని కీలక సన్నివేశాలు ప్రేక్షకులను కదిలి స్తున్నాయని, ముఖ్యంగా క్లైమాక్స్ ఎమోషనల్ సీన్స్‌కు థియేటర్లలో మంచి స్పందన వస్తుంది. అయ్యప్ప స్వామి భక్తి, తండ్రీకూతుళ్ల మధ్య ఉండే ఆత్మీయ అనుబంధాన్ని ప్రధానంగా తీసుకుని ఈ సినిమాను రూపొందించారు. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న కీలకమైన 'ఇరుముడి కట్టు' వీడియో సాంగ్‌ని మేకర్స్ ఘనంగా విడుదల చేశారు. 'కట్టు కట్టు ఇరుముడి కట్టు' అంటూ సాగే ఈ గీతం విడుదలైన వెంటనే యూట్యూబ్‌తో పాటు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ ఈ పాటకు అందించిన ట్యూన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హై-వోల్టేజ్ భక్తి సంగీతం, అయ్యప్ప మాలధారుల నృత్యాలు, 'స్వామియే శరణమయ్యప్ప' అనే నామస్మరణతో సాగుతున్న ఈ గీతం శ్రోతలను ఆకట్టుకుంటోంది. పాటను వింటున్న సమయంలోనే భక్తిభావం కలిగేలా మ్యూజిక్‌ను కంపోజ్ చేసిన తీరు ప్రశంసలు అందుకుంటోంది. ముఖ్యంగా మాలధారుల డ్యాన్స్ మూమెంట్స్, ఎనర్జిటిక్ బీట్స్ పాటకు మరింత జోష్‌ను తీసుకొచ్చాయి. సోషల్ మీడియాలో ఈ పాటకు సంబంధించిన వీడియోలు, రీల్స్ వైరల్ అవుతున్నాయి. 'ఇరుముడి'లో ఈ పాటతో పాటు 'విల్లాలి వీరుడు', 'మ్లలెపూల పల్లకి' వంటి భక్తి గీతాలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



# షూటింగ్ సెట్‌లోకి అడుగుపెట్టిన రష్మిక

షూటింగ్‌లో గాయపడిన నటి రష్మిక కోలుకున్నారు. తిరిగి సెట్స్‌లోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఇంట్లో విశ్రాంతి తీసుకున్న రోజులను గుర్తుచేసుకుంటూ ఓ పోస్ట్ పెట్టారు. 'తిరిగి షూట్‌కు వెళ్తున్నా. కానీ, ఈ క్షణాలను మాత్రం కచ్చితంగా మిస్ అవుతాను' అంటూ వరలక్ష్మి వ్రతం చేస్తోన్న ఫొటోలతో పాటు.. ఇంట్లో తాను ఆడుకున్న పజిల్ చిత్రాలను షేర్ చేశారు. ఎట్టకేలకు రష్మిక తిరిగి సెట్‌లోకి వెళ్లడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. ఆమెకు జాగ్రత్తలు చెబుతూ.. 'క్వీన్ ఈజ్ బ్యాక్' అంటూ నెట్టింట కామెంట్స్ చేస్తున్నారు. 'మైసా' చిత్రీకరణ సమయంలో రష్మిక గాయపడ్డారు. షూటింగ్‌లో భాగంగా ఓ పాటకు డ్యాన్స్ చేస్తుండగా తుంటి భాగంలో బలమైన గాయమైంది. ఆరు వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. దీంతో రష్మిక ఇంట్లో ఉండి తరచూ తన హెల్త్ అప్‌డేట్‌లతో పాటు, తాను చేస్తోన్న పనులను అభిమానులతో పంచుకుంటూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నారు.

---------




# రోమాంచకం ట్రైలర్ కు అదిరిపోయే రెస్పాన్స్

'యానిమల్', 'అర్జున్ రెడ్డి' వంటి ఇంటెన్స్, వయొలెంట్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సమర్పణలో, ఆయన సొంత నిర్మాణ సంస్థ భద్రకాళి పిక్చర్స్ నుంచి ఓ యూత్‌ఫుల్ రొమాంటిక్ కామెడీ వస్తుండటం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇందులో యువ నటుడు సుమంత్ ప్రభాస్ హీరోగా నటిస్తున్నాడు. ఈ నేపథ్యంలో, 'రోమాంచకం' మూవీ ట్రైలర్ ఇటీవలే విడుదలైంది. ఊహించినట్టుగానే, ఈ ట్రైలర్‌కు ప్రేక్షకులు, నెటిజన్ల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. సందీప్ వంగా బ్రాండ్‌కు పూర్తి భిన్నంగా, ఆహ్లాదకరమైన వినోదంతో ట్రైలర్ ఉండటంతో సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది.
'మేమ్ ఫేమస్' చిత్రంతో యువతలో మంచి గుర్తింపు తెచ్చుకున్న సుమంత్ ప్రభాస్ సరసన అనంతిక సనిల్‌కుమార్ హీరోయిన్‌గా నటిస్తోంది. వేణుగోపాల్ రెడ్డి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ట్రైలర్ చూస్తుంటే ఇదొక కలర్‌ఫుల్, ఎనర్జిటిక్ రొమాంటిక్ కామెడీ అని స్పష్టమవుతోంది. డేటింగ్ యాప్ స్టార్టప్ నడిపే హీరో, తన వ్యాపారం కోసం చేసే పరిశోధనలో భాగంగా చెన్నైకి చెందిన హీరోయిన్‌తో ప్రేమలో పడతాడు. ఆ తర్వాత అతని స్నేహితుల గ్యాంగ్‌తో కలిసి చేసే పనులు కొన్ని అనూహ్య సంఘటనలకు దారితీస్తాయి. ఈ క్రమంలో వచ్చే కామెడీ, సంఘర్షణలు ఆసక్తికరంగా ఉన్నాయి.
"రాస్తే రామాయణం... తీస్తే రోమాంచకం" అంటూ హీరో చెప్పే డైలాగ్ ట్రైలర్‌కే హైలైట్‌గా నిలిచింది. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉండటంతో పాటు, నేపథ్య సంగీతం కూడా చాలా క్యాచీగా ఆకట్టుకుంటోంది. హింసకు తావు లేకుండా, యువతతో పాటు కుటుంబ ప్రేక్షకులను కూడా అలరించేలా ఒక క్లీన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. మొత్తం మీద, ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచడంలో పూర్తిగా సక్సెస్ అయింది. ఈ చిత్రం 2026 సెప్టెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# శ్రీవిష్ణు కొత్త మూవీ ప్రారంభం



వైవిధ్యమైన కథలు, వినోదాత్మక చిత్రాలతో ప్రేక్షకులను అలరించే కథానాయకుడు శ్రీవిష్ణు. ఇప్పుడాయన మరో ఆసక్తికరమైన కథను ప్రేక్షకులకు అందించేందుకు సిద్ధమయ్యారు. సన్నీ సంజయ్ దర్శకత్వంలో శ్రీవిష్ణు నటిస్తున్న కొత్త సినిమా ప్రకటన వచ్చింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై హారిక సూర్యదేవర నిర్మిస్తున్న కొత్త మూవీ షూటింగ్ సోమవారం మొదలైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం గ్లింప్స్‌ను పంచుకుంది. 'ఇది మనందరి కథ. అందిలాగే నా కథ' అంటూ శ్రీ విష్ణు తన కథను చెబుతున్న విధానం అలరిస్తోంది. 'మరుగేలరా.. ఓ రాఘవ' అంటూ నేపథ్యంలో త్యాగరాజ కృతి వినిపించారు.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888